26 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 177 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## భారత్ శాంతినే కోరుకుంటుంది

దేశ భద్రత విషయంలో మాత్రం రాజీపడబోం

సిక్కు గురువు గురు తేగ్ బహదూర్ బలిదాన దినోత్సవంలో మోదీ




# భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

- రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి
- ధర్మ ధ్వజం భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం
- ధ్వజారోహణతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయి
- అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోదీ







అయోధ్య, నవంబర్25 (**వెలుతురు**): భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యకమ్రంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



## దేవాలయ ఉద్యోగులకు మంత్రి కొండా సురేఖ బాసట

- 36 మంది లబ్ధిదారులకు రూ. 96.21 లక్షలు అందజేత
- అర్చకులు, ఉద్యోగులే దేవాదాయ శాఖకు వెన్నుముక
- మీ సేవలు గుర్తిస్తాం... అందరికీ అండగా ప్రజా ప్రభుత్వం...
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



## జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

- ఓఆర్ఆర్ లోపలా, బయట ఉన్న మున్సిపాలిటీల విలీనం
- మొత్తం 27 మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం
- కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం
- ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు
- పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు



**హైదరాబాద్, నవంబర్25 (వెలుతురు):** జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

- ముఖ్యమంత్రి సమీక్ష సమావేశాలు ప్రారంభం



**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):** డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు.



## ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం

- కీలక రంగాల్లో కలసి పని చేసేలా కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్
- "తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్(ఫేజ్ -2)" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



## చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై అనుమానం

- లోతైన దర్యాప్తు జరిపించాలన్న బండి
- సిఎం రేవంత్ రెడ్డికి లేఖ



## మోగిన స్థానిక ఎన్నికల నగారా



మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ

డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్

అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి

**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.

## నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతున్న సిఎం రేవంత్
- రాత్రికి రాత్రే బిలియనీర్ కావాలన్న లక్ష్యంతో కదుపుతున్న పావులు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):**

సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన




## రాయలసీమలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు

అధికారులతో సమీక్షలో చంద్రబాబు నిర్ణయం

**అమరావతి,నవంబర్25( వెలుతురు):**

ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాయలసీమలో హార్టికల్చర్ పంటల సాగుకు సబ్సిడీలు, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్‌తో చేయూతను ఇచ్చే అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఉద్యానవన పంటల ద్వారా రాయలసీమ రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళిక అమలుపై మంత్రులు, అధికారులతో సీఎం సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన పూర్వోదయ పథకంలో భాగంగా రాయలసీమలో ఉద్యాన పంటల అభివృద్ధిపై సమావేశంలో చర్చించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో 92 క్లస్టర్ల ద్వారా



## మన నాగరికత భారతదేశానికి పునాది

మన మూలాల్లోకి తిరిగి కనెక్ట్ అవుదాం

అయోధ్య ధ్వజ్ ఆరోహణపై పవన్



వెలుతురు

## రాయలసీమలో ఉద్యాన పంటలకు ప్రోత్సాహం

హార్టికల్చర్ సాగును ప్రోత్సహించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు మరింత లబ్ది కలిగేలా ప్రణాళికను సిద్ధం చేస్తోంది. డ్రిప్, సాగునీరు, రవాణా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పంచాయతీ రాజ్ రోడ్లు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, గోడౌన్లు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించం ద్వారా హార్టికల్చర్ రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు చేపట్టింది. మారుతున్న ఆహారపు అలవాట్లు, డిమాండ్ ఉన్న పంటల సాగు, టెక్నాలజీ వాడకం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని హార్టికల్చర్ పంటలకు ప్రోత్సాహం కల్పించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మన నాగరికత భారతదేశానికి పునాది

**అమరావతి,నవంబర్25( వెలుతురు):**

మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలా కాలం తర్వాత కూడా.. ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## మోగిన స్థానిక ఎన్నికల నగారా

ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.

## చెక్‌డ్యామ్‌లు కుప్పకూలడంపై అనుమానం

**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):**

తెలంగాణలో చెక్ డ్యామ్‌లు కూలిపోవడంపై అనుమానాలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. వీటిపై విచారణ జరగాలని అన్నారు. ఎందుకు ఇలా జరుగుతున్నా యో తేల్చాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరు నదిపై కట్టిన చెక్ డ్యామ్‌లు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తనుగుల- గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూలడమే ఇందుకు నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ పాలనతో కమీషన్లకు కక్కుర్తి పడి నాణ్యతను గాలికొదిలేయడం వల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో చెక్ డ్యామ్‌లను నిర్మించిన కాంట్రాక్టర్లు కాంగ్రెస్ వాళ్లేనని అన్నారు. చెక్ డ్యామ్‌ల నిర్మాణం, నిధుల చెల్లింపులపై మీరు ఆదేశించిన విజిలెన్స్ విచారణ ఏమైందని బండి ప్రశ్నించారు. ఆనాడు బాధ్యులపై చర్యలు తీసుకొని దిద్దుబాటు చర్యలు తీసుకొని ఉంటే తనుగుల-గుంపుల చెక్ డ్యామ్ కూలేది కాదన్నారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ డ్రామాలాడుతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే చెక్ డ్యామ్‌ల నిర్మాణాల్లో అక్రమాలు, కూలిపోవడంపై విచారణ జరిపించాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారి ఆస్తులు జప్తు చేసి ఆ సొమ్ముతోనే మళ్లీ డ్యామ్‌లు నిర్మించాలని బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు వరుసగా జరిగే అన్ని సమావేశాల్లో పాల్గొంటారు. ఆయా విభాగాల సమీక్షలో సంబంధిత మంత్రులు పాల్గొంటారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహణ ఏర్పాట్లు తదితర అంశాలపై మంగళవారం సీఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఆయా విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. బుధవారం మౌలిక వసతులు, అభివృద్ధిపై సీఎంతో పాటు మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొంటారు. నవంబర్ 28న విద్య, యువజన సంక్షేమంపై సాయంత్రం 4 గంటలకు సీఎంతో పాటు మంత్రులు వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, సంబంధిత విభాగాల అధికారులతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు టూరిజం, టెంపుల్ టూరిజంపై మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ సంబంధిత అధికారులతో సమీక్షిస్తారు. నవంబర్ 29 వ్యవసాయం, సంక్షేమ విభాగాలతో సాయంత్రం 4 గంటలకు: మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులుతో సమీక్షిస్తారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొంటారు. నవంబర్ 30న ఆరోగ్య రంగంపై సీఎంతో పాటు మంత్రి దామోదర్ రాజనరసింహ సంబంధిత అధికారులు పాల్గొంటారు.

# ఢిల్లీ కాలుష్యంపై కేంద్రం సీరియస్

**- కాలుష్య కారక వాహనాలపై చర్యకు ఆదేశం**



**న్యూఢిల్లీ,నవంబర్25( వెలుతురు):**

దేశ రాజధానిలో కాలుష్య తీవ్రత దృష్ట్యా ప్రధానమంత్రి కార్యాలయం రంగంలోకి దిగింది. నగరంలో కాలుష్యానికి కారణమయ్యే వాహనాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించింది. ఇదే సమయంలో విద్యుత్ వాహనాలను విస్తృతపరిచే చర్యలు ముమ్మరం చేయాలని సూచించినట్లు తెలిసింది. దిల్లీలో వాయునాణ్యత మరింత క్షీణిస్తోన్న వేళ ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దిల్లీలో ఇంకా 37శాతం పాత వాహనాలు ఉన్న విషయాన్ని ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఈవీ వాహనాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఇందుకు సంబంధించి సబ్సిడీలతోపాటు ఛార్జింగ్ స్టేషన్లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పెట్రోల్, డీజిల్ వాహనాలను గణనీయంగా తగ్గించాలని ఆదేశించినట్లు సమాచారం.

# ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:**

ఆశాజనక వృద్ధి కేంద్రాలుగా మారుతున్న ఈశాన్య రాష్ట్రాల పురోగతిలో భాగస్వామ్యం అయ్యేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. డిజిటల్ కనెక్టివిటీ, ఎంటర్ప్రెన్యూర్షిప్, టెక్నాలజీ, స్కిల్ డెవలప్ మెంట్, లైఫ్ సైన్సెస్, బయో ఇన్నోవేషన్, రూరల్ గ్రోత్ తదితర రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యానికి సమగ్ర రోడ్ మ్యాప్ ను రూపొందిస్తామన్నారు. మంగళవారం రాజ్ భవన్ లో నిర్వహించిన "తెలంగాణ - నార్త్ ఈస్ట్ కనెక్ట్(ఫేజ్ -2)"





ప్రారంభోత్సవంలో ఆయన విశిష్ఠ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రాంతం, రాష్ట్రంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ అక్కున చేర్చుకునే గొప్ప మనస్సు తెలంగాణ ప్రజలది అని వివరించారు. కనెక్టివిటీ, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి సవాళ్లను సైతం అధిగమించి డిజిటల్ అక్షరాస్యత, ఐటీ స్కిల్లింగ్, ఫిన్ టెక్, డిజిటల్ సర్వీస్ లను ఈశాన్య రాష్ట్రాలు అందిపుచ్చుకుంటున్నాయన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భావితరాల అవసరాలకు అనుగుణంగా నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. ఆ దిశగా రేపటి తెలంగాణ కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ యూనివర్సిటీ, ఏఐ సిటీ, దేశంలోనే తొలి ఏఐ ఆధారిత డేటా ఎక్స్ ఛేంజ్, ఏఐ ఇంటిగ్రేటెడ్ అకడమిక్ కరిక్యులం... కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ హబ్ గా మార్చుతాయన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో స్టార్టప్ లను ప్రోత్సహించేందుకు టీ హబ్ తరహాలోనే "వన్ బయో" పేరిట ప్రత్యేక ఇంక్యుబేషన్ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. 2047 నాటికి "భారత్" సూపర్ పవర్ గా మారాలంటే దేశంలోని ప్రతి ప్రాంతం ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. కలిసి ఎదగాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమన్నారు. రాబోయే రోజుల్లో నార్త్ ఈస్ట్ తెలంగాణ టెక్ కారిడార్, జాయింట్ ఇన్నోవేషన్ ల్యాబ్స్, బయో ఇంక్యూబేటర్స్ క్రియేటివ్ టెక్ స్టూడియోలు, గ్రీన్ ఎనర్జీ కొలాబరేషన్స్ తదితర అంశాల్లో ఈశాన్య రాష్ట్రాలతో కలిసి పనిచేస్తామన్నారు.

# దేవాలయ ఉద్యోగులకు మంత్రి కొండా సురేఖ బాసట

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:**

రాష్ట్రంలోని చిన్న దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది పదవీ విరమణ లేదా మరణాంతరం పొందే గ్రాట్యూటీ రూ. 4 లక్షల నుంచి రూ. 8 లక్షలకు పెంచడంలో మంత్రి సురేఖ కీలక పాత్ర పోషించారు. ఈ విధంగా పెంచిన తర్వాత పదవీ విరమణ పొందిన, మరణించిన అర్చకులు, ఉద్యోగుల కుటుంబీకులకు మంగళవారం సచివాలయంలోని తన ఛాంబర్ లో 36 మందికి రూ. 96.21 లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హరీష్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. కాగా, సర్వీసులో ఉండగా మరణించిన వారికి దహన సంస్కారాల నిమిత్తం రూ. 20 వేల నుంచి రూ. 30 వేలకు పెంచినందుకు అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులు మంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 36 మంది లబ్ధిదారులు, వారి కుటుంబీకులకు మంత్రి సంబంధిత చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో ఆదాయం గతం కంటే చాలా పెరిగిందంటే... అందుకు, దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, దేవాదాయ సిబ్బంది కృషి అని కొనియాడారు. గత ప్రభుత్వంలో ఒక దేవాలయం మినహా మిగతావి అన్నీ నిర్లక్ష్యానికి గురి చేశారని మంత్రి సురేఖ వాపోయారు. అయితే, తాము మాత్రం రాష్ట్రంలోని ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అందుచేతనే, దేవాదాయ శాఖ నుంచి ఆదాయం గతం కంటే పెద్ద ఎత్తున పెరిగిందని గుర్తు చేశారు. 2023 సంవత్సరం చివరి అంకంలో రాష్ట్రంలోని ఉన్న 699 దేవాలయ సంస్థలను నుంచి రూ. 373.55 కోట్లు వస్తే... తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన కార్యక్రమాల ద్వారా రూ. 2024లో 544.61 కోట్లు వచ్చినట్టు దేవాదాయ శాఖ గణాంకాలే చెబుతన్నట్టు మంత్రి సురేఖ వివరించారు. గతంలో దేవాదాయ శాఖ అప్రాధాన్యం ఉండేదని... తాము వచ్చాక క్రియాశీలకంగా అయ్యాయని వారే చెబుతున్నారని... ఈ విషయం తనతో చాలా మంది ఇదివరకు అన్నారని మంత్రి సురేఖ గుర్తు చేసుకున్నారు. ఆ శాఖలు గత ప్రభుత్వ పాలనా కాలంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని వ్యాఖ్యానించారు. తనకు దేవుడికి సేవ చేయడం చాలా ఇష్టమని, ప్రకృతిని కూడా దేవుడిగానే ఆరాధిస్తానని అన్నారు.

అందుకే తనకు ఈ రెండు శాఖలు సోనియమ్మ, రాహుల్ గాంధీ, ఖర్గే, రేవంతన్న ఇచ్చారని తాను భావిస్తున్నట్టు వివరించారు. ఈ రెండు శాఖల్లో అభివృద్ధి పనులు చేసేందుకు తాను కృషి చేస్తున్నట్టు చెప్పారు. రానున్న రోజుల్లో కూడా దేవుడికి మరింత సేవ చేస్తూనే ఉంటానని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఒకటే గుడికి నిధులు ఇచ్చారని, ఈ విషయం అందరికీ తెలిసిందేని అన్నారు. కానీ, తమ హయాంలో అన్ని గుడులకు నిధులు ఇస్తున్నట్టు చెప్పారు. తమకు రాగద్వేగాలు అనేవి లేవని, ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసుకునేందుకు తమ ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. తమ ప్రజా ప్రభుత్వ సంకల్పం ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేయడమేనని చెప్పారు. దేవాదాయ శాఖ ఉద్యోగులు ఆలయాల ప్రగతికి మరింత కృషి చేయాలని... బాగా పని చేసిన వారి సేవలను తాము తప్పక గుర్తిస్తామని మంత్రి సురేఖ వారికి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహానికి వారంతా హర్షం వ్యక్తం చేశారు.

## భారత్ శాంతినే కోరుకుంటుంది

**కురుక్షేత్ర,నవంబర్25( వెలుతురు):**

తమ ప్రభుత్వం శాంతిని కాంక్షిస్తోందని, కానీ.. దేశ భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఆపరేషన్ సిందూర్ దీనికి అతిపెద్ద ఉదాహరణ అని పేర్కొన్నారు. సిక్కు గురువు గురు తేగ్ బహదూర్ 350వ బలిదాన దినం సందర్భంగా హరియాణాలోని కురుక్షేత్రలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పేరిట ప్రత్యేక నాణెం, స్మారక స్టాంపును ప్రధాని మోదీ విడుదల చేశారు. సత్యం, న్యాయం, విశ్వాసాల పరిరక్షణను తన ధర్మంగా భావించి దానికోసం గురు తేగ్ బహదూర్ జీవితాన్ని త్యాగం చేశారని చెప్పారు. ఈరోజు ఉదయం రామాయణ నగరం అయోధ్యలో ఉన్నాను. ఇప్పుడు కృష్ణుడి నేల కురుక్షేత్రపై ఉన్నాను. రామమందిరంపై సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన రోజు కర్తార్‌పుర్ కారిడార్ ప్రారంభోత్సవం కోసం పంజాబ్‌లోని డేరా బాబా నానక్‌కు వెళ్లాను. ఆలయ నిర్మాణానికి మార్గం సుగమం కావాలని, రామభక్తులందరి ఆకాంక్షలు నెరవేరాలని ప్రార్థించాను. ఆ రోజు రామ మందిరానికి అనుకూలంగా తీర్పు వచ్చింది' అని ప్రధాని మోదీ గుర్తుచేసుకున్నారు. నేడు మళ్లీ తనకు 'సిక్కు సంగత్' నుంచి ఆశీర్వాదాలు పొందే అవకాశం లభించిందన్నారు. 'సత్యం, ధర్మం పరిరక్షణకు కృష్ణ భగవానుడు నిలిచిన గడ్డ ఇది. గురు తేగ్ బహదూర్ సైతం సత్యం, ధర్మ, మత విశ్వాసాల పరిరక్షలుగా నిలిచారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని గురు తేగ్ బహదూర్ స్మారక తపాలా బిల్ల, నాణెం విడుదల చేస్తున్నందుకు భారత ప్రభుత్వం గర్విస్తోంది. గురు సాంప్రదాయాన్ని ఇదే విధంగా కొనసాగించాలని అభిలషిస్తున్నాం' అని మోదీ అన్నారు. మొఘలుల హయాంలో తేగ్ బహదూర్ ఎంతో సాహసం చూపించారని, కశ్మీరీ హిందువులను ఇస్లాంలోకి బలవంతంగా మతమార్పిడి చేస్తుంటే దానిని వ్యతిరేకించి, వారికి అండగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన జీవితం, త్యాగం, క్యారెక్టర్ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఔరంగజేబు పాలనలో కూడా తేగ్ బహదూర్ తన సిద్ధాంతాల విషయంలో ఎలాంటి రాజీ పడలేదని, మత పరిరక్షణకు తన తలను కూడా సమర్పించారని అన్నారు. కాగా, కురుక్షేత్ర పర్యటనలో భాగంగా శ్రీకృష్ణ భగవానుడు మహాభారత యుద్ధంలో వాడిన పవిత్ర శంఖం పాంచజన్యం గుర్తుగా నిర్మించిన 'పాంచజన్య మెమోరియల్'ను ప్రధాని ప్రారంభించారు. హర్యానా ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ కూడా ప్రధాని వెంట పాల్గొన్నారు.

## భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షి అయోధ్య

అన్నారు. భారతీయ సాంస్కృతిక చైతన్యానికి అయోధ్య సాక్షిగా నిలిచిందన్నారు. రామభక్తుల సంకల్పం సిద్ధించింది. కోట్లాది మంది కల సాకారమైంది. శతాబ్దాల నాటి గాయాలు, బాధల నుంచి నేడు ఉపశమనం లభించింది. 500 ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారమైంది. ఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నా. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగింది. ధర్మధ్వజం కేవలం జెండా కాదు.. భారతీయ సంస్కృతి పునర్వికాసానికి చిహ్నం. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం ప్రతీక. శ్రీరాముడి సిద్ధాంతాలను ఈ జెండా ప్రపంచానికి చాటుతుంది. స్ఫూర్తి, ప్రేరణను ఇస్తుంది. కర్మ, కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మధ్వజం చెబుతుందని మోదీ పేర్కొన్నారు. రాముడు కులం చూడడు.. కేవలం భక్తి మాత్రమే చూస్తాడు. ధర్మధ్వజంపై కోవిదార్ వృక్షం మన ఇతిహాసాల వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని తెలిపారు. అయితే మన చుట్టూ కొందరు ఇంకా బానిస భావజాలంతో ఉన్నారు. రాముడు ఓ కాల్పనిక వ్యక్తి అని వారు అంటున్నారు. అలాంటి బానిస భావజాలం ఉన్న వ్యక్తులకు చోటు ఇవ్వొద్దు. భారత్‌లో ప్రతి ఇంట్లో, ప్రతి మనసులో రాముడు ఉన్నాడు. ప్రజాస్వామ్యానికి భారత్ పుట్టినిల్లు. ఇది మన డీఎన్ఏలోనే ఉంది. శతాబ్దాల క్రితమే భారత్‌లో ప్రజాస్వామ్య విధానం ఉంది. తమిళనాడులోని ఉత్తర మేరూర్ శాసనం ప్రజాస్వామ్యం గురించి చెబుతోంది. వచ్చే వెయ్యేళ్లు భారత్ తన శక్తిని ప్రపంచానికి చాటాలి. మానవ వికాసానికి అయోధ్య కొత్త నమూనా ఇస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్దాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంథాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# నగరంలో ఉన్న విలువైన భూములు హాంఫట్

భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బ్జడెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు. తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని



వ్యాఖ్యానించారు.

## క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసిన బాక్సింగ్ వరల్డ్ ఛాంపియన్ నికత్ జరీన్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:**
ఈ సందర్భంగా బాక్సర్ నికత్ జరీన్ ను అభినందించి, శాలువాతో సన్మానించిన మంత్రి వాకిటి శ్రీహరి ఇటీవల కాలంలో గ్రేటర్ నోయిడాలో జరిగిన వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ కప్ 2025 లో గోల్డ్ మెడల్ సాధించిన తెలంగాణ క్రీడాకారిణి నికత్ జరీన్ భవిష్యత్తులో మరిన్ని వివిధ స్థాయిలో మెడల్స్ సాధించి దేశ,రాష్ట్ర ప్రతిష్టతను మరింత పెంచాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడాశాఖ మంత్రిగా క్రీడా ప్రోత్సాహక,విధానాలతో తెలంగాణ క్రీడాకారులు ప్రపంచ వేదికలపై అద్భుత ప్రదర్శన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా భరోసానిస్తుందన్నారు

## జిహెచ్ఎంసి పరిధి మరింత విస్తరణ

(మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు. ఈ క్రమంలోనే 3వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ కొనుగోలు చేయాలని, ఈ మేరకు త్వరలోనే టెండర్లు పిలవాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో 2 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ కొనుగోలుకు కేబినేట్ ఆమోదించింది. పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడుల ఆహ్వానించాలన ఇనిర్ణయించారు. రాష్ట్రంలో పలు చోట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలున్నాయి. పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్లను నెలకొల్పేందుకు ముందుకొచ్చే కంపెనీలు, పెట్టుబడిదారులకు అనుమతి ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే డిస్కమ్‌ల వద్ద ఉన్న ఎంవోయూలను కూడా పరిశీలించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆసక్తి ప్రదర్శించే కంపెనీలకు ప్రభుత్వమే అవసరమైన భూమిని కేటాయించి, నీళ్లను అందిస్తుంది. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ముందుగా మన డిస్కమ్‌లకే అమ్మాలనే షరతుతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుంది.కొత్త పరిశ్రమలకు సొంతగా విద్యుత్ తయారీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణం కోసం కేబినేట్ ఆమోదించింది. పాల్వంచ, మక్తల్‌లోనూ ప్లాంట్ల నిర్మాణ అవకాశాలపై పరిశీలన చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్‌ను 3 సర్కిళ్లుగా విభజించి భూగర్భ కేబుల్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించారు. భూగర్భ విద్యుత్ వ్యవస్థతోపాటు టీ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటు చేయనున్నారు. భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెం మండలం పెద్దనల్లవెల్లిలో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటుకు 20 ఎకరాల స్థలం కేటాయింపునకు ఆమోదించారు. అలాగే ములుగు జిల్లా జగ్గన్నపేటలో స్పోర్ట్స్ స్కూల్‌కు 40 ఎకరాలు కేటాయింపు ఇవ్వనున్నారు. జూబ్లీహిల్స్‌తోపాటు రాష్ట్రంలో మరికొన్ని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయించారు.

## ఐ బొమ్మ రవిని మేమే పట్టుకున్నాం

**- ఆయన భార్య ఎలాంటి సమాచరం ఇవ్వలేదు**

**- సీసీఎస్ అడిషినల్ సీపీ శ్రీనివాస్**




**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):**
ఐబొమ్మ రవి కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. కీలక సమాచారాన్ని రాబడుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఐబొమ్మ రవి కేసుపై సీసీఎస్ అడిషినల్ సీపీ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవికి బెట్టింగ్, గేమింగ్ యాప్స్ ద్వారా డబ్బులు వచ్చేవని అన్నారు. యాడ్ బుల్ కంపెనీ రవికి చెందినదేనని తెలిపారు. యాడ్స్ ద్వారా వచ్చిన డబ్బుల్ని యాడ్ బుల్ కంపెనీకి మళ్లించారని చెప్పారు. ఇమంది రవి ఇప్పటి వరకు 20 కోట్ల రూపాయల వరకు సంపాదించాడని వెల్లడించారు. . 'ఐబొమ్మ, బప్పం సైట్లను రవి స్నేహితుడు నిఖిల్ డిజైన్ చేశాడు. ఐబొమ్మ రవి ఓవర్ కాన్ఫిడెన్స్‌తోనే దొరికాడు. రవి భార్య మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మరికొన్ని పైరసీ వెబ్‌సైట్లు నడుస్తూనే ఉన్నాయి. మూవీరూల్జ్, తమిళ్‌ఎంవీ లాంటి పైరసీ సైట్లు ఇంకా నడుస్తున్నాయి. పైరసీ సైట్ల నిర్వాహకులను పట్టుకునే పనిలోనే ఉన్నాం. ఐబొమ్మ పాపులర్ అయ్యాక.. దాని పేరును చాలామంది వాడుకుంటున్నారు. సినిమా సమీక్షలకు కూడా ఐబొమ్మ సైట్ పేరు వాడుకుంటున్నారు. భవిష్యత్‌లో వెబ్-3 టెక్నాలజీ కూడా రాబోతుంది. వెబ్-3 టెక్నాలజీతో పైరసీ చేస్తే పట్టుకోవడం కష్టం' అని అన్నారు. కాగా, నిన్న(సోమవారం) సాయంత్రంతో ఐబొమ్మ రవి కస్టడీ ముగిసింది. చివరి రోజు కస్టడీలో అధికారులు 3 గంటల పాటు అతడ్ని విచారించారు. విచారణలో రవి నుంచి పోలీసులు ఎలాంటి సమాధానాలు రాబట్టలేకపోయారని తెలుస్తోంది.

# వర్కింగ్ జర్నలిస్టుల శ్రేణిలోకి డిజిటల్-టీవీ-రేడియో పాత్రికేయులు

**- నాలుగు కార్మిక కోడ్ లతో భారీ ఊరట**

**- డబ్ల్యూజేఐ పోరాటాల ఫలితమే ఈ విజయం**

**- వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా**

**- జాతీయ అధ్యక్షులు సంజయ్ కుమార్ ఉపాధ్యాయ**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:**
స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల కారణంగా వర్కింగ్ జర్నలిస్టుల నిర్వచనం మారిపోయిందని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు సంజయ్ కుమార్ ఉపాధ్యాయ అన్నారు. ఇప్పటిదాకా కేవలం ప్రింట్ మీడియా జర్నలిస్టులు మాత్రమే వర్కింగ్ జర్నలిస్టుల చట్టం కింద ఉన్నారని, ఇప్పుడు టెలివిజన్, రేడియో, డిజిటల్ మీడియా జర్నలిస్టులు అందరూ అధికారికంగా జర్నలిస్టుల సంక్షేమ చట్టం పరిధిలోకి, కార్మిక భద్రతా వలయంలోకి వచ్చారన్నారు. ఈ బృహత్తర నిర్ణయం లో వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా పాత్ర కూడా ఉండడం తమ యూనియన్ కు గర్వకారణం అని ఆయన చెప్పారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా.. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ అధ్యక్షుడు రాణా ప్రతాప్ రజ్జాభయ్యా, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ తో కలిసి.. హైదరాబాద్ సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్ లో సంజయ్ కుమార్ ఉపాధ్యాయ మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో.. డబ్ల్యూజేఐ దీర్ఘకాల పోరాటం ఫలించిందన్నారు. ఇది ఒక "చారిత్రక విజయం"గా ఆయన అభివర్ణించారు. ఇప్పటివరకు "వర్కింగ్ జర్నలిస్ట్" అనే పదం వార్తాపత్రికలు, ప్రింట్ మీడియా, వార్తా సంస్థలకు మాత్రమే పరిమితమని , ఇప్పుడు ఆ నిర్వచనం విస్తరించి మూడు పెద్ద రంగాలైన డిజిటల్ / ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్స్ , టీవీ న్యూస్ & ఎలక్ట్రానిక్ మీడియా, రేడియో / ఎఫ్ఎం / కమ్యూనిటీ రేడియో పాత్రికేయులకూ విస్తరించిందన్నారు. దీని ఫలితంగా కింది ప్రయోజనాలు దేశంలోని అన్ని రకాలన్నీ ఏడియాలో పనిచేస్తున్న పాత్రికేయులు పొందుతారని ఆయన వివరించారు.

### - వేజ్ కోడ్

- కనీస వేతన హక్కు
- సకాలంలో, పారదర్శకంగా జీతం చెల్లింపు
- సమాన పనికి సమాన వేతనం
- బోనస్, అలవెన్సులపై స్పష్టమైన నియమాలు

డిజిటల్ మీడియాలో కాంట్రాక్ట్ / స్ట్రింగర్ / ప్రాజెక్ట్ బేస్డ్ పనిచేసే వారికి ఇది అతిపెద్ద భద్రతా కవచం.

### సోషల్ సెక్యూరిటీ కోడ్ ఈఎస్ఐసీ, ఈపీఎఫ్ ఓ మెటర్నిటీ బెనిఫిట్, గ్రాట్యుటీ వంటి సౌకర్యాలకు బలమైన అర్హత

- అనిశ్చిత ఉద్యోగాలు, అసంఘటిత పని పరిస్థితుల్లో భద్రత
- ఫ్రీలాన్స్ & గిగ్ జర్నలిస్టులకూ భద్రతా జాలం సాధ్యమవుతుంది

### ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్

- ఉద్యోగ నిబంధనల్లో పారదర్శకత
- వివాద పరిష్కార విధానం
- యాజమాన్య ఇష్టారాజ్యంగా తొలగింపులపై అడ్డు
- పాత్రికేయ యూనియన్ల బలోపేతం, చట్టబద్ధ గుర్తింపు

### వృత్తి పరమైన రక్షణ, ఆరోగ్య, పని వాతావరణం కోడ్

- రిపోర్టింగ్ సమయంలో భద్రతా ఏర్పాట్లు
- న్యూస్‌రూమ్ & ఫీల్డ్ వర్క్‌లో సురక్షిత వాతావరణం
- అతి గంటలు, రిస్క్ కవరేజ్, లైవ్ డ్యూటీలకు స్పష్టమైన ప్రమాణాలు

టీవీ & డిజిటల్ రిపోర్టర్లకు ఇది అత్యంత ముఖ్యం, ఎందుకంటే ఫీల్డ్ కవరేజ్‌లో ప్రమాదం ఎక్కువ.
ఈ చట్టాలు అమల్లోకి రావడానికి.. వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా అనేక సంవత్సరాలుగా ముందస్తు లేఖలు, ధర్నాలు-నిరసనలు, కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖతో చర్చలు, పార్లమెంటరీ కమిటీలకు సూచనలు, కొత్త కోడ్ డ్రాఫ్ట్‌లపై అభ్యంతరాలు వంటివి చేసిందన్నారు. డబ్ల్యూ జే ఐ చారిత్రక పోరాటాల వల్ల పాత్రికేయులకు కింది ప్రయోజనాలు కలగనున్నాయని ఉపాధ్యాయ తెలిపారు.

1. వేతనం & కాంట్రాక్ట్‌లో పారదర్శకత
ఛానెల్స్, పోర్టల్స్, ఎఫ్ఎం స్టేషన్స్ ఇక ఇష్టారీతిన కాంట్రాక్టులు పెట్టలేవు.
2. ఉద్యోగ భద్రత పెరుగుతుంది .
తొలగింపులు, కోతలు, దోపిడీలకు చట్టబద్ధమైన అడ్డుకట్ట వేయబడుతుంది.
3. పని గంటలు & సెలవులు నియంత్రణలోకి వస్తాయి
డిజిటల్-టీవీలో 12 - 14 గంటలు పని సాధారణంబీ ఇక నియమాలు అమలవుతాయి.
4. రిస్క్ కవరేజ్‌లో భద్రత
జనసమూహాలు, రాళ్ల దాడులు, విపత్తులు, ఎన్నికలు, క్రైమ్ రిపోర్టింగ్‌లో భద్రతా ప్రమాణాలు వర్తిస్తాయి.
5. యూనియన్ బలం పెరుగుతుంది డబ్ల్యూజేఐ వంటి సంఘాలు ఇక చట్టపరమైన బలంతో పాత్రికేయులను ప్రాతినిధ్యం వహించగలవు.

ఈ మార్పు పాత్రికేయులు, వారి యూనియన్లు, మీడియా సంస్థలకు కూడా అనుకూలంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

### ఈ డిమాండ్లు నెరవేర్చాలి

కొత్త కార్మిక చట్టాలను వర్కింగ్ జర్నలిస్టుల కోణంలో స్వాగతిస్తున్నప్పటికీ.. పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ప్రభుత్వ నెరవేర్చాల్సిన బాధ్యతలను మాత్రం ఎత్తిచూపుతామని సంజయ్ కుమార్ ఉపాధ్యాయ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన అక్రిడిటేషన్ పాలసీని వెంటనే ప్రకటించి అర్హులైన అందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలనీ, రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులలో హెల్త్ కార్డులను ఆమోదించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలనీ ఆయన డిమాండ్ చేశారు. అలాగే మెట్రో రైళ్లలో జర్నలిస్టులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు జాతీయ, రాష్ట్ర రహదారులపై టోల్ చార్జీలను మినహాయించాలని సంజయ్ కుమార్ ఉపాధ్యాయ కోరారు. కేంద్రం కూడా రైళ్లలో రాయితీని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

# నూతన 'లేబర్ కోడ్'లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దు

**-టీయుడబ్ల్యుజె రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం**






**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:**
కేంద్ర ప్రభుత్వం అమలులోనికి తీసుకొచ్చిన నూతన 'లేబర్ కోడ్'లను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేయాలని టియుడబ్ల్యుజె-ఐజెయు, కేంద్ర కార్మిక సంఘాలు తీర్మానించాయి. నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధర్నాలతో పాటు ఇందిరాపార్క్ వద్ద 'కార్మికుల తలపెట్టనున్న నిరసన గళం' కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం పిలుపునిచ్చింది. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయుడబ్ల్యుజె) అధ్యక్షుడు కె.విరాహత్ అలీ అధ్యక్షతన బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్, ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులతో పాటు వైట్ కాలర్ ఉద్యోగులు పరోక్షంగా తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కనీసం కార్మిక సంఘాల నేతలతో చర్చించకుండానే నూతన లేబర్ కోడ్‌లను అమలు చేయడం ఆశ్చర్యకరమన్నారు. నూతన లేబర్ కోడ్‌లపై ప్రధాన మీడియాలు చర్చలు పెట్టకపోవడం విడ్డూరమని, కార్పొరేట్ శక్తుల చేతుల్లో మీడియా బంది అయిపోయిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో న్యాయవ్యవస్థ కూడా రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లిపోవడం ఖామమనే అభిప్రాయం వ్యక్తమవుతోందన్నారు. జాతీయ మీడియాతో పాటు తెలుగు ప్రధాన పత్రికలు సైతం ప్రస్తుతం అమల్లోకి వచ్చిన లేబర్ కోడ్‌ల కారణంగా కార్మికులు, ఉద్యోగులకు కలిగే లాభ, నష్టాలను వివరించకపోవడం బాధకరమని చెప్పారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలతో వర్కింగ్ జర్నలిస్టు అంటే మెడికల్ రిప్రజెంటివ్ ఉద్యోగంతో సమానంగా చూస్తున్నారని శ్రీనివాస రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 26 మందితో కమిటి వేసి 1955లో మొదటి న్యూస్ పేపర్ యాక్ట్ తీసుకొచ్చారని గుర్తు చేశారు. దాని ఫలితమే ప్రస్తుత ఆర్ఎన్ఐ, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పిసిఐ) ఏర్పాటు, జర్నలిస్టల అపాయింట్‌మెంట్స్, 6 గంటల పని, మహిళ రక్షణ, సెలవులు తదితరవి జర్నలిస్టులకు రక్షణగా నిలుస్తున్నాయని ఆయన వివరించారు. మొదట్లో వేతన సవరణ ప్రతి సంవత్సరం అమలు చేసేవారని, కాలక్రమేణ 3 నుంచి 5 సంవత్సరాలకు పెరిగిందని, ప్రస్తుతం వేతన సవరణ అమలు 15 సంవత్సరాలు దాటినప్పటికీ చేయడం లేదన్నారు. అల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్



అసోసియేషన్ అధ్యక్షులు పివి.కృష్ణ రావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చెపట్టినప్పటీ నుంచి బ్యాంకింగ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతోందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేట్ బ్యాంకులను ప్రోత్సహించడం, మెర్జ్ పేరుతో బ్యాంకుల విలీనం తదితర లాంటివి బ్యాంకు ఉద్యోగుల శ్రమదోపిడీ చేయడమేనని స్పష్టం చేశారు. కార్పొరేట్ శక్తులతో చేతులు కలిపి ప్రైవేటైజెషన్ పేరుతో బ్యాంకులను విదేశీ సంస్థలకు అప్పగించడంతో పాటు మనీలెండర్స్ చేతుల్లోకి దేశ ప్రజలను నెట్టివేసేలా మోడి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోందన్నారు. ఐఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్రం అమల్లోకి తెచ్చిన నూతన లేబర్ కోడ్‌లతో 'కంపెనీలకు లాభం, కార్మికులకు నష్టం' అని అన్నారు. ఐటి ఎంప్లాయిస్, స్పెషల్ జోన్(ఆధిభట్ల) ప్రాంతాలలో ఉద్యోగులకు యూనియన్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నూతన లేబర్ కోడ్‌ల రద్దు కోసం సుప్రీం కోర్టుకు వెళ్లడంతో పాటు.పాఠశాల, కళాశాల విద్యార్థులకు సైతం నూతన లేబర్ కోడ్‌ల వలన కలిగే నష్టాలను వివరించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్మిక సంఘాలన్ని కలిసి 10 రోజులు నిర్విరామంగా సమ్మె చేస్తే కేంద్రం దిగివస్తుందని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఏండి. యూసుఫ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై పోరాడే యూనియన్లను లేకుండా చేయడమే లక్ష్యంగా మోడి ప్రభుత్వం నూతన లేబర్ చట్టాలను తీసుకొచ్చిందని విమర్శించారు. శ్రామికులను నష్ట పరిచి పరిశ్రమలకు లాభం చేకూర్చేలా మోడి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా కార్మికులందరూ ఏకమై తమ నిరసన గళంతో నూతన లేబర్ కోడ్‌లు రద్దు చేసేలా మోడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. టియుసిఐ నాయకుడు సూర్యం మాట్లాడుతూ నూతన లేబర్ చట్టాల ద్వారా గిగ్ వర్కర్లకు మేలు జరుగుతుందని ప్రధాని మోడి చెప్పడం హాస్యాస్పదమన్నారు. కంపెనీలకు వచ్చే లాభాల నుంచి కాకుండా గిగ్ వర్కర్లకు వచ్చే వేతనంలో కొద్ది మొత్తం పన్నుల రూపంలో వసూలు చేసి, వారి ప్రొటెక్షన్ కోసమని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమని దుయ్యబట్టారు. దేశ వ్యాప్తంగా సుమారు 40 కోట్ల మంది కార్మికులు ఉంటే, అందులో కేవలం 7 కోట్ల మందికి మాత్రమే పిఎఫ్, 3 కోట్ల మందికి ఇఎస్ఐ అమలవుతుందని శోచనీయమన్నారు. నూతన లేబర్ కోడ్‌లతో కలిగే నష్టాలను ప్రతి కార్మికుని వద్దకు చేరే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఐఎఫ్‌టియు ప్రధాన కార్యదర్శి ఎస్.ఎల్. పద్మ మాట్లాడుతూ సత్యమేవ జయతే-శ్రమయేవ జయతే అని మోడి ప్రభుత్వం కార్మికుల శ్రమను దొపిడీ చేస్తుందన్నారు. మహిళ ఉద్యోగులకు పట్టపగలే రక్షణ లేని పరిస్థితులు కనిపిస్తుంటే, రాత్రి సమయాల్లో కూడా మహిళలు ఉద్యోగం చేసుకొవచ్చనే హక్కు కల్పించడం బాధకరమని మండిపడ్డారు. ఐజెయు స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లు శుష్క ప్రియులు- శూన్య హస్తాలు అనే సామేత చందంగా ఉందని ఎద్దేవా చేశారు. దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పేరును శాశ్వతంగా రూపుమాపడానికే ఆయన అమలు చేసిన లేబర్ చట్టాలను ప్రస్తుత ప్రధాని మోడి రద్దు చేసి, వాటి స్థానాల్లో నూతన చట్టాలను తీసుకొస్తున్నారని ఆరోపించారు. ఎప్పుడు లేని విధంగా ప్రధాని మోడి తన ట్విట్టర్ ఖాతా ద్వారా నూతన లేబర్ కోడ్‌ల గురించి క్లుప్తంగా వివరించడం విడ్డూరమన్నారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, ఐజేయు జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, టియుడబ్ల్యుజె ఉప ప్రధాన కార్యదర్శి కే.రాములు, రాష్ట్ర కార్యదర్శి వి.యాదగిరి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్, కార్యదర్శి బి. వెంకటేశం, ఐ.ఎఫ్.టి.యు నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

# తెలంగాణలో మొదలవుతున్న పంచాయితీ !

పంచాయితీ ఎన్నికలే లక్ష్యంగా అధికార పార్టీల పావులు కదుపుతోంది. రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ వస్తుందని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కొడంగల్ సభలో స్వయంగా ప్రకటించారు. ఇప్పటికే ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలయ్యింది. ఊరూవాడా ఈ జాతర సాగుతోంది. మంగళవారం నుంచి మహిళలకు వడ్డీరహిత రుణాల జాతర మొదలయ్యింది. నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ పనిలో పడ్డారు. ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం మరోవైపు సాగుతోంది. ఇదంతా కేవలం పంచాయితీ ఎన్నికల కోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్లు వెనక్కి పోయాయి. పార్టీపరంగా 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించారు. ఉరిమురిమి మంగళం మీద పడ్డట్లు రిజర్వేషన్లు అమలు కాకపోవ డానికి బిజెపి కారణమని తప్పించుకోజూస్తున్నారు. 42శాతం రిజర్వేషన్ల హామీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. దానిని ఎలా అమలు చేస్తారో కూడా తెలియకుండా నానా రకాల ఫీట్లు చేసి, చివరకు కోర్టుల్లో భంగపాటుకు గురయ్యారు. కేంద్రం ఆమోదించకపోవడం వల్లనే ఇలా జరిగిందని సాకులు చూపారు. నిజంగానే రిజర్వేషన్ల వ్యవహారం ఎలా ఉంటుందో తెలియంది కాదు. 50 శాతంనకు మించి రిజర్వేషన్లు అమలు చేయడం కుదరదు. దీనికి నిబంధనలు ఉన్నాయి. అవన్నీ పక్కన పెట్టి లాయర్లకు, కోర్టులకు డబ్బులు తగలేసి, చివరకు ఎన్నికలు ఆసల్యంగా జరపడానికి సిద్దం అయ్యారు. అదికూడా నిధులు రాకపోతే ఎలా అన్న మీమాంసలో ముందుకు వెళ్లడం తప్ప చిత్తశుద్దితో కాదు. పంచాయితీల పాలన ముగిసి దాదాపు రెండేళ్లు కావస్తోంది. ఈ క్రమంలో బిసి రిజర్వేషన్ల పేరిట నానా హంగామా చేసి, ఇప్పుడు మళ్లీ పాతపద్దతి లోనే పంచాయితీ ఎన్నికలకు సిద్దం అయ్యారు. మొత్తంగా




ఇదంతా ఊహించినట్టే జరిగింది. 42 శాతం కోటా పేరిట ఊదరగొట్టి.. చివరికి పాత పద్ధతిలో 25 శాతానికి బీసీ కోటాను పరిమితం చేసి ఎన్నికలకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఇకపోతే బిసి కులగణన పేరుతోనూ నానా విధాలుగా వక్రీకరణలు జరిగాయి. అసలు సర్వే సంపూర్ణంగా సాగలేదు. 1948 చట్టం ప్రకారం జనాభా గణన చేపట్టే అధికారం కేంద్రానికి మాత్రమే ఉన్నది. ఎలాంటి జనగణన నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాలు లేవు. ఒకవేళ చేసినా ఆ గణాంకాలకు చట్టబద్ధత ఉండకపోవడమేగాక, అమలు చేసే అవకాశం కూడా లేదు. మరోవైపు, కేంద్ర ప్రభుత్వమే గణాంకాల సేకరణ చట్టం-2008 ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు డాటా సేకరణకు కొన్ని పరిమిత అధికారాలను బదలాయించింది. ఒకవేళ రాష్ట్రం నిర్వహించాలని భావించినా అందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అంతేకాదు, సేకరించిన డాటా వెల్లడిపై కూడా అనేక ఆంక్షలను విధించింది. రాష్ట్ర ప్రభుత్వం పేరుకు ఇంటింటి సర్వే అని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా జనాభాగణననే నిర్వహించి అందరినీ మభ్యపెట్టిందని విపక్షాలు ఇప్పటికే ఆరోపించాయి. కేంద్రం సర్వేకు అంగీకరించడంతో అదీ తమ ఘనతే అని చెప్పు కున్నారు. కేంద్రం మెడలు వంచామని బుకాయించారు. రాహుల్ నామ జపంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. మొత్తంగా ఇప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల రిజర్వేషన్ల ఖరారులో పూర్తి గందరగోళం నెలకొన్నది. సర్కారు జారీచేసిన మార్గదర్శ కాలకు విరుద్ధంగా జిల్లాల్లో ఎక్కడికక్కడ అధికారులు ఇష్టారీతిన రిజర్వేషన్లను ఖరారు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి. తొలిదశలో నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు ఎస్సీ, ఎస్టీలు ఒక్కరూ లేనిచోట కూడా ఆ వర్గాలకు స్థానాలను రిజర్వ్ చేయడం, పూర్తిగా ఎస్టీలే ఉన్నచోట ఇతర వర్గాలకు రిజర్వ్ చేయడం చూశాం. ఇప్పుడు కూడా అలాంటి విమర్శలే వస్తున్నాయి. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి 50 శాతానికి మించకుండా ఎస్టీ, ఎస్సీ, బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవో-46ను విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు ఆర్డీవోలు, వార్డు మెంబర్ల స్థానాలకు ఎంపీడీవోలు రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉన్నది. రిజర్వేషన్లను ఏప్రాతిపదికగా నిర్ణయించాలో సర్కారు మార్గదర్శ కాల్లో పేర్కొన్నది. జనాభా దామాషా ప్రకారం తొలుత ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదుపరి మహిళా స్థానాలను ఖరారు చేయాల్సి ఉన్నది. ఆయా స్థానాలకు అనుగుణంగా గ్రామం, మండలం, జిల్లా, ఆపై రాష్ట్రం యూనిట్‌గా నిర్దేశిత కోటా ప్రకారం స్థానాలను రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. సగం కంటే ఎక్కువ ఏ జనాభా ఉంటే ఆ వర్గానికి మొదటి ప్రాధాన్యంగా స్థానాలను రిజర్వ్ చేస్తూ వెళ్తుంటారు. ఇదీ ఆయా స్థానాల రిజర్వేషన్లకు అనుసరించే పక్రియ. ఎప్పుడూ ఇదే పద్దతిని అవలంబిస్తున్నారు. షెడ్యూల్డ్ ఏరియాలోనూ ఎస్టీలకు మొత్తం స్థానాల్లో సగానికి తగ్గకుండా ఉండాలి. వందశాతం ఎస్టీ జనాభా ఉన్నచోట మొత్తంగా వారికే కేటాయించాల్సి ఉంటుంది.ఇదిలా ఉంటే వార్డు మెంబర్ స్థానాలకు ఇంటింటి సర్వే-2024 లెక్కలను, సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకొని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని, ఇంటింటి సర్వే-2024 లెక్కలను పరిగణనలోకి తీసుకుని బీసీలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. దీంతో రిజర్వేషన్ల కేటాయింపు మొత్తంగా గందర గోళంగా మారిందని తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా సీట్లను అలాట్ చేశారనే విమర్శలొస్తున్నాయి. అనేకచోట్ల గందరగోళంగా జరిగిందంటూ ఆశావహులు ఇప్పటికే అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. ‹ుజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతున్నదని బీసీ సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే పలు జిల్లాల్లో సర్పంచ్, వార్డుమెంబర్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. అన్ని జిల్లాల్లో బీసీ కోటాను తగ్గించి జనరల్ కోటను పెంచారని బీసీ సంఘాలు చెప్తున్నాయి. రొటేషన్ ముసుగులో బీసీలకు రావాల్సిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెడుతున్నారని మండిపడుతున్నాయి. మొత్తంగా ఇప్పుడు వస్తున్న విమర్శలు, ఆందోళనలకు ప్రభుత్వం సమాధానం ఇచ్చుకోవాలి. అలాగే పారదర్శకంగా రిజర్వేషన్ల అమలు, ఎన్నికల నిర్వహణ జరగాలి. అప్పుడే ప్రభుత్వ నిజాయితీ కనిపిస్తుంది.

## సింగర్ జుబీన్ గార్గ్‌ది ముమ్మాటికీ హత్యే

**- అసెంబ్లీలో అసోం సిఎం బిస్వశర్మ వ్యాఖ్య**



**గౌహతి,నవంబర్25( వెలుతురు):**
ప్రముఖ సింగర్ జుబీన్ గార్గ్ మరణంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. జుబీన్ గార్గ్ ప్రమాదవశాత్తూ చనిపోలేదని.. అతడిని హత్య చేశారంటూ అసెంబ్లీ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో కూడా ఆయన మీడియా ముందు ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ సారి శాసన సభ వేదికగా జుబీన్ మరణంపై సీఎం హిమంత ఈ సంచలన కామెంట్స్ చేయడం సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. మంగళవారం అస్సాం అసెంబ్లీలో గార్గ్ మరణం గురించి చర్చించడానికి ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ సందర్భంగా సీఎం హిమంత బిస్వా శర్మ మాట్లాడుతూ.. జుబీన్ గార్గ్ ది ప్రమాదం కాదని, ఆయన్ను చంపేశారని ఆరోపించారు. మరోవైపు గార్గ్ మరణంపై దర్యాప్తు చేస్తున్న ఏకసభ్య కమిషన్ వాంగ్మూలాలు నమోదు చేయడానికి, సాక్ష్యాలను సమర్పించడానికి గడువును డిసెంబర్ 12 వరకు పొడిగించింది. గౌహతి హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ సౌమిత్ర సైకియా నేతృత్వంలోని కమిషన్ నవంబర్ 3 నుంచి విచారణను ప్రారంభించింది. దీనికి సంబంధించిన నివేదికను సమర్పించే గడువు నవంబర్ 21తో ముగిసింది. దీంతో గడువును డిసెంబర్ 12 వరకు పొడిగిస్తూ ఏకసభ్య కమిషన్ సోమవారం నిర్ణయం తీసుకుంది. గార్గ్ మరణంపై అసలు విషయాలు తెలుసుకునేందుకు అస్సాం ప్రభుత్వం ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ప్రముఖ సింగర్ జుబీన్ గార్గ్ సెప్టెంబర్ 19న మరణించిన విషయం తెలిసిందే. సింగపూర్ వెళ్లిన జుబీన్ అక్కడ ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఆయన మరణంపై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో సీఎం హిమంత బిశ్వ శర్మ ఆదేశాల మేరకు జుబీన్ మృతిపై ఏకసభ్య కమిషన్ దర్యాప్తు ముమ్మరం చేసింది.

## ఢాకాకు హసీనా అప్పగింత

**- భారత నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి**

**ఢాకా,నవంబర్25( వెలుతురు):**



తమ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ కమల్‌ను తమకు అప్పగించాలని కోరుతు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం భారత్‌కు లేఖ పంపింది. ఈ క్రమంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది సర్వత్రా ఆసక్తిగా మారింది. ప్రపంచదేశాలు కూడా దీనిపై ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఈ విషయాన్ని ఆ దేశ ప్రభుత్వ విదేశాంగ శాఖ సలహాదారు తౌహిద్ హుస్సేన్ వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో అల్లర్ల నేపథ్యంలో హసీనా భారత్‌లో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. హసీనా పదవీకాలంలో అనేక మంది రాజకీయ కార్యకర్తలు, విమర్శకులు అదృశ్యమయ్యారనే కేసులో బంగ్లాదేశ్‌లోని అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ (ఐసిటి) ఆమెకు మరణశిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పు అమలులో భాగంగా భారత్‌కు బంగ్లదేశ్ ఈ లేఖ పంపినట్లు హుస్సేన్ తెలిపారు. తీర్పు వివరాలు ఉన్న లేఖను కూడా భారత్‌కు పంపినట్లు ఆయన వెల్లడించారు. అసదుజ్జమాన్‌ను కూడా మరణ శిక్ష విధించినయ విషయాన్ని కూడా భారత్‌కు తెలిపామన్నారు.. 'ఈ ఇద్దర్నీ ఆలస్యం చేయకుండా బంగ్లాదేశ్ అధికారులకు అప్పగించాలని మేము భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇరుదేశాల మధ్య ఉన్న అప్పగింతల ఒప్పందం ప్రకారం ఇది భారతదేశంపై కూడా ఒక బాధ్యత' అని లేఖలో బంగ్లాదేశ్ పేర్కొంది. అయితే ఈ లేఖపై న్యూఢిల్లీలోని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇంకా స్పందించాల్సి ఉంది. కాగా ఐటిసి తీర్పును 'గమనించాము' అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గతంలో వ్యాఖ్యానించింది.

## రిజర్వేషన్లలో బిసిలకు న్యాయం దక్కేనా

**- పంచాయితీల్లో బిసిల కోటాపై సర్వత్రా అనుమానాలు**
**- పలుచోట్ల తప్పల తడకగా సాగిందంటూ నిరసనలు**

**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):**
పంచాయితీ ఎన్నికలుకు సంబంధించి బిసి రిజర్వేషన్ల కేటాయింపులో గందరగోళం నెలకొన్నదని పలు బిసి సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ కోటా గతం కంటే తగ్గిపోయింది. అన్ని జిల్లాల వివరాలను సేకరించి త్వరలోనే సీఎస్‌ను కలిసి ఫిర్యాదుచేస్తాం అని అంటున్నారు. న్యాయం చేయకుంటే కోర్టుల ద్వారా పోరాటం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలోని బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ అన్యాయంపై తక్షణం స్పందించాలని వారు కోరుతున్నారు. కోటా తగ్గింపునకు వ్యతిరేకంగా 30న చలో హైదరాబాద్ నిర్వహిస్తాం అని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. చాలా జిల్లాల్లో గతంలో కంటే బీసీ కోటా తగ్గిపోయినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయన్నారు. 42 శాతం రిజర్వేషన్లు దేవుడెరుగు కనీసం ఇప్పటికే ఉన్న బీసీ రిజర్వేషన్లకే రాష్ట్ర ప్రభుత్వం గండి కొడుతున్నదని మండిపడ్డారు. వాస్తవంగా 2019లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 18శాతం నుంచి 22.79 వరకు రిజర్వ్ అయ్యాయి.కానీ, ప్రస్తుతం రాష్ట్రంలో అనేక కొత్త పంచాయతీలు ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం బీసీలకు 16 నుంచి 20 శాతానికి మించి రిజర్వేషన్లు దక్కడంలేదని వివరిస్తున్నారు. అనేక డివిజన్లు, మండలాల్లో బీసీలకు ఒకటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని, గత ఎన్నికల్లో కంటే కనీసం రెండు మూడు స్థానాల వరకు బీసీ కోటాను తగ్గించారని ఆందోళన వ్యక్తం చేసారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఖరారు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేస్తూ జీవో-46 విడుదల చేసింది. సర్పంచ్ స్థానాలకు 2011 జనాభా లెక్కలను, వార్డు మెంబర్ స్థానాలకు 2024 ఇంటింటి సర్వే లెక్కలను పరిగణన లోకి తీసుకోవాలని స్పష్టంచేసింది. అయితే, రాష్ట్రాలు నిర్వహించిన కులగణన సర్వేలకు చట్టబద్ధత లేదని, పారదర్శకత ఉండబోదని, ఆ సర్వే గణాంకాలు చెల్లబోవని కేంద్రం ఇప్పటికే అనేకసార్లు స్పష్టంచేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవాలని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. జనాభాగణన అంశం 7వ షెడ్యూల్‌లో కేంద్ర జాబితాలోని అంశం. గణాంకాల సేకరణ చట్టం-2008 ప్రకారం సర్వే నిర్వహించాలన్నా కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉన్నది. స్వయం ప్రతిపత్తి కలిగిన కమిషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు గణాంకాల సేకరణకు ఒక ప్రభుత్వ శాఖను నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించాలి. నేషనల్ ప్లానింగ్




అండ్ ఇంప్లిమెంటేషన్ డిపార్ట్‌మెంట్, స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్, ఎన్ఎస్ఎస్‌వో తదితర విభాగాల నుంచి రాష్ట్రానికి చెందిన తాజా ఇండ్ల జాబితాను, బ్లాక్‌వారీ గా రూపొందించిన హౌసింగ్ మ్యాపులను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలకు సంబంధించిన స్థితిగతులను తులనాత్మక అధ్యయనం చేయాల్సి ఉంటుంది. తుదకు అన్నింటినీ క్రోడీకరించి, విశ్లేషించి తుదకు కేంద్రం ఆమోదంతో ఆ గణాంకాలను ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకునే అవకాశముంటుంది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.160 కోట్ల వ్యయంతో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో 2024 నవంబర్‌లో ఇంటింటి సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో మొత్తంగా 3.7 కోట్ల మంది జనాభా ఉండగా, అందులో 96.9శాతం మందిని సర్వే చేసి వివరాలను సేకరించిందని అంటున్నారు. ఆ లెక్కనే 100 శాతం కరెక్టని కాంగ్రెస్ చెప్పుకుం టోందని అంటున్నారు. అయితే స్థూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ వర్గాల గణాంకాలనే బయటపెట్టింది. కులాలు, ఉపకులాల వారీగా వివరాలను మాత్రం గోప్యంగా దాచిపెట్టింది. పూర్తిస్థాయి నివేదికను వెల్లడించకపోవడం, అభ్యంతరాలను స్వీకరించకపోవడంతో సర్వే గణాంకాలకు సాధికారత లేకుండా పోయిందని పలు బిసి నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, తాజాగా ఆ గణాంకాలనే ప్రామాణికంగా తీసుకుని స్థానిక రిజర్వేషన్లు ఖరారు చేయాలని మార్గదర్శకాలు జారీచేయడంపై చర్చ కొనసాగుతున్నది. కులగణన అంశం పూర్తిగా కేంద్రం పరిధిలోనిదేనని కేంద్రం గతంలోనే స్పష్టంచేసింది. దేశవ్యాప్తంగా చేపట్టబోయే జనాభా గణనలో కులగణనను కూడా నిర్వహించా లని ఆ కమిటీ నిర్ణయించింది. అందుకు సంబంధించి షెడ్యూల్ ను కూడా ఇప్పటికే ప్రకటించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 2024 ఇంటింటి సర్వే గణాంకాలను ప్రామాణికంగా తీసుకోవడం ఇప్పుడు అనేక వివాదాలకు తావిస్తున్నది. ఈ క్రమంలో యా స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్ల రొటేషన్ పక్రియను సైతం నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారనే ఆరోపణలొస్తున్నాయి. 2019కి ముందు ఏర్పడిన పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు మాత్రమే రొటేషన్ వర్తిస్తుంది. 2019 తరువాత ఏర్పడిన నూతన పంచాయితీలు, మండలాలు, జిల్లాలకు రొటేషన్ వర్తించదు. మొదటినుంచి రోస్టర్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. రొటేషన్ ఎలా చేయాలంటే తొలుత ఎస్టీ జనరల్, మహిళలు, ఎస్సీ జనరల్, ఎస్సీ మహిళలు, బీసీ జనరల్, బీసీ మహిళలు, జనరల్ స్థానాలుగా మార్చాలి. ఈ రొటేషన్ క్రమాన్ని కూడా పాటించలేదని తెలుస్తున్నది. అంతేకాకుండా, కొన్ని స్థానాలకు 2011 జనాభాల లెక్కలను, మరికొన్ని స్థానాలకు 2024 ఇంటింటి సర్వే జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడం కూడా గందరగోళానికి దారితీసిందని పలువురు వివరిస్తున్నారు. కొన్ని స్థానాల రిజర్వేషన్‌ను మార్పు చేయకుండా యథాతథంగా కొనసాగించారని అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రొటేషన్ క్రమం వల్ల ఎక్కువగా బీసీలకు అన్యాయం జరిగిందనే విమర్శలున్నాయి.

## నెతన్యాహు భారత పర్యటన రద్దు

**- ఇటీవలి ఢిల్లీ పేలుళ్లతో నిర్ణయం**

**న్యూఢిల్లీ,నవంబర్25( వెలుతురు):**
ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు భారత్ పర్యటన మరోసారి రద్దయింది. ఇటీవల ఢిల్లీ ఎర్రకోట పేలుళ్లతో దేశంలో భద్రతా పరిస్థితులు సున్నితంగా మారిన నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ ఏడాది నెతన్యాహు పర్యటన రద్దవడం ఇది మూడో సందర్భం కావడం విశేషం. నెతన్యాహు ఈ సంవత్సరం చివరిలో భారత్‌ను సందర్శించాలని ప్రాథమికంగా నిర్ణయించినప్పటికీ, ఎర్రకోట బాంబు దాడి నేపథ్యంలో ఆయన షెడ్యూల్‌లో మార్పు చేశారు. అంతకుముందు



సెప్టెంబర్ 19 న జరగాల్సిన ఒక రోజు పర్యటనను కూడా రద్దు చేసిన సంగతి విదితమే. అదేవిధంగా ఈ ఏడాది ఏప్రిల్‌లో ముందుగా నిర్ణయించిన పర్యటన కూడా వాయిదా పడింది. బెంజమిన్ నెతన్యాహు భారత్‌కు చివరిసారిగా 2018లో వచ్చారు. అయితే 2026లో నెతన్యాహు భారత్‌కు చేరుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యే అవకాశం ఉందని సమాచారం. ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు విస్ఫోటంలో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన విషయం ఇప్పటికే వెలుగులోకి వచ్చింది.

## ఓయూలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల

# దిష్టిబొమ్మ దగ్ధం..

- జీవో 46ను వెంటనే రద్దు చేసి సర్పంచ్ ఎన్నికలు వాయిదా వేయాలి
- బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 25 :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 42 నుంచి 22 శాతానికి తగ్గిస్తూ జారీ చేసిన జీవో 46ను వెంటనే రద్దు చేసి సర్పంచ్ ఎన్నికలు వాయిదా వేయాలని బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామిగౌడ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల వైఖరిని నిరసిస్తూ ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ..గ్రామ పం చాయతీ ఎన్నికలలో కేటాయింపులో బీసీ లకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సర్పంచ్ ఎన్నికల కోసం తీసుకువచ్చిన జీవో 46తో బీసీలు రాజకీయ సమాధి అవుతున్నారని బీసీలను అణచివేస్తున్నా రని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న బిసి బి ల్లును కేంద్రం ప్రభుత్వం ఆమోదింపజే యాలనీ, లేకుంటే పార్లమెంట్ లో చట్టం బద్ధంగా 9వ షెడ్యూలులో చేర్చి 42 శాతం బిసి రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుతాన్ని డిమాండ్ చేయడం చేశారు. ఈ శీతకాల సమావేశంలో లోక్ సభ ప్రతి పక్షనేత రాహుల్ గాంధీ బిసిల ఎజెండా పార్లమెంట్ స్తంభింపచేసి కాంగ్రెస్ పార్టీ చిత్త శుద్ధిని చాటుకోవాలని రాష్ట్ర ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బిసి జేఏసీ కన్వీనర్ జాజుల లిం గంగౌడ్, బూర శ్రీనివాస్, కాంపాటి వెంక ట్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో అన్ని గ్రామాలలో బీజేపీ జెండా ఎగరాలి

- బిజెపి రాష్ట్ర నాయకుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి



**మంచాల. వెలుతురు నవంబర్ 25:**

మంచాల మండలం కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల పై మండల సమావేశం జరిగిందిఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి హాజరు అయి మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామలలో సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసి మెజార్టీ స్థానాలను గెలిపించుకునేల కార్యకర్తలు మన పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఒక సైనికుల పని చేసి గెలిపించూ కోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్రనాయకులు వింజమూరి వెంకట రెడ్డి జిల్లా నాయకులు దాన్నే భాషయ్య మారగొని శ్రీశైలం పాండల జంగయ్య చివురల పాండు మండల ప్రధాన కార్యదర్శిలు వెధిర జగదీశ్వర్ రెడ్డి కారింగు రాజు గౌడ్ పీఏసియస్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి తాళ్ల శ్రీనివాస్ గౌడ్,యాట రమేష్ శ్రీశైలం యాదవ్ అనిరెడ్డి వెంకట రెడ్డి రాజేందర్ రెడ్డి మాలే వెంకట్ రెడ్డి,పూర్ణ చందు ఐలయ్య సందీప్ రవీందర్ లక్ష్మీపతి కలగని శేఖర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# బండలేమూర్ గ్రామంలో డ్వాక్రా మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



**మంచాల వెలుతురు నవంబర్ 25:**

మంచాల మండలం బండలేమూర్ గ్రామంలో ఇందిరమ్మ చీరలను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ పాత్ లోత్ మంగ శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇందిరమ్మ చీరలను తీసుకో వడం జరిగింది ఇందిరమ్మ చీరలు చాలా బాగున్నాయని గతంలో కాకుండా ఈ చీరలు ఒకే రంగులో ఉండడం వలన పేద ధనికాని భేదం లేకుండా ఇవ్వడం అనేది చాలా బాగుందని మహిళలు అన్నారు అలాగే ఇందిరమ్మ మహిళా తొలి ప్రధానిగా ఉన్నందుకు ఆమెను స్మరించుకుంటూ ఇందిరమ్మ జయంతి సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి మరియు ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి కి బండలేముర్ గ్రామం తరపున కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ తరఫున గ్రామ మహిళల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆరుట్ల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఇందిరమ్మ చీరలు పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తుంది
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్
- కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాష



**మంచాల వెలుతురు నవంబర్ 25:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం ఆరుట్ల డ్వాక్రా భవనంలో జరిగింది ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు రావుల భాష ఇందిరమ్మ కమిటీ సభ్యులు కంబాలపల్లి బుగ్గరాములు చెరుకు నరసింహగౌడ్ బుట్టి కృష్ణ ముదిరాజ్ మారబౌరమ లక్ష్మణ్ మ హిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం మహిళలకు సంక్షేమ పథకాలు పెద్దపీట వేస్తుంది ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకపోవడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం ప్రవేశ పెట్టిన ముందుగా మహిళలకే ప్రాధాన్యత ఇస్తుంది అని అన్నారు వడ్డీలేని రుణాలు ఇందిరమ్మ ఇండ్లు వంట గ్యాస్ సిలిండర్ పై 500రూపాయల సబ్సిడీ మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం మహిళల కోసం ఇంకెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ ఆరుట్ల మాజీ సర్పంచ్ లు ఆనంగళ్ళ యాదయ్య మెగావత్ మోహన్ నాయక్ మాజీ వార్డ్ మెంబర్ అనిపాటి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంబాల బుగ్గ రాములు మాధగోని జంగయ్య గౌడ్ మహిళా సమాఖ్య సీసీలు యాదయ్య అనిత డ్వాక్రా సంఘాల సంఘం విబోఓలు తలారి ప్రమీల అందోజ్ చామంతి నూకం సంతోష గ్రామ సంఘం సభ్యులు మారగోని స్రవంతి ఆడెపు పుష్పలత గుడ్డిమల్ల స్వప్న వివిధ గ్రామ సంఘాల డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు

# టెక్నాలజీతో వన్యప్రాణి సంరక్షణలో తెలంగాణ దేశానికి ఆదర్శం

- టైగర్ సెఫ్టీ అండ్ మానిటరింగ్ సెల్ ప్రారంభించడం హర్షణీయం
- అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:**





టెక్నాలజీని ఉపయోగించి వన్యప్రాణి సంరక్షణ చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ పేర్కొన్నారు. రాష్ట్రంలో వన్యప్రాణి భద్రతా టీం చేస్తున్న పనిని ఆమె అభినందించారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్ లో... దేశంలోనే మొదటిసారి ఇలాంటి టైగర్ ప్రొటెక్షన్ సెల్ ను ఆమె ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ అంశాన్ని నవంబర్ 28న ఐసీసీసీ, హైదరాబాద్‌లో జరుగబోయే తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేస్తానని మంత్రి ఫారెస్టు ఉన్నతాధికారులకు హామీనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... అటవీ, జూ శాఖల అధికారులు, సిబ్బంది వన్యప్రాణి రక్షణ కోసం ఇంకా ఎక్కువ నిబద్ధతతో పనిచేయాలని ఆమె ప్రోత్సహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో, వన్యప్రాణుల భద్రతకు, ప్రజల రక్షణకు కొత్తగా హైటెక్ టైగర్ మానిటరింగ్ సెల్ మరియు కమాండ్ హబ్ ఏర్పాటయిందని మంత్రి వివరించారు. ఈ పరిణామంతో పులుల సంచారం, టైగర్ రిజర్వులను తక్షణమే పర్యవేక్షించవచ్చని తెలిపారు. హైదరాబాదులోని స్టేట్ కమాండ్ సెంటర్‌కు, మన్ననూరు (అమ్రాబాద్ టైగర్ రిజర్వ్), మంచిర్యాల (కవల్ టైగర్ రిజర్వ్)లోని కొత్త రీజినల్ సెంటర్లు జత చేసినట్టు అధికారులు మంత్రికి తెలిపారు. పులుల కదలికలను 24 గంటలూ పర్యవేక్షించేందుకు సీసీటీవీలు, కెమెరా ట్రాప్స్, జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థలను ఉపయోగిస్తున్నామని మంత్రి చెప్పారు. దీంతో వేటగాళ్ల ప్రవేశం లేదా అక్రమ కార్యకలాపాలను వెంటనే గుర్తించి అడ్డుకోవచ్చని వివరించారు. దాంతోపాటు, అటవీ ప్రాంతాల పక్కన నివసించే ప్రజల రక్షణ కూడా ఈ వ్యవస్థతో మరింత బలపడుతుందని తెలిపారు. పులి గ్రామాలకు చేరువైనప్పుడు వెంటనే అలర్ట్ వచ్చి, బృందాలు త్వరగా స్పందించి ప్రమాదాన్ని నివారించగలవని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ప్రతి రోజూ సాయంత్రం 5:30లోపు ఫీల్డ్ ఆఫీసర్లు తమ నివేదికలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని సమావేశంలో మంత్రికి అధికారులు వివరించారు. దాంతో ప్రభుత్వం ప్రతిరోజూ పక్కా సమాచారం పొందుతూ వేగంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. డేటాను TGFMIS పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి పూర్తి పారదర్శకతను పాటిస్తున్నామని చెప్పారు. టెక్నాలజీతో వన్యప్రాణి సంరక్షణ మరింత బలపడుతున్నదని గుర్తు చేశారు. ఈ కొత్త టైగర్ మానిటరింగ్ సెల్ అటవులను మరింత సురక్షితం చేస్తుందని, సిబ్బందికి మద్దతు ఇస్తుందని, రాష్ట్రంలో వన్యప్రాణుల భవిష్యత్తును కాపాడుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, వైల్డ్‌లైఫ్ చీఫ్ వార్డెన్ ఎలు సింగ్ మేరు, డైరెక్టర్ సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి లో మహిళలే కీలకం

- రుణాల పంపిణి కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్) నవంబర్ 25: ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములను చేయడమే కాకుండా వారిని ఆర్థికంగా అభివృద్ధిపరిచేందుకు చేయూతగా మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేనిరుణాలను అందిస్తుందని శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని శామీర్ పేట్ మండలం ఆదిలాబాద్ లోని శుభం కన్వెన్షన్ హాల్లో మేడ్చల్ నియోజకవర్గంకు చెందిన 3120 మహిళా సంఘాల సభ్యులకు రూ. 2 కోట్ల 33 లక్షల వడ్డీ లేని రుణాలను పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి చెక్కుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఐ కమీషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, జిల్లా సమాఖ్య అధ్యక్షులు అజేయ లక్ష్మి హాజరైనారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఛీఫ్ విప్ మాట్లాడుతూ మహిళలు విద్యావంతులైతే తమ పిల్లలను తీర్చిదిద్దుకుంటారని, అందుకోసం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి, తద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులను ఏర్పాటు చేసుకున్నామన్నారు. మహిళలు అన్నిరంగాలలోరాణించాలని అందుకు అవసరమైన సహాయం ప్రభుత్వం అందిస్తున్నారు. మహిళలు అవకాశాలను ఉపయోగించుకొని రాజకీయ పరంగా కూడా ఎదగాలన్నారు. తెలంగాణ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళలు విద్యావంతులై అభివృద్ధి చెందితేనే ఆ సమాజం ఆ దేశం ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇంటి పనులు వంట పనులు వీటికి తోడు అభివృద్ధి కోసం అయినా ఆర్థిక వ్యవహారాలలో మహిళలు ముందుకు రావాలని మల్లారెడ్డి తెలిపారు. మహిళలు సైనికులుగా నిరంతరం కష్టపడుతూ పనిచేస్తారన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం ఏ ప్రణాళికను ప్రవేశపెట్టిన అందులో మహిళలను కేంద్రబిందువుగా చేస్తుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అభివృద్ధి పథంలో మహిళల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. మహిళా సంఘాలకు ఉండడంలోనే మీయొక్క శ్రద్ధ, నిబద్ధత తెలుస్తుందన్నారు. కొన్నిసార్లు కష్టాలు, సమస్యలు వచ్చిన నిరుత్సాహపడకుండా ధైర్యంగా సమస్యలను ఎదుర్కొవాలన్నారు. ప్రపంచంలోనే దేశ అధ్యక్షులు, పలు కంపెనీల సీఈవోలుగా మహిళలు ఉన్నారని, మహిళలతోనే కుటుంబాలు సమాజాలు అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళలు తమ ఉత్పత్తులకు పదును పెట్టి ప్రపంచ మార్కెట్లతో పోటీపడాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, శామీర్ పేట్ మండల తహసీల్దారు, డిఆర్డిఓ సాంబశివరావు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారథులు పాడిన పాటలు అందరిని ఎంతగానో అలరించాయి.

# చేనేత కార్మికుల అభివృద్ధి లక్ష్యం - కడారి బిక్షం

- చేనేత సహకార సంఘం షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్యాపేట వెలుతురు నవంబర్ 25:**



జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘం భవనంలోని నూతన షెడ్ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు కడారి బిక్షం మాట్లాడుతూ చేనేత కార్మికులకు కులవృత్తి పనిచేసుకోవడానికి సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో నూతన షెడ్డు ఏర్పాటు చేయాలని సంఘం కార్యవర్గం తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పుడున్న సంఘ భవనం శిథిలావస్థతోపాటు చేనేత కార్మికులకు పని చేసుకోవడానికి ఇబ్బంది ఉండటం వల్ల షెడ్డు నిర్మాణం చేయాలని అనుకున్నామన్నారు. అలాగే స్టాండ్ మగ్గాలను అడిగిన వెంటనే ఉచితంగా అందజేసిన పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు పెండెం కృష్ణకుమార్ కు సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. చేనేత కార్మికుల అభివృద్ధి లక్ష్యంగా మా కార్యవర్గం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంజి లక్ష్మమ్మ ,ప్రధాన కార్యదర్శి చిలువేరు నరసింహారావు ,కోశాధికారి బాల్నే మల్లయ్య ,మాజీ కౌన్సిలర్ గండూరి రమేష్, ఏలే సత్యనారాయణ, చీదారాల నారాయణ, ముశం హరి ,జెల్లా శివాజీ ,బడుగు లక్ష్మీనారాయణ, ఎలగందుల లక్ష్మయ్య ,భీమనపెల్లి వెంకటేశ్వర్లు ,రుద్ర నారాయణ, జెల్లా సూర్యం, ముశం రమేష్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో చేపట్టిన ఫార్మసిస్టుల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు

- కోటి లోని నియామక బోర్డు కార్యాలయం ముందు ఆందోళన



**బషీర్ బాగ్ వెలుతురు 25 నవంబర్ :**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో ప్రభుత్వం గత సంవత్సరం చేపట్టిన ఫార్మసిస్ట్ గ్రేడ్ 2 పోస్టుల నియామక ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు ఈ మేరకు వివిధ జిల్లాలనుండి వచ్చిన అభ్యర్థులు కోటి లోని రాష్ట్ర వైద్య సేవలు నియామక బోర్డు కార్యలయం ముందు ఆందోళన చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గత సంవత్సరం నోటిఫికేషన్ జారీ చేసిందని ఏడాది గడుస్తున్నా నేటి వరకు ఫలితాలు, ప్రోవిషనల్ జాబితా విడుదల చేయకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నామని పేర్కొన్నారు. అధికారులు చుట్టూ తిరుగుతున్న సరైన సమాధానం చెప్పకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ఆవేదన,ఆందోళనలు దృష్టిలో పెట్టుకొని వెంటనే ఫలితాలు విడుదలను చేసి నియామక ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించాకుంటే వందలాది మంది అభ్యర్థులతో బోర్డు కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని అన్నారు.

## ఉద్భవ్-2025' పేరుతో డిసెంబర్‌లో జాతీయ స్థాయి

**అమరావతి,నవంబర్25( వెలుతురు):**

'ఉద్భవ్-2025' పేరుతో డిసెంబర్‌లో ఏపీలో జాతీయ స్థాయి ఉత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్, లోగోను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో తొలిసారి జాతీయ స్థాయి ఉద్భవ్-2025 పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. డిసెంబర్ 3, 4, 5 తేదీల్లో పోటీలు వైభవంగా నిర్వహిస్తున్నాం. 22 రాష్ట్రాల నుంచి 1800 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొంటున్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నాం. కేఎల్ యూనివర్సిటీలో 12 వేదికలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తాం అని సంధ్యారాణి తెలిపారు.

## సర్పంచ్ రిజర్వేషన్లలో బీసీలకు అన్యాయం స్పష్టం

**- న్యాల్కల్ బీజేపీ నాయకుడు మల్లేశం గంగ్వార్ తీవ్ర విమర్శలు...**



**జహీరాబాద్ వెలుతురు, నవంబర్ 25:**

రాష్ట్రంలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీ వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని న్యాల్కల్ మండల బీజేపీ మండల అధ్యక్షులు మల్లేశం గంగ్వార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మండలంలో వార్డు మెంబర్ల విభజన సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ సమస్యను బహిర్గతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మల్లేశం గంగ్వార్ న్యాల్కల్ మండల పరిధిలోని హుస్సేన్ నగర్ గ్రామంలో దాదాపు 70 శాతం బీసీల జనాభా ఉన్నప్పటికీ, అక్కడ కేవలం ఒకటే బీసీ వార్డు రిజర్వ్ చేయడం విడ్డూరమని పేర్కొన్నారు. ఇంత భారీ బీసీ జనాభా ఉన్న గ్రామంలో కేవలం ఒక్క వార్డు మాత్రమే రిజర్వు చేయడం ప్రభుత్వ అసమాన్య విధానానికి నిదర్శనమని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న వార్డు విభజన ప్రక్రియలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఇవ్వకుండా, రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం రిజర్వేషన్లను వక్రీకరిస్తోందని ఆయన ఆరోపించారు. ఇది బీసీలను చిన్నచూపు చూసే ప్రభుత్వ ధోరణికి స్పష్టమైన ఉదాహరణ అని మల్లేశం గంగ్వార్ తీవ్రంగా విమర్శించారు. బీసీలపై జరుగుతున్న ఈ అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా బీసీలందరూ ఏకతాటిపైకి రావాలని, ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు. వార్డు విభజనలో కనపడుతున్న ఈ అసమానత రాష్ట్ర బీసీ సోదరులందరికీ స్పష్టమైందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం బీసీ ద్రోహి ప్రభుత్వం అని గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని మల్లేశం గంగ్వార్ కోరారు.

## క్యాసారంలో 3 కోట్ల 25 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్చెరు వెలుతురు నవంబర్ 25:**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని క్యాసారం గ్రామంలో మూడు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన.. ప్రారంభోత్సవాలు చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిర్బీ పరిశ్రమ నుండి క్యాసారం మీదుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వరకు వెళ్లే ప్రధాన రహదారిలో పరిధిలో ప్రజల సౌకర్యార్థం రెండు కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరిగిందని తెలిపారు. క్యాసారం గ్రామంలోని విద్యార్థుల సౌకర్యార్థం 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్ళడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి





**అమీన్పూర్ వెలుతురు నవంబర్ 25:**

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్ఆర్ హోమ్స్ త్రిశూల్ డిఫెన్స్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు మాజీ కౌన్సిలర్ కొల్లూరు చంద్రకళ గోపాల్, బాశెట్టి కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ధ్వజారోహణ కార్యక్రమం

**- 22 అడుగుల కాషాయ జెండా ఆవిష్కరణ**

**అయోధ్య,నవంబర్25( వెలుతురు):**

అయోధ్యలో కాషాయ ధ్వజారోహణ కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ.. అయోధ్యకు చేరుకున్నారు. రామ మందిర నిర్మాణ పనుల్లో భాగంగా ఆలయ శిఖరంపై కాషాయ ధ్వజాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించారు. ఆలయ పనులు పూర్తయ్యాయనడానికి గుర్తుగా ఈ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. అయోధ్య శ్రీరామ్‌లల్లా ప్రధాన ఆలయంలో ధ్వజారోహణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామాలయంపై 22 అడుగుల కాషాయ జెండాను మోడీ ఆవిష్కరించారు. రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.'ధ్వజ్ ఆరోహణ్' కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా లంబకోణ త్రిభుజాకారంలో సూర్యుని చిహ్నాన్ని కలిగి ఉంది. శాశ్వత శక్తి, దైవిక తేజస్సు, ధర్మం, జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడితో సంబంధం ఉన్న అన్ని లక్షణాలు ఈ జెండాలో కనిపిస్తాయి. 'ఓం' చిహ్నంతో చెక్కబడిన జెండాను ఆలయ 'శిఖర్' పైన ఉంచారు.

## 'ఉక్కు మనిషి' సర్దార్ పటేల్ ఐక్యత స్ఫూర్తితో జహీరాబాద్‌లో యూనిటీ మార్చ్

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 25:**

'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత స్వాతంత్రానికి మూలపురుషుడని, స్వాతంత్ర సమరంలో కీలక పాత్ర పోషించిన మహానేత అని జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో సర్దార్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన యూనిటీ మార్చ్‌లో విద్యార్థులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలోని మెథడిస్ట్ రూరల్ హైస్కూల్ నుండి బాగారెడ్డి స్టేడియం వరకు విద్యార్థులు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ ఐక్యత ర్యాలీ నిర్వహించారు. సర్దార్ పటేల్ చూపిన ఐక్యత, సమైక్యత మార్గాన్ని స్మరించుకుంటూ ర్యాలీ మొత్తం ఉత్సాహభరితంగా సాగింది. స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో జహీరాబాద్




డిఎస్పీ సైదా నాయక్, జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి నాయకత్వంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. యువతకు సర్దార్ పటేల్ సేవలు, దేశ సమైక్యత కోసం ఆయన చేసిన కృషిని పరిచయం చేయడమే



ఐక్యతా మార్చ్ ప్రధాన ఉద్దేశ్యమని డిఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన అధికారి రంజిత్ రెడ్డి, పోలీసు అధికారులు, వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## జహీరాబాద్-బీదర్ క్రాస్ రోడ్ ఘటనపై రావూఎస్ స్కూల్ అధికారిక వివరణ

**- విద్యార్థులను కాపాడిన బస్సు డ్రైవర్ దత్తుకు సన్మానం...**

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 25:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ – బీదర్ క్రాస్ రోడ్ సమీపంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకున్న స్కూల్ బస్సు పొగలు ఘటనపై రావూఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజ్మెంట్ అధికారికంగా స్పందించింది. ఈ సందర్భంగా పాఠశాల ఎండీ నిధిన్ రావు మీడియా సమావేశాన్ని నిర్వహించి, జరిగిన పరిణామాలపై పూర్తి వివరాలు వెల్లడించారు. నిధిన్ రావు వివరించిన ప్రకారం, సోమవారం సాయంత్రం 4:30 ప్రాంతంలో బస్సు నుండి పొగలు వస్తున్నాయని డ్రైవర్ దత్త గమనించాడు. వెంటనే అప్రమత్తమై బస్సును ఆపి, క్షణాల్లోనే అన్ని విద్యార్థులను సురక్షితంగా బయటకు తరలించాడు.





విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవడం వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని ఆయన చెప్పారు.

***స్థానికుల సహాయం - మరో బస్సులో విద్యార్థులను ఇళ్లకు పంపిన యాజమాన్యం:***

సంఘటన సమయంలో సమీపంలోని స్థానికులు పరుగున చేరుకుని సహాయం చేసినట్లు వెల్లడించారు. బస్సులో ఉన్న 36 మంది చిన్నారులను ఎలాంటి ఆలస్యం లేకుండా మరొక బస్సు ద్వారా వారి ఇళ్లకు సురక్షితంగా తరలించినట్లు తెలిపారు.

***టెక్నికల్ విచారణ ప్రారంభం - అదనపు భద్రతా చర్యలు అమల్లో:***

ఈ సంఘటన తమ రవాణా విభాగంలో ఈ తొలిసారేనని, దీన్ని అత్యంత గంభీరంగా పరిగణిస్తున్నామని ఎండీ నిధిన్ రావు స్పష్టం చేశారు. బస్సులో పొగల కారణాన్ని గుర్తించేందుకు ప్రత్యేక సాంకేతిక విచారణను ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని పాఠశాల బస్సులపై అదనపు భద్రతా తనిఖీలు, ముందు జాగ్రత్త చర్యలు ఇప్పటికే అమలులో ఉన్నాయని చెప్పారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని పునరుద్ఘాటించారు.

***ప్రమాదాన్ని గుర్తించిన డ్రైవర్ దత్తుకు సన్మానం:***

ఈ సందర్భంలో విద్యార్థులను కాపాడటంలో కీలక పాత్ర పోషించిన బస్సు డ్రైవర్ దత్తును స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా సత్కరించింది. పట్టణంలోని రావూఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎండీ నిధిన్ రావు చేతుల మీదుగా దత్తుకు శాలువా కప్పి, నగదు బహుమతి అందజేశారు. విద్యార్థుల ప్రాణాలను కాపాడిన ధైర్యాన్ని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ప్రశంసించారు.

***తల్లిదండ్రులు - స్థానికులకు స్కూల్ యాజమాన్యం కృతజ్ఞతలు:***

సంఘటన సమయంలో సహాయం అందించిన స్థానికులు, అలాగే ప్రశాంతంగా స్పందించిన తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన నిధిన్ రావు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## రావూస్ స్కూల్ బస్ లో మంటలు రావడం బస్ మెయింటైన్ చేయడంలో యాజమాన్య నిర్లక్ష్యమే కారణం

**- జహీరాబాద్ లో అన్ని స్కూల్స్ బస్సులపై సమగ్ర విచారణ జరపాలి...**
**- ప్రమాదం నుండి కాపాడిన డ్రైవర్ కు అభినందనలు...**
**- సీఐటీయూ ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ అధికారికి వినతి...**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 25:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో సోమవారం సాయంత్రం రావూస్ స్కూల్ కు సంబంధించిన బస్సులో మంటలు రావడానికి బస్సు మెయింటైన్ చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని యాజమాన్యం పై



చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకునేందుకు మొత్తం జహీరాబాద్ లో ఉన్న ప్రతి బస్సు పై సమగ్ర విచారణ జరిపి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్ డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ రోజు వందలాది వేలాది మంది విద్యార్థిని విద్యార్థులు స్కూళ్లకు వెళ్లే బస్సులపై కూడా యాజమాన్యాలకు శ్రద్ధ లేకుండా ఉండటం సరైనది కాదని శ్రద్ధ వహించకుండా నిర్లక్ష్యం చేయడం మూలంగానే రావుస్ స్కూలు బస్సులో మంటలు రావడం జరిగిందని మంటలు చెలరేగాయని దీనికి పూర్తి యాజమాన్యానిదే, నిర్లక్ష్యానికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని అన్ని బస్సుల విషయంలో కూడా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సమగ్ర విచారణ చేయాలని అన్ని బస్సులను చెకప్ చేయాలని ఇలాంటి ప్రమాదాలు పునవృతము కాకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రమాదం నుంచి విద్యార్థులు బయటపడ్డారని లేకుంటే డ్రైవర్ తో సహా విద్యార్థిని విద్యార్థులకు ప్రమాదం జరిగేదని యాజమాన్యం మెయింటైన్ చేయడంలో నిర్లక్ష్యం వహించకూడదని ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిన్నటి బస్సు ప్రమాదం నుండి విద్యార్థిని విద్యార్థులను ప్రమాదం జరగకుండా కాపాడిన డ్రైవర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేష్ మహేశ్వర్ ధనరాజ్ కిరణ్ పులేందర్ శ్రీకాంత్ నారాయణ కోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసమే ఇందిరమ్మ చీరలు

**- అరకొరగా మహిళలకు పంపిణీ**
**- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

**సిద్దిపేట,నవంబర్25( వెలుతురు):**

కేసీఆర్ ప్రతి బతుకమ్మ పండగకి 18 ఏళ్లు నిండిన 1.30కోట్ల మంది మహిళలకు చీరలు అందిస్తే.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లో ఉన్న 46లక్షల మందికే చీరలు ఇస్తున్నారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి నేత హరీశ్‌రావు విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే ఇదంతా చేస్తున్నారని అన్నారు. సిద్దిపేట జిల్లాలో 3.83లక్షల మంది మహిళలుంటే 1.99లక్షల మందికే చీరలు ఇచ్చారని చెప్పారు. జిల్లా కలెక్టరేట్‌లో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పండగ.. పండగకి సంక్షేమ పథకాలు ఇస్తే రేవంత్‌రెడ్డి ఓట్ల ఓట్లకు సంక్షేమ పథకాలు ఇస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు.ఒక్క ఏడాదికి మాత్రమే చీర ఇచ్చి సారె పెట్టానని రేవంత్‌రెడ్డి అంటున్నారు. చీర ఇచ్చాను సర్పంచ్ ఎన్నికల్లో మహిళలంతా ఓట్లు వేయండని చెబుతున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తానన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైంది? రెండు చీరలు ఇస్తామని చెప్పి ఒక్కటే ఇచ్చిన మీకు మహిళలు ఎందుకు ఓటేయ్యాలి? పట్టణ ప్రాంతాల్లో ఎన్నికలు లేవు కాబట్టి చీరలు లేవు.. వడ్డీలేని రుణాలు లేవు. మహిళా సంఘాలు రూ.25వేల కోట్ల రుణాలు తీసుకుంటే రూ.5వేల కోట్లకు మాత్రమే వడ్డీలేని రుణం వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం 20 పైసలు ఇస్తూ 80 పైసలు ఎగనామం పెడుతోంది. మొత్తం డబ్బులకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. గతంలో స్త్రీనిధి కింద వడ్డీలేని రుణాలు ఇచ్చాం. ఇప్పుడు ఇవ్వట్లేదు. ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలోని మహిళా సంఘాలకు ఒక్క ఆర్టీసీ బస్సు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఇస్తామని నేటికి రెండేళ్లు అయినా ఒక్క మెగావాట్ పవర్ కూడా పెట్టలేదన్నారు.



## హోంగార్డు అశ్లీల నృత్యాలు

**- విధుల నుంచి తప్పించిన ఎస్పీ**



**విజయవాడ,నవంబర్25( వెలుతురు):**

హోంగార్డు అశ్లీల నృత్యాలు వైరల్ కావడంతో అతడిని విధుల నుంచి తప్పించి ఎస్పీ తప్పించారు. కంకిపాడు రూరల్ సీఐ జీప్ డ్రైవర్ అజయ్ కుమార్ చిన్నారుల ఎదుట అశ్లీల నృత్యాలు చేయడంపై జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంగార్డు అజయ్ కుమార్ అసభ్యకర నృత్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతన్ని విధుల నుంచి తప్పించారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరించడంపై జిల్లా ఎస్పీ మండిపడ్డారు. హోంగార్డు నృత్యాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని స్థానిక పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీస్ సిబ్బంది ప్రవర్తన పోలీస్ శాఖ ప్రతిష్ఠను పెంచేలా ఉంచాలని, అప్రతిష్ఠకు గురి చేసేలా ఎవరు వ్యవహరించినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చిన్న వ్యాపారులను ఆదుకోండి

**- అభివృద్ధి పేరుతో వారిని రోడ్డున పడేయవద్దు**

**- మంత్రి ఫరూక్‌ను కలిసి కోరిన సిఐటియూ నేతలు**



**నంద్యాల,నవంబర్25( వెలుతురు):**
నంద్యాల నూనెపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారస్తులకు న్యాయం చెయ్యాలని సిపిఎం, సీఐటీయు నాయకులు రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కోరారు. నూనెపల్లి అభివృద్ధి పేరుతో, సుందరీకరణ పేరుతో ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులను ఆదుకోవాలన్నారు. వీరి సమస్యల పై రాష్ట్ర మంత్రిని కలిసి సిపిఎం, సీఐటీయూ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఫ్లై ఓవర్ ప్రారంభమైన నాటి 30 సంవత్సరాల నుండి చిరు వ్యాపారస్తులు చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నంద్యాల పట్టణ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం జరిగిందని, ఆ ప్రాంతంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం అనుకుంటుందని ప్రజలంతా చర్చించుకుంటున్న నేపథ్యంలో బ్రిడ్జి కింద చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుని కుటుంబ పోషణ కోసం గడుపుతున్న వారి జీవితాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. కావున వారందరి కోసం కర్నూలు లో మాదిరిగా రాబోయే కాలంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమంలో గదులు నిర్మించి వారికే ఇవ్వాలని ఆలా చెయ్యడం వల్ల మున్సిపాలిటీకి కూడా ఆదాయం సమకూరే అవకాశం ఉందని మంత్రికి తెలిపారు. నూనెప్లలె –కోవెలకుంట్ల జంక్షన్ నుండి బ్రిడ్జి కింద పార్కు ని ఏర్పాటు చెయ్యాలని, అదేవిధంగా నూనెప్లలె ప్రాంత ప్రజల సౌకర్యార్థం కోసం ప్రభుత్వమే లైబ్రరీని ఏర్పాటు చేయాలని, ఆటోలు నిలుపుకునేందుకు స్టాండ్ కోసం స్థలం కేటాయించాలన్నారు. పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థాలను తీర్చాలని కోరారు. అనంతరం మంత్రి ఫరూక్ స్పందిస్తూ మీరు ఇచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని అధికారులతో చర్చించి ఎలాగైనా న్యాయం జరిగేలా చూస్తానని నూనెప్లలె ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వారు మంత్రికి వివరించారు.

# పోలీస్ కస్టడీకి జోగి రమేశ్

**- నేటి నుంచి నాలుగురోజులు విచారణ**



**విజయవాడ,నవంబర్25( వెలుతురు):**
నకిలీ మద్యం కేసులో వైసీపీ నేత జోగి రమేష్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు అనుమతితో ఆయనను విచారించనున్నారు. ఈ మేరకు నేటి నుంచి 4 రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఎక్సైజ్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసులో జోగి రమేష్‌ను పోలీసులు ప్రశ్నించనున్నారు. ఈ కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ2గా ఉన్న అద్దేపల్లి జగన్‌మోహన్ రావు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే మొదటి నుంచి ఈ వ్యవహారం వెనుక జోగి రమేష్ ఉన్నారని, ఆయన సమక్షంలో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై అధికారులు ఇప్పటికే అద్దేపల్లి బ్రదర్స్‌ను రెండు సార్లు విచారించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఈ స్కామ్‌లో జోగి రమేష్ పాత్రపై జనార్దన్ రావు, జగన్‌మోహన్ రావు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డ్ చేశారు. ఈ పరిణామల నేపథ్యంలో జోగి రమేష్‌ను 10 రోజుల పాటు కస్టడీ కోరుతూ ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం 4 రోజుల పాటు విచారించేందుకు అనుమతి ఇచ్చింది. ఏపీ లిక్కర్ స్కామ్‌లో జోగి రమేష్ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఏపీ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు జోగి రమేష్ నకిలీ మద్యం గురించి వార్తలను లీక్ చేసినట్లు తేలింది. దీంతో పోలీసులు దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశారు. జోగి రమేష్ నకిలీ మద్యం తయారీకి ఆదేశించారని, ఆ సమాచారాన్ని వైసీపీ మీడియాకు లీక్ చేశారని అధికారులు నిర్ధారించారు. జోగి రమేష్ సూచనల మేరకే తాము నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్దన్ రావు పోలీసుల ముందు అంగీకరించిన విషయం తెలిసిందే.

# జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో గలాభా

**- కౌన్సిలర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన మేయర్**

**- ఏకవచన సంబోధన ఏంటంటూ ప్రశ్న**

**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):**




జీహెచ్ఎంసీ కౌన్సిల్ మీటింగ్‌లో అంశాలపై చర్చ కంటే.. నేతల మధ్య వాగ్వాదమే ఎక్కువగా జరుగుతుంటుంది. ఈ విషయంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కొంత మంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారంటూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడిన ఆమె.. కొంతమంది కార్పొరేటర్లు అగౌరవంగా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిల్‌లో హుందాగా, గౌరవంగా మాట్లాడాలని సభ్యులకు సూచించారు. మేయర్‌ను 'నువ్వు, నిన్ను, నీతో' అంటూ ఏకవచనంతో సంభోదించడం ఏంటని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో కొత్త వారికి మాట్లాడే అవకాశం ఇద్దామన్న మేయర్.. మాట్లాడే అవకాశం ఎవరికి ఇవ్వాలో మేయర్‌గా తానే నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేశారు. ఎవరికి మైక్ ఇవ్వాలో నాకు ఎవరూ చెప్పాల్సిన అవసం లేదన్నారు. ప్రజలు ఈ సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారని.. సభలో అందరూ హుందాగా మెలుగుతూ ఆదర్శంగా నిలవాలని ఆమె సూచించారు. ఎవరికి వారు స్వతహాగా మాట్లాడుతారని.. పక్క వాళ్లు డైరెక్షన్లు ఇవ్వడం మానుకోవాలన్నారు. కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లతో మేయర్ ఎంత గౌరవంగా వ్యవహరిస్తారో.. కార్పొరేటర్లు కూడా అంతే గౌరవంగా వ్యవహరించాలని సూచించారు.కౌన్సిల్ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, బీఆర్ఎస్ కార్పొరేటర్ సామల హేమ మధ్య మాటల యుద్ధం నడించింది. మేయర్ కుర్చీకి గౌరవాన్ని ఎలా ఆశిస్తున్నారో.. కార్పొరేటర్లకు కూడా అదే విధమైన గౌరవం ఇవ్వాలని హేమ విజ్ఞప్తి చేశారు. గతంలో ఆఫ్టాల్ కార్పొరేటర్లు అని మేయర్ సంభోదించారంటూ హేమ గుర్తు చేశారు.

# పీసీబీ ఇన్ యాక్షన్ పర్యావరణ పరిరక్షణకు చర్యలు.

**- 305 పరిశ్రమలు మూసివేత మరికొన్నింటికి నోటీసులు**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:**
తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) పర్యావరణ చట్టాలు, నియమాలను అమలుకు కట్టుదిట్టం చేసింది. చట్టబద్ధమైన అధికారాలకు మరింత పదును పెట్టాలని నిర్ణయించింది. కాలుష్య తీవ్రత ఆధారంగా సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(సీపీసీబీ) పరిశ్రమలను నాలుగు రకాలుగా విభజించిన విషయం తెలిసిందే. వాటిలో ఎరుపు, నారింజ, ఆకుపచ్చ, తెలుపు కేటగిరిలుగా నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ నాలుగు కేటగిరీలకు సంబంధించిన పరిశ్రమలు 12,264 ఉన్నాయి. కొత్త పరిశ్రమలకు అనుమతులివ్వడంతోపాటు ఇప్పటికే ఉన్న పరిశ్రమలు చట్టాలు, నిబంధనలను పాటిస్తున్నాయా? అంశాలను గుర్తించడానికి నిరంతరం పర్యవేక్షణలు, నోటీసులు జారీచేయడం పెనాల్టీలు జారీచేయడంతో కాలుష్యాన్ని నియంత్రించడానికి టీజీపీసీబీ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. జనవరి 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు కొత్త కంపెనీలకు పీసీబీ అనుమతి ఇచ్చింది. పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్యకారకాలు, పర్యావరణ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా? లేదా అని నిర్ధారించడంతోపాటు నీరు, వాయు కాలుష్యాన్ని నివారించడానికి పీసీబీ అనుమతి జారీ చేస్తుంది. జనవరి, 2024 నుండి అక్టోబర్, 2025 వరకు 2620 కంపెనీల స్థాపనలకు అంగీకరిస్తుంది. అంతేకాదు సదరు కంపెనీ భవిష్యత్‌లో సంభవించే కాలుష్యకారకాల అంచనా, వాటి ప్రభావం ఆధారంగా కార్యకలాపాలను ప్రారంభించడానికి అనుమతులు జారీచేస్తుంది. 3521 కంపెనీలకు కాన్సెంట్ ఫర్ ఆపరేషన్స్(సీఎఫ్ఓ) జారీచేసింది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం నీటి కాలుష్య కారకాల పరిశ్రమలు 2193, వాయు కాలుష్య కారకాల పరిశ్రమలు 3164 ఉన్నాయని పీసీబీ గుర్తించింది. ఈ పరిశ్రమల పనితీరును పీసీబీ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నారు.




జనవరి 2024 నుండి అక్టోబర్ 2025 వరకు పరిశ్రమల నుండి మొత్తం 7966 మురుగునీటి/ప్రమాదకర వ్యర్థాల నమూనాలు, 3807 గాలి కాలుష్య కారకాల నమూనాలను సేకరించారు. నమూనాలను లాబోరేటరీ పంపించడంతోపాటు రిపోర్టు వచ్చిన తర్వాత సంబంధిత కంపెనీలపై చర్యలు తీసుకునే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.

### 305 కంపెనీలలో ఆపరేషన్లు నిలిపివేత

జనవరి 2024 నుండి అక్టోబర్ 2025 వరకు రాష్ట్రంలో 305 కంపెనీలకు మూసివేయాలని, ఉత్పత్తిని నిలిపివేయాలని పీసీబీ ఉత్తర్వులు జారీచేసింది. కాలుష్య నియంత్రణలో భాగంగా 2069 పరిశ్రమలకు సంబంధించిన కాలుష్య కారకాలను అధికారులు సమీక్షించారు. వీటిలో 1234 పరిశ్రమలకు నోటీసులు జారీచేశారు. అయితే పీసీబీ నిబంధనలు పాటిస్తున్నారని నిర్ధారించుకున్న తర్వాత 697 పరిశ్రమలకు మూసివేత రద్దు ఉత్తర్వులు జారీ చేసినట్టు అధికారులు చేశారు. పరిశ్రమల నుంచి వెలువడే ఉద్గారాలు, కాలుష్య కారకాలను గుర్తించడానికి 24/7 ఆన్ లైన్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసింది. 501 అత్యంత కాలుష్య కారక పరిశ్రమల నుండి ఉద్గారాలు, కాలుష్య కారకాలను ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టమ్‌ల ద్వారా ట్రాక్ చేస్తున్నారు. జనవరి 2024 నుండి అక్టోబర్ 2025 వరకు ఉద్గారాలు, కాలుష్య కారకాల నిబంధనలను అధిగమించినందుకు టాస్క్‌ఫోర్స్ కమిటీ మొత్తం 108 పరిశ్రమలను సమీక్షించి నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశముందని, వెంటనే నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (ఈఓడీపీ) కింద కంప్యూటరైజ్డ్ తనిఖీల కేటాయింపు కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఒక 'టూల్'ను అభివృద్ధి చేసింది. ఈ తనిఖీల అమలు డిసెంబర్ 2015 నుంచి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా యాదృచ్ఛిక ప్రాతిపదికన అధికారులకు తనిఖీ కోసం రెడ్ పరిశ్రమల కేటాయింపు జరుగుతుంది. జనవరి, 2024 నుండి అక్టోబర్, 2025 వరకు టాస్క్ ఫోర్స్ కమిటీ 1664 పరిశ్రమలను తనిఖీ చేసింది. 324 పరిశ్రమలను సమీక్షించడంతోపాటు తగు చర్యలు తీసుకున్నట్టు అధికారులు చెబుతున్నారు. వేగవంతమైన ఫిర్యాదుల పరిష్కారం కోసం టీజీపీసీబీ టోల్-ఫ్రీ నంబర్ 10741, ఆన్‌లైన్ ఫిర్యాదు యాప్ 'జనవాణి%-%కలుష్య నివారిణి'ని ఏర్పాటు చేసింది. పారిశ్రామిక ప్రాంతాలలో రాత్రి పెట్రోలింగ్ కూడా నిర్వహిస్తున్నారు. బల్క్ డ్రగ్, రసాయన పరిశ్రమల నుండి వచ్చే ప్రధాన నీటి కాలుష్యాన్ని జీరో లిక్విడ్ డిశ్చార్జ్ వ్యవస్థలను కఠినంగా అమలు చేయడం ద్వారా సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు పరిశ్రమలలో శుద్ధి చేయబడిన మురుగునీటి పునర్వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్టు చెబుతున్నారు. దీంతోపాటు సురక్షిత వ్యర్థాల నిర్వహణకు 5 కామన్ ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, 26 ఈ-వేస్ట్ రీసైక్లింగ్ ప్లాంట్లు, 4 కన్స్ట్రక్షన్, డెమోలిషన్ (సీఅండ్ డీ) వేస్ట్ ఫెసిలిటీలు, 12 బయో-మెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు.

# నెహ్రూ జూలాజికల్ పార్కుకి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్

**- మంత్రి సురేఖ చేతుల సర్టిఫికేషన్ అందజేత**

**- జూ అధికారులు, సిబ్బందిని అభినందంచిన మంత్రి**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:**
హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కుకి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ లభించింది. అయితే, ఈ సర్టిఫికేషన్ ను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ చేతుల మీదుగా నెహ్రూ జులాజికల్ క్యూరేటర్ వసంతకు మంగళవారం తెలంగాణ సచివాలయంలో అందజేశారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ వరుసగా ఆరు సంవత్సరాలు ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ పొందిన దేశంలోనే మొట్టమొదటి జూ అని మంత్రికి జూ ముఖ్య అధికారి వసంత తెలిపారు. ఐఎస్ఓ 9001 సర్టిఫికేట్ నాణ్యతా నిర్వహణ ప్రమాణాలను నిర్ధారిస్తుందని చెప్పారు. వీటిలో జూస్ స్థిరమైన సేవా నాణ్యత, సమర్థవంతమైన, పారదర్శక అంతర్గత ప్రక్రియలు, జంతు సంరక్షణ, పెంపకంలో అనుసరించే ప్రామాణిక విధానాలు, టికెటింగ్ మరియు సందర్శకుల సేవలు, అత్యవసర ప్రతిస్పందన మరియు సిబ్బంది శిక్షణ మరియు నైపుణ్యాభివృద్ధి ఇక్కడ ఉన్నాయని వివరించారు. ఏ జూకైనా ఐఎస్ఓ 14001 సర్టిఫికేషన్లు పొందడం ఒక పెద్ద విజయం అని చెప్పుకొచ్చారు. ఇది జూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన పర్యావరణ నిర్వహణ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని సూచిస్తుందన్నారు. ఐఎస్ఓ 14001: హైదరాబాద్ జూ అందుకున్న పర్యావరణ నిర్వహణ వ్యవస్థ వ్యర్థాల ఉత్పత్తిని పర్యవేక్షించడం, తగ్గించడం, శక్తి, నీటి వినియోగం, కార్బన్ పాదముద్ర, నివాస నిర్వహణ, కాలుష్య నియంత్రణ, బాధ్యతాయుతమైన వనరుల వినియోగం మరియు పరిరక్షణ, పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించడంలో జంతుప్రదర్శనశాలల నిరంతర ప్రయత్నాలను సూచిస్తుందన్నారు. ఇంకా, జూ నిర్వహణకు జూ 5-స్టార్ రేటింగ్‌ను కూడా పొందిందని, ఇది జూ పొందగలిగే అత్యున్నత గుర్తింపులలో ఒకటి అన్నారు. 5 స్టార్ రేటింగ్ సర్టిఫికేట్ జూ జంతు సంరక్షణ, సంక్షేమం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ పద్ధతులను అనుసరిస్తుందన్నారు. దాంతోపాటు, సుసంపన్నమైన, జాతులకు తగిన ఎన్‌క్లోజర్‌లను అందిస్తుందన్నారు. పోషకాహారం, పశువైద్య సంరక్షణ మరియు పారిశుధ్యం యొక్క అధిక ప్రమాణాలను నిర్ధారిస్తుందన్నారు. ఈ ధృవపత్రాలు హైదరాబాద్ జూను దేశంలోని ఇతర జూలకు ఒక బెంచ్‌మార్క్ సంస్థగా, జంతు సంక్షేమం, పరిరక్షణ మరియు నిర్వహణలో అగ్రగామిగా, ప్రజా ప్రతిష్ట మరియు విశ్వసనీయతను పెంచడానికి, సందర్శకులు, దాతలు మరియు ప్రభుత్వ సంస్థలలో తుప్పు పట్టడానికి, సీఎస్ఆర్ మద్దతుకు అవకాశాలు, అంతర్జాతీయ సహకారాలు మరియు పరిరక్షణ ప్రాజెక్టులు మొదలైన వాటికి నిలయంగా నిలబెడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ 1963 అక్టోబర్ 6న ప్రారంభించబడి, వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. ఇది భారతదేశంలోని అతిపెద్ద జూలలో ఒకటి, ప్రపంచవ్యాప్తంగా 30 లక్షలకు పైగా సందర్శకులను ఆకర్షిస్తుందని మంత్రికి వివరించారు.

### మహిళలు ఇల్లునే కాదు అడవిని కూడా సమర్థవంతంగా సంరక్షిస్తారు
### రాష్ట్ర మంత్రి సురేఖ కీలక ప్రకటన

ఇంటికి దీపం ఇల్లాలు అనే మాటను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మంగళవారం అటవీ అధికారుల సమావేశంలో ప్రత్యేకంగా గుర్తు చేశారు. సాధారణంగా మహిళలు ఇంటిని సమర్థవంతంగా సంరక్షిస్తారని తెలిపారు. అయితే, రాష్ట్రంలో ప్రస్తుతం అటవీ సంబంధిత వ్యవహారాలు కూడా మహిళలే సంరక్షిస్తున్నారని గుర్తు చేశారు. తాను అటవీ మంత్రిగా... డాక్టర్ సువర్ణ.. అటవీ దళాలకు హెడ్ గా... డాక్టర్ సువర్ణ సేవలు అందిస్తున్నారని తెలిపారు. దాంతోపాటు, నెహ్రూ జువాలాజికల్ పార్కు క్యూరేటర్ వసంత సారథ్యంలో ఆ పార్కుకి ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేషన్ లభించిన నేపథ్యంలో మంత్రి సురేఖ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళలు చాలా ఓపికగా... ప్రతి వ్యవహారాన్ని చక్కబెడతారని వివరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, చీఫ్ వైల్డ్ వార్డెన్ ఏలుసింగ్ మేరు, డైరెక్టర్ సునీల్, క్యూరేటర్ వసంత తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బెంగాల్‌ను టచ్ చేస్తే అగ్నిగుండమే

**- బీహార్ ప్రయోగాలు మా వద్ద పనిచేయవు**

**- సర్ ప్రక్రియపై కేంద్రానికి మమత హెచ్చరికలు**

**కోల్‌కతా,నవంబర్25( వెలుతురు):**
బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ఫలితంగానే ఎన్డీయే విజయం సాధించిందని, బీజేపీ 'గేమ్'ను అర్థం చేసుకోవడంలో విపక్షాలు విఫలమయ్యాయని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమత బెనర్జీ అన్నారు. ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు వ్యతిరేకంగా బనగావ్ లో మంగళవారంనాడు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బెంగాల్‌లో బీజేపీ గేమ్‌లు చెల్లవని అన్నారు. 'బిహార్‌లో ఎన్నికలు జరిగాయి. పాపం..అక్కడి ప్రతిపక్ష నాయకులు బీజేపీ గేమ్‌ను గ్రహించలేకపోయారు. కానీ మాకు వాళ్ల గేమ్‌లు ఏమిటో బాగా తెలుసు. వాళ్ల ఆటలు



బెంగాల్‌లో ఎంతమాత్రం సాగవు. బెంగాల్‌ను టచ్ చేయాలని చూస్తే మేము యావద్దేశాన్ని కుదిపేస్తాం' అని సీఎం తీవ్ర స్వరంతో అన్నారు. ఎస్ఐఆర్ పక్రియతో బంగ్లాదేశీ హిందువులకు సమస్యలు సృష్టించాలని అనుకుంటున్నారని, ఎస్ఐఆర్ కారణంగా 35 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. డూప్లికేట్ ఓటర్లను సృష్టించేందుకు కృత్రిమ మేధస్సును వాడుతున్నారని, ఇది బీజేపీ ప్లాన్ అని ఆరోపించారు. ఎస్ఐఆర్ పక్రియను ఇంత హడావిడిగా చేపట్టడాన్ని మమతా బెనర్జీ తప్పుపట్టారు. హడావిడి వ్యవహారంతో ఓటర్ల జాబితా నుంచి ప్రజలను తప్పించాలని చూస్తే బీజేపీని విడిచిపెట్టేది లేదని అన్నారు. ఇప్పటి ఓటర్ల జాబితాతోనే 2024లో ప్రధాని ఓట్లు సంపాదించారని, ఇప్పుడు అదే ఓటర్లను తప్పిస్తే.. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా తప్పించాలని అన్నారు. తాను ఇక్కడ ఉన్నంత వరకూ ప్రజలను ఓటర్ల జాబితా నుంచి ఎవరూ తప్పించలేరని స్పష్టం చేశారు. దేశంలో చొరబాటుదార్ల ప్రవేశంపై మమతా బెనర్జీ మాట్లాడుతూ, ఈ విషయంపై తనను ప్రశ్నించాల్సిన పనే లేదని, కేంద్ర ఏజెన్సీలే సరిహద్దులను నిర్వహిస్తున్నాయని అన్నారు. రైల్లు, విమానాలు, సరిహద్దుల భద్రత సెంట్రల్ ఏజెన్సీలే చూసుకుంటాయని, పాస్‌పోర్టులు, కస్టమ్స్, ఎక్సైజ్ జాగ్రత్తలు తీసుకునేది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు.

# భారతదేశ శ్రామిక శక్తికి సాధికారత: సమగ్ర కార్మిక కోడ్ సంస్కరణలపై ట్రేడ్ యూనియన్ దృక్పథం- గిరీష్ ఆర్య



దేశంలో కష్టపడి పనిచేసే శ్రామిక శక్తికి గౌరవం లభించినప్పుడు, వారికి రక్షణ- భద్రతా భావంతో కూడిన సాధికారత ఉన్నప్పుడు మాత్రమే 'వికసిత్ భారత్' ఆకాంక్ష సాధ్యమౌతుంది. కార్మికులు – పరిశ్రమల మధ్య విశ్వాసం, న్యాయం, పరస్పర గౌరవం అనే పునాదిపై సుస్థిర ఆర్థిక పురోగతి, వేగవంతమైన అభివృద్ధి ఆధారపడి ఉంటాయి.

ఎన్నో సంవత్సరాలుగా ఉన్న కార్మిక వ్యవస్థల పరిమితులను, అస్థిరతలను విస్మరించలేం. అధికారిక గణాంకాల ప్రకారం చాలా కాలంగా ఉత్పాదక రంగంలో ఉపాధి అనేది అంచనాలకు అనుగుణంగా లేదు. ఇది భారత ఉత్పత్తి, పారిశ్రామిక సామర్థ్యానికి అడ్డంకిగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో కాలం చెల్లిన కార్మిక చట్టాల సంక్లిష్టతలు, అసమానతల సమస్యను పరిష్కరించేందుకు సమగ్ర నిర్మాణాత్మక సంస్కరణలు అవసరం. ఇది నేడు ఒక అవసరంగా మారింది.

ఒక బాధ్యతాయుతమైన కార్మిక సంస్థగా మేం.. కొత్త కార్మిక కోడ్‌లను కార్మికుల ప్రయోజనాలను బలోపేతం చేయటం, అవకాశాలను విస్తరించటం, సురక్షిత గౌరవప్రదమైన పని వాతావరణాన్ని కల్పించే ఒక దార్శనిక ముందడుగా భావిస్తున్నాం. పరిశ్రమ, ప్రభుత్వం, కార్మికుల మధ్య త్రైపాక్షిక సంప్రదింపులకు ఉన్న కీలక పాత్రను భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) గుర్తిస్తోంది. కార్మికులతో పాటు పరిశ్రమ కూడా దేశ పురోగతిలో ప్రధాన భాగస్వామి, కీలక భాగమని మేం విశ్వసిస్తున్నాం. 2015 నుంచి కార్మిక చట్టాలపై జరుగుతున్న త్రైపాక్షిక చర్చల్లో అన్ని కేంద్ర కార్మిక సంస్థలు, పారిశ్రామిక సంస్థలు పాల్గొన్నాయి. 'పారిశ్రామిక కుటుంబం' అనే భావనను బీఎంఎస్ సమర్థిస్తోంది. పరిశ్రమ, కార్మికులు పరస్పరం ఆధారపడటం, పరస్పర ప్రయోజనాలు కలిగి ఉంటారని బీఎంఎస్ గుర్తిస్తోంది. పారిశ్రామిక సంస్థలు ఈ చర్చలలో చురుకుగా పాల్గొన్నాయి. కార్మిక కోడ్‌లను విజయవంతంగా అమలు చేయటం వల్ల యజమానులు, ఉద్యోగులు ఇద్దరిపైనా కీలకంగా సమాన ప్రభావం ఉంటుంది.

ఈ కోడ్‌లలోని నిబంధనలలో ఎక్కువ భాగం కార్మికుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ రక్షణ కల్పిస్తాయి. ఇవి ఉత్పాదకతను పెంచటం, ఉద్యోగ కల్పనను వేగవంతం చేయటం, సామాజిక భద్రతా కవరేజీని విస్తరించడానికి హామీ ఇస్తున్నాయి. ఇతర ట్రేడ్ యూనియన్ల ద్వారా జరుగుతున్న కొన్ని సమ్మెలు, నిరసనలు ప్రధానంగా రాజకీయ ప్రేరేపితమైనవని మేం నమ్ముతున్నాం.

ప్రభుత్వ సంస్కరణాత్మక చర్యలను మేం అభినందిస్తున్నప్పటికీ.. మాకు కొన్ని నిర్దిష్ట ఆందోళనలు, నిర్మాణాత్మక సూచనలు కూడా ఉన్నాయి. కార్మిక విధానాన్ని నిరంతరం మెరుగుపరిచేందుకు వీటిని పరిష్కరించే విషయంలో మరిన్ని సంప్రదింపులను కొనసాగించటాన్ని మేం స్వాగతిస్తున్నాం.

'ఆత్మనిర్భర్ భారత్', 'భారత్‌లో తయారీ' లక్ష్యాలను సాధించేందుకు పరిశ్రమ, కార్మికులు, ప్రభుత్వం మధ్య సన్నిహిత సహకారం అవసరం. మేం ఈ సంస్కరణలను స్వాగతిస్తున్నాం. ఇవి భారతదేశ ఆర్థిక వృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి, కార్మికుల సంక్షేమంపై సానుకూల, శాశ్వత ప్రభావాన్ని చూపుతాయని మేం విశ్వసిస్తున్నాం.

పరివర్తనాత్మక పురోగతిని సాధించే లక్ష్యంతో చాలా కాలం నుంచి ఉన్న ఇరవై తొమ్మిది కేంద్ర కార్మిక చట్టాలను సమగ్రమైన ఈ నాలుగు క్రమబద్ధమైన కోడ్‌లుగా తీసుకొచ్చారు:

1. వేతనాల కోడ్ - 2019
2. సామాజిక భద్రత కోడ్ - 2020
3. వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ - 2020
4. పారిశ్రామిక సంబంధాల కోడ్ - 2020

ఈ ఏకీకరణ భారత చరిత్రలో అత్యంత ముఖ్యమైన కార్మిక సంస్కరణగా నిలుస్తుంది. ఈ చారిత్రాత్మక మార్పు అనేది కాలం చెల్లిన, వలసవాద కాలం నాటి చట్టాల నుంచి నిష్క్రమించే గర్వించదగిన క్షణంతో పాటు ఆధునిక, ముందు చూపు గల చట్టాలను స్వీకరించే ఘట్టాన్ని తెలియజేస్తోంది. ఈ సంస్కరణలను ప్రభుత్వం నిర్ణయాత్మకంగా అమలు చేయడం ఎంతో ప్రశంసనీయం. ఈ మార్పును తీసుకొచ్చిన నాయకత్వానికి దేశం కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ఈ కోడ్‌లను దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకురావడంతో భారత శ్రామిక శక్తికి సంబంధించిన ఒక కొత్త స్వర్ణయుగం ప్రారంభమైంది.

ఈ కోడ్‌లను అమలు చేయటం వల్ల ప్రతి కార్మికుడికి భద్రత, గౌరవం, న్యాయం సులభంగా అందుబాటులో ఉంటాయి. ఈ ప్రాథమిక అంశాలు జాతీయ అభివృద్ధిని మరింతగా బలోపేతం చేస్తాయి. ఈ సంస్కరణ 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి మరింత ఊతమిస్తుంది. కష్టపడి పనిచేసే శ్రామిక శక్తిపై ఆధారపడే దేశాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. కార్మికుల ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించిన శ్రామిక సంస్కరణలు అధిక ఉత్పాదకతను పెంచటం, పెట్టుబడులను ఆకర్షించటం, సమ్మిళిత వృద్ధి- అభివృద్ధిని పెంపొందిస్తాయని ప్రపంచవ్యాప్తంగా దేశాల అనుభవాలు తెలియజేస్తున్నాయి.

నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వేగంగా రూపాంతరం చెందుతున్నందున అభివృద్ధి సాధించటంతో పాటు పురోగమించే విషయంలో భారత్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉంది. సమకాలీన కార్మిక కోడ్‌లను ప్రవేశపెట్టిన సందర్భం కూడా మార్కెట్ అవసరాలకు సమయానుకూలంగా ఉంది. కార్మికుల హక్కులకు రక్షణ ఉండే ఆర్థిక వృద్ధి ఉంటుందనే విశ్వాసాన్ని ఈ సంస్కరణలు పెంపొందిస్తాయి. వీటికి ఉన్న స్పష్టత, సరళత పెట్టుబడులను ప్రేరేపిస్తుంది.. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది.. ప్రతి కార్మికుడి గౌరవాన్ని నిలబెడుతుంది.

అసంఘటితం నుంచి సంఘటితం వరకు:

సమ్మిళిత సంస్కరణల ద్వారా సామాజిక న్యాయం

కొత్త కార్మిక కోడ్‌లను వేగంగా అమలు చేయటం అనేది భారత్‌లోని యువ శ్రామిక శక్తి ఆకాంక్షలు, మారుతున్న కార్మిక మార్కెట్‌కు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను తెలియజేస్తోంది. దేశంలోని శ్రామిక జనాభాలో ఒక పెద్ద భాగం దేశ నిర్మాణానికి సహకరిస్తోంది. నిర్మాణ రంగ కార్మికులు, గిగ్ వర్కర్లు, వీధి వ్యాపారులు, అంతరాష్ట్ర వలస కార్మికులు.. ఇలా అందరూ ఇప్పుడు చట్టపరమైన రక్షణలు, సామాజిక భద్రత కిందకు వచ్చారు. ఈ సంస్కరణలు అందరికీ గౌరవం అనే రాజ్యాంగ లక్ష్యాన్ని సాకారం చేస్తాయి.

కొత్త కోడ్‌లు అభ్యుదయకరమైనవి, సమ్మిళితమైనవి. ఇవి సంఘటిత రంగం అనే సరిహద్దులను దాటి ప్రతి కార్మికుడికి సాధికారత కల్పించే విధంగా ప్రయోజనాలను అందిస్తున్నాయి. ఇవి కేవలం పెద్ద కంపెనీలకే పరిమితం కాలేదు. న్యాయమైన వేతనాలు, సకాలంలో చెల్లింపులు, పింఛన్లు- బీమా వంటి సామాజిక భద్రతా నిబంధనలను ఒక ఏకీకృత వ్యవస్థ కిందకు తీసుకురావటం ద్వారా ఈ కోడ్‌లు దేశ పురోగతిలో అందరూ సమాన భాగస్వామ్యం వహించేలా చూసుకుంటాయి. ప్రతి కార్మికుడి గౌరవాన్ని కాపాడటం అనేది ప్రాథమికమైన విషయం. అప్పుడే జాతీయ వృద్ధి ప్రయోజనాలు న్యాయంగా, సార్వత్రికంగా అందుతాయి.

కార్మిక కోడ్‌లలో కార్మికుల కేంద్రీకృత నిబంధనలు:

ఈ కొత్త కోడ్‌లకు ఉన్న పరివర్తనాత్మక సామర్థ్యం ఏంటంటే.. ఇవి భారతీయ కార్మిక చట్టాలను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా ఉండేలా చూసుకుంటాయి.

వేతనాల కోడ్ – 2019:

ఈ కోడ్ కనీస వేతనాన్ని సార్వత్రిక హక్కుగా పరిగణిస్తోంది. దీనివల్ల ప్రతి కార్మికుడికి పనిచేసే రంగంతో సంబంధం లేకుండా నిర్ణయించిన కనీస వేతనం సమయానికి అందుతుంది.

ఇది ఒక జాతీయ కనీస వేతనాన్ని (ఫ్లోర్ వేజ్) ప్రవేశపెట్టింది. ఏ కార్మికుడికి కూడా నిర్ణీత స్థాయి కంటే తక్కువ వేతనం అందకుండా ఇది చూసుకుంటుంది. తద్వారా గౌరవప్రదమైన జీవన ప్రమాణాన్ని ఇది అందిస్తుంది.

కేవలం 10 శాతం షెడ్యూల్డ్ కార్మికులకు మాత్రమే వర్తించే విధంగా ఇంతకుముందు ఉన్న ఫ్యాక్టరీల చట్టం- 1948 పరిధిని ఇది విస్తరిస్తోంది. ఈ పాత చట్టం వల్ల గతంలో చాలా మంది కార్మికులకు కనీస వేతనం పొందే చట్టపరమైన హక్కు లేదు.

ఇది 'సమాన పనికి సమాన వేతనాన్ని' తప్పనిసరి చేసింది. ముఖ్యంగా మహిళా కార్మికులకు సమాన వేతనం, లింగ సమానత్వం, గౌరవాన్ని పెంపొందించడంలో ఇది ఒక ప్రధాన ముందడుగు.

ఇది ఓవర్‌టైమ్ పనికి రెట్టింపు వేతనాలనే హామీ ఇస్తోంది. అదనపు పనికి న్యాయమైన పరిహారం ఉండే విధంగా ఇది చూసుకుంటుంది.

సామాజిక భద్రత కోడ్ – 2020

ఈ కోడ్ సమ్మిళితత్వంలో ఒక ప్రధాన పురోగతి. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులను (ఆన్‌లైన్ డెలివరీ లేదా యాప్–ఆధారిత ట్యాక్సీ డ్రైవర్లు వంటి వారు) మొదటిసారిగా చట్టబద్ధంగా సామాజిక భద్రత పరిధిలోకి ఇది తీసుకొచ్చింది. సిబ్బంది కోసం ఉద్దేశించిన ప్రత్యేక సామాజిక భద్రతా నిధికి కంపెనీలు (అగ్రిగేటర్లు) విరాళం ఇవ్వాలని ఇది నిర్దేశిస్తుంది. డిజిటల్ ప్రపంచంలో పనిచేస్తున్న యువత భవిష్యత్తును భద్రపరిచే ఒక వివేకవంతమైన ముందడుగు ఇది. పని విషయంలో మారుతున్న స్వభావాన్ని గుర్తించిన ఈ కోడ్.. సాంకేతికతతో నడిచే ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఉద్యోగం పొందిన వారికి అవసరమైన రక్షణ, మద్దతు ఉండేవిధంగా చూసుకుంటుంది.

దీనితో పాటు ఈ కోడ్ 400 మిలియన్ల మందికి పైగా కార్మికులకు సామాజిక భద్రతా హామీతో పాటు అసంఘటిత రంగంలో ఉన్న వారి కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని నిర్దేశిస్తోంది. ఇది ఆరోగ్య ప్రయోజనాలు, పింఛన్లు, అత్యవసర సహాయం అందేలా చూసుకుంటుంది.

వత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ – 2020:

పని ప్రదేశంలో భద్రత, ఆరోగ్యం కోసం గట్టి ప్రమాణాలను ఈ కోడ్ నిర్దేశించింది. ప్రతి కార్మికుడికి, ముఖ్యంగా ప్రమాదకర రంగాలలో ఉన్నవారికి సమగ్ర ఆరోగ్య రక్షణలు అందే విధంగా ఇది హామీ ఇస్తోంది. 40 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సున్న కార్మికులు ఉచిత వార్షిక ఆరోగ్య పరీక్షలకు అర్హులవుతారు. ఇది వృత్తిపరమైన ఆరోగ్యం విషయంలో కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది.

వలస కార్మికుల విషయంలో ఇంటికి తిరిగి వెళ్లేందుకు ప్రయాణ భత్యం, ప్రయోజనాల పోర్టబిలిటీతో ప్రత్యేక నిబంధనలను ఈ కోడ్ తీసుకొచ్చింది. ఇది 'ఒక దేశం, ఒక రేషన్ కార్డు' కార్యక్రమం మాదిరిగానే ఉంటుంది. దీని ద్వారా వారి హక్కులు, అర్హతలు దేశంలో ఎక్కడైనా అందుబాటులో ఉంటాయి. ఫలితంగా దారిద్ర్యం, అభద్రత తొలగిపోతాయి.

వీటితో పాటు మహిళలు అన్ని వేళలా పనిచేసుకునేందుకు ఈ కోడ్ హామీ ఇస్తోంది. పని ప్రదేశంలో భద్రతతో పాటు ఇంటి నుంచి పని ప్రదేశానికి, తిరిగి ఇంటికి సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని ఇది కల్పిస్తుంది. ఇది ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందిస్తుంది. వారి సాధికారతకు కొత్త మార్గాలను సృష్టిస్తుంది.

*పారిశ్రామిక సంబంధాల కోడ్ - 2020:*

ఈ కోడ్ పరిశ్రమలో ఉద్యోగ సంబంధాలను వ్యవస్థీకృతం చేసేలా నియామక పత్రాలను చేయడాన్ని యజమానులకు తప్పనిసరి చేస్తుంది. ఒప్పంద కార్మికులకు నిర్ణీత వ్యవధి ఉద్యోగం, ఒక సంవత్సరం పనిచేసిన తర్వాతే గ్రాట్యుటీకి అర్హత వంటి ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టింది. ఇది ఉద్యోగ భద్రత, ప్రయోజనాలను పెంచుతుంది.

వీటితో పాటు ఒక క్రమబద్ధీకరించిన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఈ కోడ్ ఏర్పాటుచేస్తుంది. దీని ద్వారా సహాయక, సామరస్యపూర్వక పని వాతావరణం పెంపొందుతుంది. నిబంధనలను సరళీకృతం చేయడం, పారిశ్రామిక శాంతిని ప్రోత్సహించడం ద్వారా ఇది పెద్ద ఎత్తున ఉపాధిని కల్పించే మార్గాన్ని సుగమం చేస్తుంది. ఈ నిబంధనలన్నీ కలిసి అంతర్జాతీయ ప్రమాణాలకు సమానమైన సామాజిక న్యాయాన్ని భారతీయ శ్రామికులు పొందేలా చూసుకుంటాయి.

కార్మిక కేంద్రీకృత అభివృద్ధి దిశగా బంగారు భవిష్యత్తుకు నాంది

ఈ నాలుగు కార్మిక కోడ్‌ల అమలు వల్ల దేశంలోని శ్రామిక శక్తి కోసం ఒక దృఢమైన, చట్టపరమైన పరిపాలనా ఫ్రేమ్‌వర్క్ ఏర్పడుతుంది. నిబంధనలను క్రమబద్ధీకరించడం ద్వారా ఈ కోడ్‌లు వ్యాపార సౌలభ్యం, కార్మికులందరి జీవన నాణ్యతను బాగా పెంచుతాయి. ఇవి కార్మికులకు, దేశానికి మధ్య ఉన్న సంబంధాన్ని బలోపేతం చేస్తాయి. అసంఘటిత రంగంలో ఉన్న వారిని 'అభివృద్ధి చెందిన భారత్‌కు' కీలక స్తంభాలుగా మార్చేందుకు సాధికారతనిస్తాయి.

ఈ సంస్కరణల ద్వారా పెరిగిన సానుకూల వాతావరణం కూడా భారత్ సరైన దిశలో పురోగమిస్తోందన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ కోడ్‌లు పూర్తి సామర్థ్యాన్ని సాధించడం వల్ల లక్షలాది మంది కార్మికులకు గొప్ప శ్రేయస్సు అందుతుంది.. నూతన ఆశావాదానికి దారి తీస్తుంది. ఈ కొత్త కార్మిక చట్టాల కాలంలో ప్రతి భారతీయ కార్మికుడి హక్కులకు రక్షణ ఉంటుంది. సామాజిక న్యాయం కోసం భారత గణతంత్రం ఇచ్చిన హామీలు నెరవేరుతాయి. ఈ చారిత్రాత్మక చర్యల ద్వారా కార్మికుల సంక్షేమం, అందరి సమాన అభివృద్ధి సాధించే విషయంలో ప్రపంచ నాయకుడిగా ఉండే 'విశ్వ గురువు'గా ఉండాలనే ఆకాంక్షకు భారత్ మరింత చేరువ అవుతుంది.

కొత్త కార్మిక కోడ్‌ల రూపకల్పనతో భారత్ ఒక చారిత్రాత్మక ముందడుగు వేసింది. కానీ దీని నిజమైన ప్రభావం అమలు దిశగా వేగంగా సమర్థవంతమైన నియమాలను రూపొందించడంపై ఆధారపడి ఉంటుంది. అయితే కేవలం కోడ్‌లు మాత్రమే సరిపోవు. లబ్ధిదారులకు ఉద్దేశించిన ప్రయోజనాలు ఆలస్యం లేకుండా వారికి అందటం ముఖ్యం. ఈ కోడ్‌లకు మద్దతు ఇచ్చేవారు లేదా వ్యతిరేకించేవారు ఎవరైనా సరే.. భాగస్వాములంతా ఒక దగ్గరకు వచ్చి ఈ ప్రయోజనాలను తక్షణమే అందించటానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాం. సహకార భావంతో సకాలంలో అమలు చేయటం ద్వారా మాత్రమే ఈ సంస్కరణల స్ఫూర్తిని సాకారం చేయొచ్చు.. ప్రతి కార్మికుడికి సాధికారత కల్పించి సమ్మిళిత వృద్ధి, సామాజిక న్యాయం అనే భారత్ లక్ష్యానికి దగ్గరగా దేశాన్ని తీసుకెళ్లచ్చు.

కొత్త కార్మిక కోడ్‌లను తీసుకువచ్చినందుకు ప్రభుత్వాన్ని భారతీయ మజ్దూర్ సంఘ్ అభినందిస్తోంది. భాగస్వాములందరితో క్రియాశీల సంప్రదింపులు నిర్వహించి ఆలస్యం లేకుండా ప్రతి లబ్ధిదారుడు అర్హత మేరకు ప్రయోజనాలను పొందే విధంగా చూసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

రచయిత: అఖిల భారత కార్యదర్శి,
భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్)

## పని ఒత్తిడితో బిఎల్‌వోల మృతి

- సుప్రీంను ఆశ్రయించిన పలు రాష్ట్రాలు
- నివేదిక కోరిన కేంద్ర ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ,నవంబర్25( వెలుతురు):**

తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే అధిక పనిభారం, ఒత్తిడి కారణంగా బూత్ లెవెల్ అధికారులు పలువురు మరణించినట్టు ఆరోపణలు వస్తుండటంపై భారత ఎన్నికల సంఘం దృష్టి సారించింది. దీనిపై వివరాలు కోరుతూ 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్య ఎన్నికల అధికారుల నుండి మంగళవారంనాడు నివేదికలను కోరింది. బీఎల్‌ఓలు పని ఒత్తిడి కారణంగా మరణిస్తున్నారని, ఎస్ఐఆర్‌ను నిలిపివేయాలని పలు రాష్ట్రాలు ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ తాజా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ విధుల్లో ఉన్న కొందరు బీఎల్‌ఓలు తీవ్రమైన పనిభారం, ఒత్తడిని ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. మూడు వారాల్లో 16 మంది బీఎల్‌ఓలు మరణించినట్టు కథనాలు రావడం కూడా రాజకీయ వినవాదానికి దారితీసింది. కేంద్ర ఎన్నికల సంఘం హడావిడి ప్రక్రియపై పలు పార్టీలు విమర్శలు గుప్పించాయి. పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, రాజస్థాన్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో ఈ మరణాలు నమోదైనట్టు కథనాలు వచ్చాయి. బీఎల్‌ఓల మరమాణాలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇవి ఎస్ఐఆర్ సంస్కరణలు కావని, బలవంతంగా రుద్దుతున్న నిరంకుశత్వమని రాహుల్ విమర్శించారు. ఈ ప్రక్రియతో ఇంకా ఎన్ని ప్రాణాలు కోల్పోవాలి? ఎన్ని మృతదేహాలు చూడాలని మమతాబెనర్జీ ప్రశ్నించారు. బీఎల్‌ఏలకు సరైన వనరులు కల్పించకుండా హడావిడిగా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించడమే ఈ మరణాలకు కారణమని అన్నారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్‌లోని బనగావ్‌లో మమతాబెనర్జీ మంగళవారంనాడు భారీ ర్యాలీ నిర్వహించారు.

## పోషకాహార లోపంపై పోరాటంలో పౌల్ట్రీ పరిశ్రమ మనకు అత్యంత శక్తివంతమైన ఆయుధం

- పౌల్ట్రీ రంగాన్ని ఉపాధి కల్పించే వనరుగా చూస్తున్నాము
- పౌల్ట్రీ రంగం కేవలం వ్యాపారంగా కాకుండా దేశ ఆరోగ్యానికి ఒక మూలస్తంభంగా మార్చడానికి ప్రయత్నం చేస్తాం
- 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో - 2025 లో పశు సంవర్థక మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 25:**

పౌల్ట్రీ రంగాన్ని ఉపాధి కల్పించే వనరుగా చూస్తున్నామని పశుసంవర్థక మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ నోవాటల్ జరిగిన 17వ పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో %-% 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ ఎక్స్‌పో కార్యక్రమంలో సుమారు 50 దేశాల నుండి 500 పైగా ప్రతినిధులు పాల్గొని 3 రోజులపాటు పౌల్ట్రీ రంగం అభివృద్ధి పై ఈ ఎక్స్‌పో ప్రధాన చర్చ చేయనున్నారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారి పై తీసిన ప్రత్యేక వీడియో ను పౌల్ట్రీ ఇండియా ప్రతినిధులు విడుదల చేసారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ17వ "పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పో – 2025"ను ప్రారంభించడానికి ఈ రోజు ఇక్కడకు రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు.గత నాలుగు దశాబ్దాలుగా తెలంగాణ పౌల్ట్రీ రంగం ఎంతో క్రమబద్ధమైన మార్పును సంతరించుకుందని చెప్పడానికి నేను గర్వపడుతున్నానన్నారు. నేడు ఇది శాస్త్రీయంగా అభివృద్ధి చెందిన పరిశ్రమగా మారి, మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడుతోందని పేర్కొన్నారు.ప్రస్తుతం పౌల్ట్రీ పరిశ్రమ మన రాష్ట్ర GDPకి సుమారు రూ. 22,938 కోట్లు సమకూరుస్తోందని,మన దేశంలో గుడ్ల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం 3వ స్థానం మరియు బ్రాయిలర్ కోళ్ల ఉత్పత్తిలో 5వ స్థానంలో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసారు.మన రాష్ట్రంలో ప్రతిరోజూ 5.07 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయని పేదరికం మరియు పోషకాహార లోపంపై పోరాటంలో ఈ పరిశ్రమ మనకు అత్యంత శక్తివంతమైన ఆయుధంగా ఉపయోగాడుతుందన్నారు.ప్రజల్లో ప్రోటీన్ వినియోగాన్ని పెంచడానికి మేము చేస్తున్న ప్రయత్నాలు సఫలమవుతున్నాయని పేర్కొన్నారు.జాతీయ సగటు గుడ్ల వినయోగం 81 ఉంటే,తెలంగాణలో తలసరి గుడ్ల వినియోగం 120 గా ఉందని,అలాగే జాతీయ సగటు చికెన్ వినియోగం 5.2 కిలోలు ఉంటే, తెలంగాణ లో చికెన్ వినియోగం 10.8 కిలోలుగా ఉందని తెలియచేసారు.ఉత్పత్తి ఎంత ముఖ్యమో, రక్షణ కూడా అంతే ముఖ్యమని పౌల్ట్రీ వ్యాధులను నివారించడానికి మరియు నియంత్రించడానికి పశుసంవర్ధక శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందన్నారు.క్షేత్రస్థాయిలో సిబ్బందికి శిక్షణ ఇచ్చి, రాష్ట్రవ్యాప్తంగా 1,300 రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశామని,ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా (బర్డ్ ఫ్లూ) వంటి అంటువ్యాధులు రాకుండా ఈ బృందాలు పర్యవేక్షిస్తున్నాయన్నారు.గ్రామీణ పేద కుటుంబాలకు పెరటి కోళ్ళ పెంపకం ఒక ముఖ్యమైన ఆదాయ వనరు అని మా ప్రభుత్వం గుర్తించి రాజశ్రీ, గ్రామప్రియ, వనరాజ మరియు రెయిన్‌బో రూస్టర్ వంటి మెరుగైన రకాలను పెంచడాన్ని మేము ప్రోత్సహిస్తున్నామని, అంతేకాకుండా భారత ప్రభుత్వ పథకాలైన నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ మరియు %=ఖవ్% సహకారంతో, పోషకాహార భద్రత మరియు అదనపు ఆదాయం కల్పించేందుకు లబ్ధిదారులకు ఈ కోళ్లను తక్కువ ఖర్చుతో అందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ రంగాన్ని భారీ ఉపాధి కల్పించే వనరుగా చూస్తున్నామని,ఈ రంగాన్ని కేవలం వ్యాపారంగా మాత్రమే కాకుండా, మన దేశ ఆరోగ్యానికి ఒక మూలస్తంభంగా మార్చడానికి చూస్తున్నామని ఈ రంగంలో ఉన్న వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయస్, వివిధ దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు

# చెక్ డ్యామ్ కూల్చివేత ఇసుక మాఫియా పనే

**గుంపుల వద్ద డ్యామ్‌ను పరిశీలించిన హరీష్ రావు**



**పెద్దపల్లి,నవంబర్25( వెలుతురు):**
కెసిఆర్ హయాంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి మల్లన్న సాగర్ ఎవరు కట్టారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల వద్ద పేల్చిన చెక్ డ్యామ్‌ను పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, దాసరి మనోహర్ రెడ్డి, రసమయి బాలకిషన్, నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్‌ను కూల్చివేసింది కాంగ్రెస్ నేతలేనన్నారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, చెక్ డ్యామ్‌ల పేల్చివేత నిత్య చర్యగా మారిందన్నారు. గతంలో పెద్దపల్లి భోజన్న పేట వద్ద హుస్సేన్ మియావాగుపై కూడా చెక్ డ్యామ్ పేల్చివేశారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యామ్ కూడా కులలేదని.. పేల్చారని ఇక్కడి రైతులే చెప్తున్నారన్నారు. ఇసుక మాఫియానే కూల్చివేసిందని, కాంగ్రెస్ పాలనలో వేల కొద్ది లారీల్లో ఇసుక తరలిస్తున్నారన్నారు. రాత్రికి రాత్రి చెక్ డ్యామ్ పేల్చేశారని.. భోజన్నపేటలో హుస్సేన్ మియావాగుపై చెక్ డ్యామ్ పేల్చివేస్తుంటే రైతులే పట్టుకున్నారన్నారు. అప్పుడు రైతులే కేసులు పెట్టారని.. పోలీసులు ఇప్పటివరకు దోషులను పట్టుకోలేదని ఆరోపించారు. తాజాగా మరో చెక్ డ్యామ్ పేల్చారని.. అప్పుడే పోలీసులు దోషులను శిక్షిస్తే.. ఈ రోజు గుంపుల చెక్ డ్యామ్‌కు ఈ పరిస్థితి రాకుండేదన్నారు. ఈరోజు వరకు పోలీసులు వాళ్లను పట్టుకోలేదని.. మూడు రోజులు అయిన ఇక్కడి పేల్చివేత దోషులను పోలీసులు పట్టుకోలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లను కాపాడుతుందని.. ఆనాడు గుండాలను అరెస్ట్ చేస్తే ఈ రోజు ఇక్కడి చెక్ డ్యామ్ పేల్చకపోయేవాళ్లని.. హైదరాబాద్‌లో ఇండ్లు, ఇక్కడ చెరువులు, చెక్ డ్యామ్‌లు కూలగొడుతున్నారన్నారు. కేసీఆర్ కట్టుడు.. కాంగ్రెసోళ్ల కూలగొట్టుడని.. మానేరు నది మీద చెక్ డ్యామ్‌లు కట్టి సస్యశ్యామలం చేశామన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ కట్టిందని.. చర్యలు తీసుకోవాలంటే పొంగులేటిపై తీసుకోవాలన్నారు. రాఘవ కంపెనీని బ్లాక్ చేయాలన్నారు. పొంగులేటి నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 6 లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని ఉత్తమ్ కుమార్ చెప్పిండని.. ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని.. రెండేళ్లు అయిన కాళేశ్వరం రిపేర్ చేయడం లేదని.. కాళేశ్వరం కింద ఉన్న కాలువలు తవ్వడం లేదన్నారు. కాలువలు తవ్వితే కేసీఆర్‌కు పేరు వస్తుందని రైతును గోసపెడుతున్నారన్నారు. కాళేశ్వరం కూలిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని.. మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తీసుకుపోతున్న నీళ్లు కాళేశ్వరంవికావా అంటూ ప్రశ్నించారు. ఈ బ్లాస్టింగ్స్ చూస్తే కాళేశ్వరం కూడా పేల్చారని అనుమానం వస్తుందన్నారు. పెద్దపల్లిలో జిలిటెన్ స్టిక్స్‌తో కాంగ్రెస్ నాయకులు రెడ్ హ్యాండెడ్‌గా దొరికారని.. ఇసుక మాఫియాతో రూ.24 కోట్లు రికవరీ చేయాలన్నారు. ఎండాకాలం లోపే చెక్ డ్యామ్ నిర్మించాలని.. ఇసుక మాఫియాలో మంత్రుల వాటా ఉందని.. రాత్రిపూట పెద్దశబ్దం వినపడిందని అని మత్స్యకారులు చెప్తున్నారన్నారు. లక్ష క్యూసెక్కుల వరద వస్తే కూడా ఈ చెక్ డ్యామ్ చెక్కు చెదరలేదన్నారు. కూలితే రాత్రే ఎందుకు కూలింది? కూలలేదు కూల్చారు అంటూ ఆరోపించారు. కాంగ్రెస్‌కు రైతుల కన్నా ఇసుక మాఫియా ముఖ్యమన్నారు. టెర్రరిస్టులు కూడా ఇలాంటి పనులు చేయరని, టెర్రరిస్టులకు మించిపోయారని.. ఇసుక మాఫియా దోషులను శిక్షించకుంటే రాష్ట్రంలో మరిన్ని చెక్ డ్యామ్‌లు పేలుస్తారన్నారు. కేసీఆర్‌పై కోపంతో రాష్ట్ర రైతుల నోట్లో మట్టికొడుతున్నారని.. కాళేశ్వరం కూలిందని రేవంత్‌రెడ్డి అంటున్నాడని.. కాళేశ్వరంలో భాగంగా కట్టిన మల్లన్న సాగర్ నుంచి రూ.8వేల కోట్లతో హైదరాబాద్‌కు పైపులైన్ వేస్తా అంటున్నాడన్న హరీశ్‌రావు.. మల్లన్న సాగర్ ఎవరు కట్టారు నీ తాత కట్టిండా..? కేసీఆర్ కాదా? అంటూ ప్రశ్నించారు. ఇసుక మాఫియాపై ఉన్నత స్థాయి విచారణ జరగాల్సిందేనన్నారు. నిందితులు ఎవరైనా వారి నుంచి రూ.24కోట్లు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి హామీ

**- మంత్రి నారా లోకేశ్‌తో గుడిసె ఆదికృష్ణమ్మ భేటీ**



**కర్నూలు,నవంబర్25( వెలుతురు):**
ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి గుడిసె ఆదికృష్ణమ్మ తెలిపారు. మంగళగిరిలో నారా లోకేష్ ను కలిసి ఆదోనిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించామని ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆదోని జిల్లాగా ఏర్పాటుకు పునరాలోచన చేయలన్నారు. జిల్లాగా ఏర్పడే అన్ని అర్హతలు ఆదోని కి ఉందన్నారు. చాలా సంవత్సరాల నుండి ప్రజల్లో ఉన్న డిమాండ్‌ను గౌరవించాలని కోరామన్నారు. 44 గ్రామాలు కలిగి ఒకే మండలంగా ఉందని ఆదోనిని 3 మండలాలుగా విభజన చేయాలని కోరామన్నారు. పరిపాలన సులభతరం కావడానికి, ప్రజలకు సేవలు త్వరగా అందడానికి ఆదోని ప్రాంతాన్ని 3 మండలాలుగా విభజించాలని విన్నవించగా సానుకూలంగా స్పందించారన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి కొరకు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరామన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పనకు పరిశ్రమలు నెలకొల్పాలని ఆదోని పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు, స్టార్టప్ సపోర్ట్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు స్థాపించాలని కోరామన్నారు. ఆరోగ్యం , విద్యా రంగాల బలోపేతం ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునికీకరించడం, కొత్త కోర్సులు అందుబాటులో ఉండేలా కాలేజీలు ఏర్పరచాలని మంత్రి లోకేష్ కు అభ్యర్థించామన్నారు. ఆదోని స్థితిగతులపై తనతో పూర్తి సమాచారం ఉందని అక్కడ ప్రజలకు మేలు కలిగేలా చర్యలు తీసు కుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

# భారతీయులు 500 ఏళ్ల కల నెరవేరింది

**- అయోధ్య కోసం ఎందరో త్యాగాలు ..బలిదానాలు**

**- వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరుతుంది**


**- ధ్వజారోహణ్ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్**



**అయోధ్య,నవంబర్25( వెలుతురు):**
అయోధ్య రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలు ఈరోజు సంతోషంగా ఉంటాయని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. అయోధ్యలో బాలరాముడి ఆలయ శిఖరంపై ప్రధానమంత్రి మోదీతో కలిసి కాషాయ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, ఈరోజు ఎంతో శుభదినమని, ఈ క్షణాల కోసం, రామాలయ నిర్మాణం కోసం ఎందరో త్యాగాలు చేశారని, వారి ఆత్మలకు నేటితో శాంతి చేకూరిందని అన్నారు. 'మహంత్ రాజచంద్ర దాస్ మహరాజ్, దాల్మియా, అశోక్ సింఘాల్ సహా అనేక మంది సాధువులు, విద్యార్థులు, అన్నిరంగాలకు చెందిన ప్రజలు ప్రాణత్యాగాలు చేశారు. ఆలయ నిర్మాణం కోసం వారు కన్న కలలు నేటికి ఫలించాయి' అని మోహన్ భాగవత్ అన్నారు. ఈరోజుతో ఆలయ శాస్త్రీయ పక్రియ పూర్తయిందని, ధ్వజారోహణ నిర్వహించుకున్నామని పేర్కొన్నారు. రామాలయ నిర్మాణం కోసం 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం కాషాయ జెండా, భగవధ్వజం, ధర్మధ్వజం ఈరోజు ఆలయ శిఖరంపై ఆవిష్కృతమైందని మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు తమ సత్వగుణాన్ని 500 ఏళ్లుగా చాటుకుంటూ వచ్చారని, ఎట్టకేలకు రామ్‌లల్లా మందిర నిర్మాణం జరిగి బాలరాముడు మన కళ్లముందు ఉన్నారని అన్నారు. సత్యం, ధర్మానికి రామాలయం ప్రతీక అని పేర్కొన్నారు. మన పూర్వీకులు మనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు చెప్పుకునే రోజు ఇదని అన్నారు. ఈదేశంలో పుట్టిన వారంతా మన పెద్దసోదరులని, ఎన్నో అంచనాలతో ప్రపంచం మనవైపు చూస్తోందని, వాటిని సాకారం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ నిర్మాణం కోసం ఎంతో మంది ఆశతో ఎదురుచూశారని.. వారి సంకల్పం నేటితో నెరవేరిందని చెప్పుకొచ్చారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును వ్యాపింపజేసిన రామరాజ్య 'ధ్వజం' ఇప్పుడు శిఖరంపై కూర్చుందని తెలిపారు. ధ్వజం అనేది ఒక చిహ్నం అని చెప్పారు. 500 సంవత్సరాల కల ఇన్నాళ్లకు నెరవేరిందని తెలిపారు.ఇక ధ్వజారోహణ కార్యక్రమానికి ముందు ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రత్యేక పూజలు చేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, గవర్నర్ ఆనందిబెన్ పటేల్ హాజరయ్యారు.రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. 'ధ్వజ్ ఆరోహణ్' కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా లంబకోణ త్రిభుజాకారంలో సూర్యుని చిహ్నాన్ని కలిగి ఉంది. శాశ్వత శక్తి, దైవిక తేజస్సు, ధర్మం, జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడితో సంబంధం ఉన్న అన్ని లక్షణాలు ఈ జెండాలో కనిపిస్తాయి. 'ఓం' చిహ్నంతో చెక్కబడిన జెండాను ఆలయ 'శిఖర్' పైన ఉంచారు.

# తిరుమల పరకామణ ఇచోరీ కేసు

**- సిఐడి విచారణకు హాజరైన భూమన**



**తిరుపతి,నవంబర్25( వెలుతురు):**
తిరుమల పరకామణి చోరీ కేసులో వైకాపా నేత, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండళవారం విచారణకు హాజరయ్యారు. విచారణకు రావాలని సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేయడంతో మంగళవారం సాయంత్రం తిరుపతి పద్మావతి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సీఐడీ తాత్కాలిక కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. తిరుమల శ్రీవారి పరకామణిలో 920 అమెరికన్ డాలర్లను చోరీ చేస్తూ పట్టుబడిన పరకామణి ఉద్యోగి రవిపై 2023 ఏప్రిల్ 7న కేసు నమోదైంది. అప్పట్లో తితిదే ఏవీఎస్‌వోగా పనిచేసిన సతీశ్ కుమార్ ఫిర్యాదు మేరకు తిరుమల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈకేసులో భాగంగానే భూమనను సీఐడీ అధికారులు విచారించారు.

# సర్పంచ్ ఎన్నికల్లో బిసిలకు మోసం

**- ఎక్కడా సరైన విధంగా అమలు చేయని రిజర్వేషన్లు**

**- మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ తీవ్ర విమర్శలు**



**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):**
సర్పంచ్ ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గం ఒక్కటే అభివృద్ధి కాదు.. పాలమూరు రంగారెడ్డి ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు. పాలమూరు బిడ్డవే కదా ఏమైందని నిలదీశారు. ఒక్క నియోజకవర్గం అభివృద్ధి చెందితే అభివృద్ధి కాదు కదా అని అన్నారు. రాజ్యాధికారం ఎక్కడకు పోయిందని అడిగారు. కేంద్రంలో బీసీలకు ఒక్క మంత్రిత్వ శాఖ లేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికి ఓటు వేస్తే మరింత మోసమే జరుగుతుందని అన్నారు. ఏ పార్టీలో గెలిచినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచాడని ప్రచారం చేసుకుంటారు కావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చినచీర కట్టుకొని ఓట్లు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నా ఎన్నికల సంఘం ఏం చేస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజలకోసమే అయితే రెండు సంవత్సరాల నుంచి ఎందుకు చీరలు ఇవ్వలేదని నిలదీశారు. ప్రభుత్వం ఇచ్చిన చీర కట్టుకొని ఓటు వేయండని బహిరంగంగా ముఖ్యమంత్రి అంటున్నా ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందన్నారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఉంది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల వైఖరి ఉందని విమర్శించారు.రెండేళ్ల నుంచి ఎక్కడకు పోయారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు ఎక్కడకు పోయాయని నిలదీశారు. అవ్వ తాతకు ఇస్తానని చెప్పిన పెన్షన్ ఎక్కడకు పోయిందని అడిగారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగులకు బీసీ రిజర్వేషన్ల పై మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఎన్నో రకాల మోసాలను ఈ కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేసిందని విమర్శించారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెంలో ఒక్క బీసీ సర్పంచ్ లేడు అని.. మహబూబ్‌నగర్‌లో చాలా గ్రామాల్లో బీసీ సర్పంచ్‌లు లేరు, వార్డు మెంబర్లు లేరని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లకు 2011 జనాభా లెక్కల ప్రకారం వార్డు మెంబర్లకు ఇస్తారని.. సర్పంచ్‌లకు మాత్రం అది ఇవ్వరని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై ఎక్కడ నియమ నిబంధనలు పాటించడం లేదని తెలిపారు.ఙబీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్టనిలువుగా ముంచిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ను తుంగలో తొక్కిందని విమర్శించారు. విద్యార్థుల్లారా మీ భవిష్యత్తు కోసం మా బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని అన్నారు. అసెంబ్లీలో విద్య, ఉద్యోగాలు, రాజకీయ పదవుల గురించి బిల్లు పాస్ చేశారు కానీ ఇప్పుడు విద్య, ఉద్యోగాలు ఎక్కడకు పోయాయి. ఆ బిల్లును ఎందుకు రాష్ట్రపతికి పంపలేదని ప్రశ్నించారు. అనేక హామీలను ఇచ్చి ఒక్కటి కూడా అమలు చేయలేదని అన్నారు. బీసీలకు మంత్రి పదవులు కూడా ఇవ్వలేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్తామని పీసీసీ అధ్యక్షుడు అన్నారని.. ఆ మాట ఎక్కడికి పోయిందని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నోట కూడా అబద్దాలు చెప్పించారని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉన్నది బీఆర్ఎస్ పార్టీనే అని ఆయన స్పష్టం చేశారు. రెండు సంవత్సరాల క్రితం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటి? ఇప్పుడు ఉన్న ఆర్థిక పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బీఫామ్ లేని ఎన్నికలు ఇవి అని.. అలాంటిది పార్టీ నుంచి గెలిపిస్తామని అనడం ఏంటని అన్నారు.బీజేపీ, కాంగ్రెస్ రెండూ ఒక్కటే అని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రూ.3వేల కోట్లు వెనక్కిపోతాయని కిషన్ రెడ్డి అనగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు వెళ్తున్నాడని తెలిపారు. రూ.3వేల కోట్లకు చూసుకుంటే బీసీలు నిలువునా మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో 2014కు ముందు ఏముంది.. ఇప్పుడు ఏముంది ఆలోచన చేయాలని ప్రజలకు సూచించారు. ఏ ఎన్నిక వచ్చిన ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఇప్పటికీ మోసపోయి గోసపడుతున్నామని తెలిపారు. ఈ రాష్ట్రానికి కేసీఆర్ మాత్రమే శ్రీరామ రక్ష అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతారని అన్నారు.

# కార్పొరేట్ కంపెనీల లబ్దికోసం యత్నం

**- సహజ సంపదను దోచిపెడుతున్న ప్రభుత్వాలు**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య**



**కాకినాడ,నవంబర్25( వెలుతురు):**
కార్పొరేట్ కంపెనీల లాభాల కోసమే కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు పని చేస్తున్నాయని వారికి సహజ సంపదను దోచిపెడుతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం హోం శాఖతో చర్చలు జరుపుకొనేందుకు అవకాశం ఇవ్వాలని కోరిన మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపడం తగదన్నారు. అలాగే తెలంగాణ వలే రాష్ట్రంలో కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. సిపిఐ కాకినాడ జిల్లా మహాసభలు సందర్భంగా జరగనున్న మహాసభలకు హాజరయ్యేందుకు ఆయన వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఈశ్వరయ్య విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు కొమ్ముకాస్తూ అడవులు, గనులు ఇతర సంపదను కార్పొరేట్లకు అప్పగిస్తుందని చెప్పారు. మావోయిస్టులను బలవంతంగా తీసుకుపోయి కాల్చి చంపారన్నారు. లొంగిపోతామనే సమాచారాన్ని అందించారని వారు మరలా తిరిగి విడుదలైతే కార్పొరేట్లకు వ్యతిరేకంగా పనిచేస్తారని ఉద్దేశంతో మావోయిస్టులను దారుణంగా హతమార్చారన్నారు. ఇవంతా ఫేక్ ఎన్ కౌంటర్లని చెప్పారు. అటవీ సంపదను రక్షిస్తున్న1600 మంది గిరిజన బిడ్డలను పొట్టన పెట్టుకున్నారన్నారు. మిగిలిన మావోయిస్టులను చర్చలకు ఆహ్వానించి ఈ సమస్యను పరిష్కరించుకోవాలని ఈశ్వరయ్య సూచించారు. కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను మోడీ ప్రభుత్వం రద్దుచేసి వారిపై మోయలేని పని భారాన్ని మోపిందన్నారు. అలాగే ప్రైవేట్ పరం కాకుండా విశాఖ స్టీల్ ఎ÷–లాంట్కు గనులు కేటాయించి దాన్ని కాపాడుకోవాలని సీఎం చంద్రబాబుకి సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా స్టీల్ ఎ÷–లాంట్కు గనులు కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. విశాఖలో పారిశ్రామిక సదస్సు నిర్వహించి రాష్ట్రానికి 20 లక్షల కోట్లు వస్తున్నాయని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంతకు ముందు అతని హయాంలో 20 లక్షలు కోట్లు తర్వాత జగన్ హయంలో 20 లక్షలు కోట్లు, ఇప్పుడు 20 లక్షలు కోట్లు కలిపి 60 లక్షల కోట్లు ఎక్కడ వచ్చాయో చెప్పాలని ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. కడప స్టీల్ ఎ÷–లాంట్, రామాయపట్నం పోర్టు, దొనకొండ పారిశ్రామిక వాడ కాకినాడ సెజ్ ఏమయ్యాయి? వాటి పరిస్థితిలేమిటో బహిర్గతం చేయాలన్నారు. ఎందరో త్యాగధనుల త్యాగాలతో నిర్మించుకున్న స్టీల్ ఎ÷–లాంట్ను కాపాడాలని సూచించారు. ఈనెల 26వ తేదీన ఖమ్మంలో సిపిఐ వందేళ్ళ వార్షిక వేడుకలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఆ రోజు లక్ష మందితో జన సేవాదళ్ కవాతు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, జగన్, పవన్ మోడీకి భజన చేస్తున్నారే తప్పా ఇచ్చిన హామీల అమలు కోసం నిలదీయడం లేదన్నారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వాలకు సిపిఐ ప్రత్యామ్నాయ విధానంగా మారుతుందని అందుకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి యువతలో చైతన్యం పెంపొందించి అన్ని సామాజిక వర్గాలను కలుపుకుపోతామని ఈశ్వరయ్య చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తాటిపాక మధు, సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె. బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, నగర కార్యదర్శి పప్పు ఆదినారాయణ, బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్

**- ప్రభుత్వ వైఫల్యాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలి**

**- ప్రతి విద్యార్థి దీనిని తిప్పి కొట్టేలా సాగాలి**

**- విద్యార్థి విభాగం నాయకులతో కెటిఆర్**

**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలపై విద్యార్థి లోకం ఉద్యమించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తన నివాసంలో విద్యార్థి విభాగం నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశంచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ విద్యా రంగానికి స్వర్ణయుగం తీసుకువచ్చారని, గురుకుల విద్యా సంస్థలు, రెసిడెన్షియల్ కాలేజీల ఏర్పాటుతో లక్షల మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని గుర్తు చేశారు. గత పదేళ్లలో విద్యా రంగంలో అద్భుతమైన ప్రగతి జరిగితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను పూర్తిగా నీరుగారుస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. 'గత పదేళ్లలో ఏమీ జరగలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం గోబెల్స్ ప్రచారానికి తెరతీసింది. వారి అబద్దాలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాల్సిన బాధ్యత విద్యార్థులపైనే ఉందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో వచ్చే నెల నుంచి పోరాటాన్ని ఉధృతం చేయనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. వేలాది మంది విద్యార్థులను సమీకరించి, ప్రతి నియోజకవర్గ కేంద్రంలోనూ భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గురుకులాల్లో కల్తీ ఆహారం మొదలుకొని, విద్యార్థుల ఆత్మహత్యల వరకు అనేక విషాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో విద్యార్థి విభాగం చేపట్టిన 'గురుకుల బాట'తో ప్రభుత్వంలో కొంత చలనం వచ్చినప్పటికీ, అది కేవలం కాంగ్రెస్ నాయకుల నటనగానే మిగిలిపోయిందన్నారు. గురుకులాల దుస్థితిపై మరోసారి




ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థికి సోషల్ మీడియా ఖాతా ఉండాలని, సమకాలీన రాజకీయాలపై యువత గట్టిగా స్పందించాలని కేటీఆర్ సూచించారు.

'విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ఎండగట్టాలి. ప్రతి అంశంపై సోషల్ మీడియా వేదికగా విద్యార్థి గొంతుక బలంగా వినిపించాలి' అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 42 శాతం బీసీ రిజర్వేషన్లు కేవలం స్థానిక సంస్థలకే కాదని, విద్యా, ఉద్యోగ అవకాశాల్లోనూ రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ, ఈ అంశంపై యువతను జాగృతం చేయాలన్నారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేదాకా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు. తెలంగాణ చరిత్రలో దీక్షా దివస్ నవంబర్ 29 ఒక గొప్ప మహా ఘట్టంగా నిలిచిపోతుందని కేటీఆర్ అన్నారు. డిసెంబర్ 9న దీక్షా దివస్ జరుపుకుంటున్న ఆ రోజే కేసీఆర్ దీక్ష ఫలితంగా తెలంగాణ సాధ్యమైందని అన్నారు. విద్యార్థులు విద్యార్థి అమరవీరుల త్యాగఫలం తెలంగాణ ఉద్యమంలో చాలా గొప్పదన్నారు. దీక్షా దివస్‌ను ఘనంగా అన్ని యూనివర్సిటీలు అన్నీ కాలేజీల్లో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆనాడు తెలంగాణ కోసం చేసిన త్యాగాలను కేసీఆర్ పాత్రను వివరించాల్సిన అవసరం ఉందని, యువకులకు ఉద్యమ కాలంలో జరిగిన త్యాగాల గురించి తెలియజేయవలసిన అవసరం ఉంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై మనకున్న ప్రేమ ఇతరులకు ఉండదని, రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనదేనని కేటీఆర్ ఉద్ఘాటించారు. ఉద్యమాల నుంచే నిజమైన నాయకులు పుడతారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాటం చేసేవారినే ప్రజలు నాయకులుగా కోరుకుంటారు. కాంగ్రెస్ అరాచకాలపై పోరాడి, ప్రతి విద్యార్థి ఒక యోధుడిగా ఎదగాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## జిహెచ్ఎంసి సమావేశంలో గందరగోళం

**- వందేమాతరం గీతానికి అవమానం**

**- సీట్లలోంచి లేవని..ఎంఐఎం సభ్యులు**

**- బిజెపి అభ్యంతరంతో తీవ్ర వాదోపవాదాలు**

**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో మంగళవారం తీవ్ర గందర గోళం నెలకొంది. వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాల ఆలాపన సమయంలో మజ్లిస్ కార్పొరేటర్లు కుర్చీలో నుంచి లేవలేదు. దీంతో బీజేపీ కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వందేమాతర గీతం పాడితేనే దేశంలో ఉండాలంటూ వారు బిగ్గరగా నినాదాలు చేశారు. దాంతో బీజేపీకి వ్యతిరేకంగా ఎంఐఎం కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. ఇరు పార్టీల కార్పొరేటర్లు.. ఈ సమావేశంలో టేబుల్స్ ఎక్కి హంగామా చేశారు. దాంతో మార్షల్స్ రంగంలోకి దిగి.. వారిని బయటకు తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు. సభ సజావుగా జరిగేలా సహకరించాలంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఈ రెండు పార్టీల కార్పొరేటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ రోజు జరుగుతున్న జీహెచ్ఎంసీ పాలక మండలి తుది సమావేశం. మరో రెండున్నర నెలల్లో ప్రస్తుత పాలక వర్గం గడువు ముగియనుంది. ఈ సమావేశంలో 95 ప్రశ్నలు, 45 అజెండ అంశాలపై చర్చించాల్సి ఉంది. ఈ తుది సమావేశానికి జీహెచ్ఎంసీ కార్పొరేటర్లతోపాటు సిటీలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందై రభస మొదలైంది. పారిశ్రామిక వాడల భూములను అమ్మేలా రూపొందించిన పాలసీని రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయానికి నిరసన తెలుపుతూ ర్యాలీగా వెళ్లారు. రూ.5 లక్షల కోట్ల విలువైన 9,292 ఎకరాల భూములను అమ్మేస్తూ.. రేవంత్ రెడ్డి సర్కార్ దేశంలోనే అతిపెద్ద స్కామ్‌కు తెరలేపిందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ఇండస్ట్రియల్ కారిడార్ భూములను అమ్ముతున్న పాలసీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

**మంచిర్యాల,నవంబర్25( వెలుతురు):**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాతమంచిర్యాలలో గల టీ కన్వెన్షన్ హాల్ ఎదురుగా ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన కుంబాల రాజేష్ (32) అనే వ్యక్తి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం వారు తెలిపిన వివరాల ప్రకారం.. రాజేష్ తన భార్య మౌనిక కూతురు అద్విక, కుమారుడు మణివర్షిత్ లతో కలిసి ద్విచక్రవాహనం పై లక్షేటిపేటలో జరిగిన ఓ వివాహానికి హాజరై తిరిగి వస్తున్న క్రమంలో పాత మంచిర్యాలకు రాగానే ఎదురుగా వస్తున్న గుడిపేటకు చెందిన దుర్గం సంతోష్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంతో బలంగా ఢీ కొట్టినట్లు తెలిపారు.ఈ ప్రమాదంలో తీవ్రగాయలపాలైన రాజేష్, తన కూతురు అద్వికలను మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకి తరలించి చికిత్స అందించారు. వైద్యుల సూచనమేరకు మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స ను అందించినట్లు పేర్కొన్నారు. కాగా చికిత్స పొందుతూ మంగళవారం రాజేశ్ ఉదయం మృతి చెందినట్లు వివరించారు.

## మహిళలను అర్థికంగా బలోపేతమే లక్ష్యం

**- పెగడపల్లిలో వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిన మంత్రి**

**జగిత్యాల,నవంబర్25( వెలుతురు):**
మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని మహిళా సంఘ సభ్యులకు రూ.2కోట్ల 19 లక్షల 95 వేల 800 వడ్డీ లేని రుణాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు గాను వారికి ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ ఎ÷-లాంట్లను ప్రభుత్వం కేటాయిస్తోందన్నారు. దీనికి తోడు వ్యాపారాలు చేసుకునేందుకు రుణాలు కూడా అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూధన్ గౌడ్, డీఆర్డీవో రఘువరన్, ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, తహసీల్దార్ ఆనంద కుమార్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఆరఐ శ్రీనివాస్, ఏపీఎంలు రవివర్మ, రమాదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, సీసీలు స్వామి, తిరుపతి, శశికుమార్, మండల సమాఖ్య సభ్యులు కవిత, రూపకళ తదితరులున్నారు.

## మంగళగిరి ఎయిమ్స్‌కు చెవిరెడ్డి తరలింపు

**విజయవాడ,నవంబర్25( వెలుతురు):**
మద్యం కుంభకోణం కేసులో ఏ38గా ఉన్న వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని జైలు అధికారులు చికిత్స కోసం ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్యం బాగాలేదని చెప్పడంతో ముందుగా ఆయనను విజయవాడ ఆస్పత్రికి తరలించారు. అయితే రెండు రోజులుగా తన కాళ్లు వాపు వస్తున్నాయని, వెరికోస్ వీయిన్స్ ఉందని జైలు అధికారులతో చెవిరెడ్డి చెప్పారు. వాస్కులర్ సర్జన్‌కు చూపించాలని కోరడంతో సాధారణ పరీక్షల నిమిత్తం ఆయన్ను నిన్న విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. వైద్య పరీక్షల అనంతరం.. మంగళగిరిలోని ఎయిమ్స్‌కు రిఫర్ చేస్తూ సూపరింటెండెంట్ ఎయిమ్స్‌కు లేఖ రాశారు. ఎయిమ్స్ నుంచి అధికారిక అనుమతి రావడంతో ఇవాళ ఉదయం విజయవాడ జైలు నుంచి చెవిరెడ్డిని ఎయిమ్స్‌కు తరలించారు. అక్కడ పరీక్షల అనంతరం తదుపరి నిర్ణయం తీసుకునే వీలుంది.

## ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు

**- రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**




**అమరావతి,నవంబర్25( వెలుతురు):**
లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం కృషి మొదలు పెట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా కార్పోరేషన్ ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు సిఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ-లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు సూచించారు. మొత్తంగా ఐదు రంగాలను ఈ కార్పొరేషన్ అనుసంధానించనుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులను అనుసంధానిస్తూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడంపై ఈ ఏపీ-లింక్ దృష్టి పెట్టబోతోంది. రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషనుకు ఒక ఎండీతో పాటు, వివిధ అనుబంధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు సేవలిందిస్తారు. అలాగే సలహా కమిటీని, క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను అమలు చేయడానికి జిల్లా స్థాయి సెల్స్ ఏర్పాటు చేయనున్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హోల్డింగ్ కంపెనీ తరహాలో ఏపీ-లింక్ వ్యవహరించనుంది. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని, అలాగే క్షేత్ర స్థాయిలో వివిధ రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ అందించే విషయంలో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## ఈస్ట్రన్ ఇండియా టెక్ హబ్‌గా బీహార్

**- రాష్ట్ర యువతకు కోటి ఉద్యోగాల కల్పన**

**- నితీశ్ తొలి కేబినేట్‌లో కీలక నిర్ణయాలు**



**పాట్నా,నవంబర్25( వెలుతురు):**
ఈస్ట్రన్ ఇండియా టెక్ హబ్'గా బీహార్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని సిఎం నితీశ్ కుమార్ నిర్ణయించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం అనంతరం నితీశ్ కుమార్ మంత్రివర్గం మంగళవారంనాడు తొలిసారి సమావేశమైంది. నితీశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర యువతకు కోటి ఉద్యోగాలు కల్పించాలని, 'సమావేశానంతరం బిహార్ చీఫ్ సెక్రటరీ ప్రత్యయ్ అమ్రిత్ ఆ వివరాలను మీడియాకు తెలిపారు. విస్తృత ఉద్యోగావకాశాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధిపై సమావేశంలో కీలకంగా చర్చ జరిగినట్టు ఆయన చెప్పారు. డిఫెన్స్ కారిడార్, సెమీకండక్టర్ తయారీ పార్క్, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు, మెగా టెక్ సిటీ, ఫిట్‌నెస్ సిటీ ఏర్పాటుతో బీహార్‌ను ఈస్టర్న్ ఇండియా టెక్ హబ్‌గా తయారు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు సీఎస్ తెలిపారు. న్యూఏజ్ ఎకానమీ కింద రాబోయే ఐదేళ్లలో గ్లోబల్ వర్క్‌ప్లేస్‌గా బీహార్‌ను అభివృద్ధి చేయనున్నామని, ఈ లక్ష్య సాధనకు డెడికేటెడ్ కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. స్టార్టప్ డొమైన్‌లో రాష్ట్రంలోని ప్రతిభావంతులు, యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా ప్రణాళికలు రూపొందించేందుకు ఒక కమిటీని ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. ఏఐ డొమైన్‌లో కూడా బీహార్‌ను లీడింగ్ స్టేట్‌గా తీర్చిదిద్ద నున్నామని, ఇందుకు అవసరమైన ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మిషన్‌కు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సీఎస్ తెలిపారు. సోనెపూర్, సీతామర్హితో సహా 12 సిటీల్లో గ్రీన్‌ఫీల్డ్ టౌన్‌షిప్ ప్రాజెక్టులను ప్రారంభించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మూతపడిన 9 చక్కెర మిల్లులను పునరుద్ధరించాలని, 25 కొత్త మిల్లలను ఏర్పాటు చేయాలని కూడా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని చీఫ్ సెక్రటరీ వివరించారు.

## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక విషయాలు

**- బర్హాన్ వని మృతికి ప్రతీకారంలో ఉమర్**

**న్యూఢిల్లీ,నవంబర్25( వెలుతురు):**
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద నవంబర్ 10వ తేదీన కారు బాంబు దాడి జరిగిన ఘటనలో ఉమర్ ఉన్ నబీ అనే డాక్టర్ ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దర్యాప్తు అధికారులు ఇప్పటి వరకు అరెస్ట్ అయిన టెర్రరిస్టులను విచారించగా పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. 2016లో భద్రతా దళాల కాల్పుల్లో టెర్రరిస్ట్ బుర్హాన్ వని చనిపోయాడు. అతడి మరణానికి ప్రతీకారం తీర్చుకోవాలని ఉమర్ భావించినట్లు సమాచారం. అతడు ఆత్మాహుతి దాడికి పాల్పడటానికి ఇది ఫరీదాబాద్ అల్ ఫలా యూనివర్సిటీకి చెందిన టెర్రరిస్ట్ డాక్టర్ ముజమిల్ షకీల్.. ఉమర్‌కు 'ఎమిర్' అన్న బిరుదు ఇచ్చాడు. ఇక, అప్పటినుంచి ఉమర్ తనను తాను మిగిలిన టెర్రరిస్టులకు ఓ పరిపాలకుడిగా.. నాయకుడిగా.. యువరాజుగా చెప్పుకునే వాడని సమాచారం. పోలీసుల అదుపులో ఉన్న షాహీన్ సాయీద్ కూడా దర్యాప్తు అధికారులకు కీలక సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ముజమిల్ షకీల్ కూడా పోలీసుల అదుపులో ఉన్నాడు. ఉమర్‌కు తమ గ్రూపులో మంచి




గౌరవం ఉందని, అతడి అనుభవం కూడా ఎక్కువేనని ముజమిల్ చెప్పినట్లు సమాచారం. ఉమర్‌తో పోల్చుకుంటే తాను ఓ సాధారణ కూలీలాంటి వాడినని ముజమిల్ చెప్పాడట. 'ఆపరేషన్ ఎమిర్' పేరుతోటే ఆత్మాహుతి దాడికి వ్యూహ రచన జరిగినట్లు ముజమిల్ వెల్లడించినట్లు తెలుస్తోంది. ముజమిల్ చెబుతున్న దాని ప్రకారం.. ఉమర్‌కు 9 భాషలు తెలుసు. టెర్రరిస్టుల గ్రూపులో అతడే తెలివైన వాడు. చనిపోయే వరకు తను మతం కోసమే ఇదంతా చేస్తున్నట్లు భావించేవాడు.

## ఎపిలో కొత్తగా మరో మూడు జిల్లాలు

**- మార్కాపురం, మదనపల్లె, పోలవరం ఏర్పాటు**

**- కేబినేట్ సబ్ కమిటీ ప్రతిపాదనలకు సిఎం అంగీకారం**

**అమరావతి,నవంబర్25( వెలుతురు):**
ఎపిలో కొత్తగా మూడు జిల్లాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా ఈ జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లాల పునర్విభజన, డివిజన్లు, మండలాల మార్పు చేర్పులపై సచివాలయంలో కీలక సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా మూడు జిల్లాల ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముందు నుంచి చెబుతున్నట్టుగా మార్కాపురం, మదనపల్లి జిల్లాల ఏర్పాటుకు మంత్రివర్గం ఓకే చెప్పింది. అలాగే రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా



ఏర్పాటుకు అంగీకరించారు. మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై సమీక్ష నిర్వహించిన అనంతరం మార్పులు చేర్పులకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకరించారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయించారు. కర్నూలు జిల్లా పెద్ద హరివనాన్ని కొత్త మండలంగా ఏర్పాటుకు నిర్ణయం తీసుకోగా.. ఆదోని మండలాన్ని విభజించి కొత్త మండలం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి ఓకే చెప్పారు. ఇక కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

## వైకురం ఏకాదశి దర్శనాలు

**- డిసెంబర్ 30 నుంచి 8 వరకు దర్శన భాగ్యం**

**తిరుమల,నవంబర్25( వెలుతురు):**
వైకురం ఏకాదశిని పురస్కరించుకుని తిరుమలలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు వైకుంత ద్వారా దర్శనాలు కల్పించనున్నట్లు టిటిడి వెల్లడించింది. మొదటి మూడ్రోజులు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా, ఆ తర్వాత ఏడు రోజులు వైకుంతం క్యూ కాంప్లెక్స్-2 ద్వారా సర్వదర్శనాలు ఉంటాయని పేర్కొంది. ఈ క్రమంలో తొలి మూడ్రోజులు ఎస్ఈడీ, శ్రీవాణి దర్శనాలు రద్దు చేయనున్నట్లు తెలిపింది. ప్రోటోకాల్ ప్రముఖులు మినహా వీఐపీ దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, ఆర్జిత సేవలు రద్దు చేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. వైకుంత ద్వార దర్శన రోజులైన డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల జారీని నిలిపివేస్తున్నట్లు తెలిపింది. మొదటి మూడు రోజుల వైకుంత ద్వారా దర్శనాలకు నవంబర్ 27న ఉదయం 10 గంటల నుండి డిసెంబర్ 1న సాయంత్రం 5 గంటల వరకు తితిదే వెబ్‌సైట్ , తితిదే యాప్, వాట్సాప్‌లో ఏపీ గవర్నమెంట్ బాట్‌లో తితిదే ఆలయాల విభాగంలో ఎలక్ట్రానిక్ డిప్‌కు వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఎలక్ట్రానిక్ డిప్ వివరాలు వెల్లడిస్తారు.

## మదనపల్లె కిడ్నీ రాకెట్ వ్యవహారం

**- కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు**

**మదనపల్లె,నవంబర్25( వెలుతురు):**
అన్నమయ్య జిల్లా మదనపల్లె కిడ్నీ రాకెట్ వ్యవహారం కేసులో ఇద్దరు నిందితులను రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. వారిని కడప జిల్లాకు చెందిన సుమన్, కొండయ్యలుగా గుర్తించి రిమాండ్‌కు తరలించారు. కిడ్నీ మార్పిడి చేస్తున్న బెంగళూరు వైద్యుడు పార్థసారథి రెడ్డికి వీరిద్దరూ అపరేషన్ థియేటర్ అసిస్టెంట్లుగా పని చేస్తారని డీఎస్పీ మహేందర్‌రెడ్డి వెల్లడించారు. మదనపల్లెలోని గ్లోబల్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగే సమయంలో వీరు ఆస్పత్రికి వచ్చి.. పార్థసారధికి సహకరిస్తారని తెలిపారు. ఇటీవల కిడ్నీ శస్త్ర చికిత్స చేయించుకున్న యమున అనే యువతి మృతి చెందడంతో ఆస్పత్రిని మూసివేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. విశాఖకు చెందిన యమున మదనపల్లెలోని గ్లోబల్ ఆసుపత్రిలో గుట్టుగా కిడ్నీ మార్పిడి చేస్తుండగా మృతి చెందింది. మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదుతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితులు తిరుపతి నుంచి 112కు ఫిర్యాదు చేయగా తిరుపతి పోలీసులు మదనపల్లెకు చేరుకొని విచారణ చేపట్టారు. ఈ వ్యవహారానికి సంబంధించి మదనపల్లె రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విచారణ ప్రారంభించింది. ఆసుపత్రికి చెందిన పలువురిని అదుపులోకి తీసుకొని విచారించారు. అప్పటి నుంచి దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో తాజాగా ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.

# భాగ్యశ్రీతో డేటింగ్ అంతా ఉత్తిదే

## కొట్టిపడేసిన హీరో రామ్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా భాగ్యశ్రీ హీరోయిన్ జంటగా వస్తున్న మూవీ ఆంధ్రాకింగ్ తాలూకా నవంబర్ 27న రిలీజ్ కాబోతోంది. అయితే ఈ సినిమా మొదలైనప్పటి నుంచి రామ్, భాగ్య శ్రీ డేటింగ్ లో ఉన్నారంటూ ఓ రేంజ్ లో రూమర్లు వస్తున్నాయి. ఇద్దరూ ప్రైవేట్ గా కలుసుకుంటున్నారని.. విదేశాలకు టూర్లకు వెళ్తున్నారంటూ రకరకాల రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇక మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటం తో వరుస ప్రమోషన్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రామ్.. దీనిపై క్లారిటీ ఇచ్చారు. డేటింగ్ రూమర్లు అన్నీ ఫేక్ అంటూ కొట్టి పారేశాడు. భాగ్య శ్రీ తనకు మంచి ఫ్రెండ్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా కోసం నేను స్వయంగా ఓ లవ్ సాంగ్ రాశాను. అప్పటి నుంచి మా ఇద్దరి మధ్య ఏదో ఉందని అంతా అనుకుంటున్నారు. భాగ్య శ్రీపై ఇంట్రెస్ట్ లేకుండా ఇంత మంచి సాంగ్ రాయడు కదా అని అంతా అనుకుంటున్నారు. కానీ భాగ్యశ్రీని మా సినిమా కోసం తీసుకోక ముందే ఆ పాట రాశాను. సినిమాలోని హీరో, హీరోయిన్ పాత్రల మధ్య అంత మంచి బాండింగ్ ఉంటుంది కాబట్టే ఆ పాట బాగా వచ్చింది. అంతకు మించి మా మధ్య ఏమీ లేదు. భాగ్య శ్రీ మంచి యాక్టర్ అంటూ చెప్పాడు రామ్. భాగ్య శ్రీ కూడా ఇదే విషయంపై స్పందిస్తూ.. రామ్ తనకు మంచి ఫ్రెండ్ మాత్రమే అని తెలిపింది. రజనీకాంత్ అంటే నాకు చాలా ఇష్టం. చిన్నప్పటి నుంచి చెన్నైలో పెరిగాను. ఆయన సినిమాలన్నీ చూసేవాడిని. 'బాషా' సినిమా అనుభవాన్ని ఎప్పటికీ మర్చిపోలేను. ఆ సినిమాకు 100వ రోజు కూడా టికెట్స్ దొరకలేదు. చివరి నిమిషంలో రెండు టికెట్స్ దొరికాయి. దీంతో నేను మా ఫ్రెండ్ వెళ్లాం. ఆరోజు థియేటర్‌లో అభిమానులు ఆ సినిమాను సెలబ్రేట్ చేసుకోవడం చూసి ఆశ్చర్యపోయాను. అప్పటికే వాళ్లు ఆ సినిమాను ఎన్నోసార్లు చూసి ఉంటారు. డైలాగులు కూడా తెలిసిపోయి ఉంటాయి. అయినా అందరూ ఆసక్తిగా చూడడం చూసి నేను షాకయ్యానని రామ్ తెలిపాడు. ఎవరైనా సక్సెస్ కావాలంటే వారికి రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎవరికి వారు తాము చేసే పని మీద శ్రద్ధ కలిగిఉండాలి. అలాగే దానికోసమే పుట్టాం అనిపించేలా



చాలా కష్టపడాలి. నాకు ఆ రెండు లక్షణాలు ఉన్నాయి. అందుకే ఎప్పటికైనా విజయం సాధిస్తాననే నమ్మకం ఉందన్నాడు.

# వారణాసిలో "అఖండ 2" ఈవెంట్.....



**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 25 :**
బాలకృష్ణ – బోయపాటి శ్రీను కాంబినేషన్లో రూపొందించిన అఖండ 2 డిసెంబర్ 5న విడుదల కానుండడంతో యూనిట్ పాన్ ఇండియా స్థాయిలో భారీ ప్రమోషన్లు చేస్తుంది . ముంబై ,వైజాగ్, బెంగళూరు వంటి నగరాలలో ఇప్పటికే ఈవెంట్లు నిర్వహించగా త్వరలో హైదరాబాదులో కూడా గ్రాండ్ ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లుగా తెలుస్తోంది. ఇందులో నిజం ఎంత అనేదాని మేకర్స్ క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.హిందీ బెల్ట్ ను లక్ష్యంగా చేసుకొని వారణాసిలో మరో పెద్ద ఈవెంట్ ప్లాన్ చేస్తున్నారు. ఈ వేడుకకు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం ఇక సన్నివేశాలను చూపించగా ఆయన అద్భుతంగా ఉన్నాయని మెచ్చుకున్నారట. నేపథ్యంలోనే వారణాసి ఈవెంట్ కు చీఫ్ గెస్ట్ గా హాజరు కావాలని ఆయనని ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

# రాజాసాబ్ పాటకు భారీగా వ్యూస్..లైక్స్

### *మూవీపై నిర్మాతల్లో పెరిగిన విశ్వాసం*

ప్రభాస్ హీరోగా పాన్ ఇండియా సినిమా ది రాజా సాబ్ పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గత ఏడాది కల్కితో వరల్డ్‌వైడ్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న ప్రభాస్ సినిమాపై అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సంక్రాంతి రిలీజ్‌గా ఈ సినిమా సిద్ధమవుతుండటంతో హైప్ మరింత పెరిగింది. ఇదిలా ఉండగా, చిత్రబృందం నుంచి వచ్చిన తొలి పాట నవంబర్ 23 విడుదలైంది. కొంత ఆలస్యంగా వచ్చినప్పటికీ, ఆన్‌లైన్‌లో పాటకు మంచి స్పందన లభించింది. టాప్ రికార్డులను బద్దలు కొట్టకపోయినా,ఈ పాటకు వచ్చిన వ్యూస్, లైక్స్ మాత్రం ఆకట్టుకునే స్థాయిలో ఉన్నాయి. విడుదలైన తొలి 24 గంటల్లో ఈ పాటకు దాదాపు 14.92 మిలియన్ వ్యూస్, 335.4ఐ లైక్స్ వచ్చాయి. ఇది పెద్ద రికార్డ్ కాకపోయినా, ఆలస్యంగా వచ్చిన పాటకు ఇవి గుడ్ నెంబర్స్‌గా పరిగణిస్తున్నారు. ప్రభాస్ తాజాగా చేసిన సినిమాలతో పోలిస్తే, ఈ పాటలో ఆయన లుక్, స్క్రీన్ ప్రెజెన్స్ చాలా బాగుందని నెటిజన్లు పేర్కొంటున్నారు. ప్రత్యేకంగా, పాట యూట్యూబ్‌లో విడుదలైన తర్వాత కేవలం 23 నిమిషాల్లో 100ఐ లైక్స్ చేరుకోవడం పాటకు వచ్చిన వేగవంతమైన రెస్పాన్స్‌ను సూచిస్తోంది. ఇది ప్రభాస్ క్రేజ్‌కి నిదర్శనమని అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. పాట విడుదల సందర్భంగా హైదరాబాద్‌లోని విమల్ థియేటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీనింగ్‌కు భారీగా అభిమానులు హాజరై మాస్ సెలబ్రేషన్స్ చేశారు. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది. దీంతో 'ది రాజా సాబ్'పై అంచనాలు మరింతగా పెరిగాయి. త్వరలో రానున్న ట్రైలర్, మిగతా పాటలు ఎలా ఉండబోతున్నాయి, సంక్రాంతి సీజన్‌లో ఈ సినిమా ఎంతటి మాస్ స్టార్మ్ సృష్టించబోతుందో అనే ఆసక్తి పెరుగుతోంది.

# వారణాసి లెవల్లో ఎన్టీఆర్-నీల్ మూవీ ప్రమోషన్ ?

వారణాసి మూవీ టైటిల్‌ను భారీ ఈవెంట్ ద్వారా ప్రకటించిన విషయం తెలిసిందే. భారతీయ సినిమా ప్రమోషన్స్‌కు ఇది కొత్త నిర్వచనంగా మారింది. ఈ వినూత్న ప్రయత్నం దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, హాలీవుడ్ మీడియా దృష్టిని కూడా ఆకర్షించి గ్లోబల్ లెవెల్‌లో పెద్ద చర్చగా మారింది. సాధారణంగా టైటిల్స్‌ను పోస్టర్, గ్లింప్స్ లేదా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ప్రకటిస్తారు. కానీ వారణాసి యూనిట్ మాత్రం పాత్రలు, కథ, థీమ్ వివరించే క్రమంలో స్టేజ్ ఈవెంట్ ఏర్పాటు చేసి ప్రమోషన్‌లో కొత్త మైలురాయి సృష్టించింది. దీనికి మంచి రెస్పాన్స్ రావడంతో ఇప్పుడు ఇదే స్ట్రాటజీని ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందుతున్న సినిమాకి ఉపయోగించనున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ టైటిల్‌పై భారీ ఆసక్తి నెలకొనగా,



మూవీకి డ్రాగన్ అనే పేరు ఖరారు చేసినట్టు టాక్ వినిపిస్తుంది. అయితే డ్రాగన్' పేరు ఇంకా నిర్దారణ కాలేదని మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్ రవి శంకర్ స్పష్టం చేశారు. 'డ్రాగన్ కూడా ఓ ఆప్షన్ మాత్రమే. అధికారికంగా ఏ టైటిల్ ఫైనల్ కాలేదు. ఇది పూర్తిగా అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్. ప్రశాంత్ నీల్ విజన్‌లో ఎన్టీఆర్ కొత్త అవతరం చూపించ బోతున్నాడు. టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ వారణాసి మాదిరిగానే ప్రాజెక్ట్‌కి తగ్గ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తామని తెలిపారు. ఫిల్మ్ ప్రమోషన్‌లో భారీ ఈవెంట్ మోడల్ ఎన్నో ప్రయోజనాలను కలిగిస్తోంది. సినిమా థీమ్‌ను స్పష్టంగా ప్రేక్షకులకు చెప్పే అవకాశం కలుగుతుంది. ఇలా చేస్తే గ్లోబల్ ఆడియన్స్‌ను చేరుకునే అవకాశం ఉంటుంది. హాలీవుడ్ మీడియా సహా విదేశీ ప్రెస్ అటెన్షన్, తక్కువ సమయంలో భారీ బజ్ క్రియేట్ చేయగలగడం, కంటెంట్‌పై తప్పుదారులు వెళ్లకుండా క్లారిటీ ఇవ్వడం కొత్త ట్రెండ్‌ను ఆమోదించేలా చేశాయి. వారణాసి ఈవెంట్ తర్వాత భారతీయ సినీ పరిశ్రమలో 'టైటిల్ రివీల్ ఈవెంట్' అనే కొత్త ప్రమోషనల్ ట్రెండ్ ప్రారంభమైంది. అదే మోడ్‌లో ఎన్టీఆర్ -నీల్ ప్రాజెక్ట్ కూడా అడుగులు వేస్తుండటం అభిమానుల్లో భారీ అంచనాలను పెంచింది.

# ఈనెల 28న ఓటిటి లోకి "మాస్ జాతర".

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 25 :**
రవితేజ – శ్రీ లీల జంటగా నటించిన మా జాతర మూవీ ఓటిటిలోకి రానుంది.28 నుంచి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానున్నట్లు ఆ సంస్థ ట్వీట్ చేసింది. తెలుగు, తమిళ్ ,కన్నడ ,మలయాళం భాషల్లో అందు బాటులోకి రానున్నట్లు వెల్లడించింది. అక్టోబర్ 31న విడుదలై ఈ చిత్రం విజయాన్ని సాధించింది. నెట్ ఫ్లిక్స్ మాస్ జాతర సినిమా రైట్స్ ను ఫాన్సీ ధరకు సొంతం చేసుకుందని తెలుస్తోంది. ఇక మాస్ జాతర సినిమాలో రవితేజ మరోసారి తన నటనతో ఆకట్టుకున్నారు. అలాగే సీడీల కూడా తన అందంతో నటనతో మెప్పించింది. ఓటిటిలో ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.








# హరిణ్యారెడ్డితో 27న రాహుల్ పెళ్లి

### సంగీత్ వేడుకల్లో క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ రాక



స్టార్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనకి కాబోయే భార్య హరిణ్యా రెడ్డికు ఇచ్చిన స్పెషల్ గిఫ్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారింది. నవంబర్ 27న జరగనున్న వారి వివాహం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. సంగీత్ వేడుకలు అట్టహాసంగా జరుగుతున్న ఈ సమయంలో రాహుల్ ఇచ్చిన సర్‌ప్రైజ్‌కి హరిణ్య తెగ ఫిదా అయింది. టీమ్‌ఇండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ని స్వయంగా సంగీత్ వేడుకకు ఆహ్వానించి, తన కాబోయే భార్యకు రాహుల్ స్పెషల్ ట్రీట్ ఇచ్చాడు. చాహల్‌ను చూసి హరిణ్య ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హరిణ్య తన సోషల్ మీడియాలో .. ఇంత పెద్ద గిఫ్ట్ నా జీవితంలో మర్చిపోలేను. థ్యాంక్ యూ రాహుల్! అంటూ చాహల్‌తో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇవి నెట్టింట వైరల్ అవుతున్నాయి. హరిణ్యా రెడ్డి చాహల్‌కు వీరాభిమాని. ఆమె తన పోస్ట్‌లో మా సంగీత్‌కు వచ్చి మా వేడుకను ప్రత్యేకం చేసినందుకు చాహల్ గారికి ధన్యవాదాలు అని రాసింది. ప్రస్తుతం రాహుల్ సిప్లిగంజ్, హరిణ్య రెడ్డి, క్రికెటర్ చాహల్ కలిసి దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండగా, వీటిని చూసిన అభిమానులు, నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల రాహుల్, హరిణ్యా కలిసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన విషయం తెలిసిందే. హరిణ్యా రెడ్డి నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సోదరుడి కుమార్తె. నిశ్చితార్థం సమయంలో కూడా రాహుల్ ఆమెకు ఖరీదైన హ్యాండ్‌బ్యాగ్ గిఫ్ట్ చేసి అందరినీ ఆకట్టుకున్నాడు. నవంబర్ 27 ఉదయం 5 గంటల సమయంలో వీరి వివాహం జరగనుందని తెలుస్తుంది. కాగా, 'నాటు నాటు' పాట ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సిప్లిగంజ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అభినందించిన విషయం తెలిసిందే. బోనాలు, వినాయక చవితి స్పెషల్ పాటలతో రాహుల్‌కు అపారమైన క్రేజ్ ఉంది. ఓల్డ్ సిటీ నుంచి మొదలైన అతని ప్రయాణం ఆస్కార్ స్థాయిని తాకింది.

# 28న అఖండ-2 ప్రీరిలీజ్ ఈవెంట్

### ముఖ్య అతిథిగా రానున్న సిఎం రేవంత్

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబోలో అఖండకు సీక్వెల్ గా వస్తున్న చిత్రం 'అఖండ-2. ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 ఫస్ట్ గ్లిమ్స్ సంచలనం సృష్టించింది. ఇటీవల వచ్చిన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ జాజికాయ జాజికాయ భారీ వ్యూస్ రాబట్టిన ఈ సెన్సేషన్ సినిమాకు థమన్ సంగీతం అందిస్తున్నాడు. డిసెంబర్ 5న అఖండ 2 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కు రెడీ అయింది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో జోరు పెంచింది టీమ్. అందులో భాగంగానే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 28న నిర్వహించబోయే అఖండ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా రాబోతున్నారు. ఇందుకు సంబంధించి అనౌన్స్ మెంట్ కూడా రాబోతుంది. అలాగే ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని కూడా మరో అతిథిగా పిలిచేందుకు ప్లాన్ చేశారట మేకర్స్. కానీ బన్నీ ప్రస్తుతం అట్లీ సినిమా షూటింగ్ లో బిజీగా ఉండడం వల్ల రావడం కుదరడం లేదట. సినిమా రిలీజ్ అయ్యాక సక్సెస్ మీట్ కి బన్నీ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు డిసెంబరు 4న రాత్రి నుంచే ప్రీమియర్లు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. అందుకు తగ్గ అనుమతుల కోసం నిర్మాతలు ఎదురు చూస్తున్నారు.



# మలక్కా ప్రాంతంలో అల్పపీడనం కేంద్రీకృతం

**- మరో వాయుగుండం ఏర్పడే అవకాశం**

**- రెండు అల్పపీడనాలతో భారీ వర్షాలకు ఛాన్స్**

**విశాఖపట్నం,నవంబర్25( వెలుతురు):**

బంగాళాఖాతంలో నెలకొంటున్న పరిస్థితులు వాతావరణ నిపుణులను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఒక అల్పపీడనం కొనసాగుతుండగానే.. మరోటి ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ రెండు అల్పపీడనాలూ మనుగడ కోసం పోటీ పడనున్నాయి. రాబోయే రోజుల్లో రెండూ కలిసిపోయే అవకాశముంది. మలక్కా జలసంధి సమీపంలో ప్రస్తుతం తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. ఇది పశ్చిమ–వాయవ్య దిశగా కదులుతూ మంగళవారం నాటికి వాయుగుండంగా, గురువారంలోగా తుపానుగా బలపడుతుందని భారత వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. ఇది తుపానుగా బలపడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంపై మరోసారి వరణుడు తన ప్రతాపం చూపనున్నాడు. ఈనెలాఖరున రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. మలక్కా జలసంధి ప్రాంతంలో తీవ్ర అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాగల 6 గంటల్లో ఇది పశ్చిమ – వాయవ్య దిశగా కదులుతూ అదే ప్రాంతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. ఆ తదుపరి 48 గంటల్లో దక్షిణ బంగాళాఖాతంలో తుఫానుగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఉపరితల ఆవర్తన ప్రభావంతో



కొమోరిన్, నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక పరిసర ప్రాంతాల్లో మరో అల్పపీడనం ఇప్పటికే కేంద్రీకృతమై ఉన్నట్లు చెప్పింది. రాబోయే 24 గంటల్లో అల్పపీడనం బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో శనివారం నుంచి మంగళవారం వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు... పలు చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని తెలిపింది. గురువారం నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తిరిగి రావాలని అధికారులు సూచించారు. వర్షాల నేపథ్యంలో రైతులకు కూడా వాతావరణ అధికారులు కీలక సూచనలు చేశారు. మరో మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు. అయితే తుఫాన్ తదుపరి కదలికలపై మరింత స్పష్టత రావాల్సి ఉంది. గత గణాంకాల ప్రకారం.. నవంబరులో ఏర్పడే తుపాన్లు చాలావరకు పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ వైపు వెళుతుంటాయి. కొన్ని మాత్రం ఏపీ, తమిళనాడు తీరాలను తాకాయి. సాధారణంగా అల్పపీడనం ఏర్పడ్డాక దాని గమనంపై దాదాపు స్పష్టత వస్తుంది. ఇప్పటివరకు దీనిపై సరైన స్పష్టత లేదని, తుపానుగా బలపడిన తర్వాతే దీని దిశ, గమనం, తీరాన్ని తాకే కేంద్రంపై అంచనాకు రాగలమని నిపుణులు తెలిపారు. కొమొరిన్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో మంగళవారం నైరుతి బంగాళాఖాతంలో కొమొరిన్, శ్రీలంక పరిసరాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని ఐఎండీ తెలిపింది. తర్వాత ఇది మరింత బలపడుతుందని అంచనా వేస్తోంది. వీటి ప్రభావంతో మంగళ, బుధవారాల్లో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. 29న రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు, 30న బాపట్ల, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారనున్న నేపథ్యంలో గురు, శుక్రవారాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించింది. ఇప్పటికే వెళ్లిన మత్స్యకారులు గురువారం లోగా ఒడ్డుకు చేరుకోవాలని విజ్ఞప్తి చేసింది. మలక్కా జలసంధి సమీపంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం.. వాయుగుండంగా బలపడుతుందని, ఈ నెల 30 నాటికి బలహీనడపతుందని పలు వాతావరణ నమూనాలు అంచనా వేస్తున్నాయి. కొమొరిన్ ప్రాంతంలో ఏర్పడనున్న అల్పపీడనం తర్వాత బలపడుతుందని, డిసెంబరు 1 నాటికి తమిళనాడు, దక్షిణ కోస్తా మధ్యలో తీరం దాటుతుందని సూచిస్తున్నాయి.

## 16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి

**- ఉగాదిలోగా మరో అయిదు లక్షల ఇళ్లు పూర్తి చేస్తాం**

**- మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి**

**అమరావతి,నవంబర్25( వెలుతురు):**

16 నెలల్లోనే 3 లక్షలకు పైగా ఇళ్ళు పూర్తి చేసినట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. మరో అయిదు లక్షల ఇళ్లు ఉగాదిలోగా పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇంత వరకు ప్రారంభం కాని ఇళు 3 లక్షల 30 వేల ఇళ్లు ఉన్నాయని వివరించారు. 15.59 లక్షల ఇళ్లు ఈ అయిదేళ్ళలో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఇది మంచి ప్రభుత్వమనే స్ఫూర్తితో సీఎం, మంత్రులు పనిచేస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టెక్నాలజీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంటున్నామన్నారు. గృహనిర్మాణ శాఖ విషయంలో మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసిన సందర్భంగా కీ హ్యాండోవర్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఆ కార్యక్రమాన్ని కూడా వైసీపీ వివాదం చేసిందని మండిపడ్డారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 8 లక్షల 627 ఇళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. అలాగే జగన్ సీఎంగా ఉన్నప్పుడు కేవలం 6 లక్షలు మాత్రమే పూర్తయ్యాయని తెలిపారు. హౌసింగ్ ఫర్ ఆల్ అని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రివ్యూలో ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహప్రవేశం చేయిస్తామని చెప్పారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహించేందుకు కామన్ వాల్‌తో కలిపి



కట్టుకోవడానికి జీవో ఇస్తామన్నారు. 8 లక్షల ఇళ్లు శాంక్షన్ అయితే 30 శాతం మాత్రమే పూర్తి చేశారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. గత వైసీపీ హయాంలో ఆప్షన్ 3 కింద ప్రభుత్వమే ఇళ్లు నిర్మించే స్కీంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కాంట్రాక్ట్ తీసుకున్న రాక్రీట్ నిర్మాణ సంస్థ.. స్కీంకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. 47 వేల 850 ఇళ్లు తీసుకుని నిర్మిస్తామని చెప్పి ఎక్కడా పూర్తి చేయలేదన్నారు. 80 కోట్ల రూపాయలు అవకతవకలు చేశారని విజిలెన్స్ విచారణలో తేలిందన్నారు. రాక్రీట్ సంస్థపై క్రిమినల్, సివిల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఇప్పటికైనా ఆప్షన్ 3లో పేమెంట్ కింద చివరి దశలో ఉన్న నిర్మాణాలు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం




**వేములవాడ,నవంబర్25( వెలుతురు):**

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి వేములవాడ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంగళవారం ఉదయం ఆయన పరిశీలించారు. ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గరీమ అగర్వాల్, పార్టీ నేతలతో కలిసి గృహ సముదాయం వద్ద బేస్‌మెంట్‌పై నిల్చొని పరిశీలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అది కుంగింది. ఈ ఘటనతో అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కాంగ్రెస్ నేతలు.. ఆది శ్రీనివాస్ కింద పడిపోకుండా పట్టుకోవడంతో ప్రమాదం తప్పింది.

## శాలిబండ ఎలక్ట్రానిక్స్ షాపు అగ్నిప్రమాదం

**- అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**హైదరాబాద్,నవంబర్25( వెలుతురు):**

శాలిబండ గోమతి ఎలక్ట్రానిక్స్‌లో చోటు చేసుకున్న అగ్నిప్రమాదంపై మొగల్‌పురా పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ మణికంఠను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ క్రమంలో కారు డ్రైవర్ సంచలన విషయాలు బయటపెట్టారు. రాత్రి 10:30 గంటలకు ఏదో పెద్ద బ్లాస్ట్ అయినట్టుగా ఒక్కసారిగా శబ్దం వినిపించిందని.. శబ్దం రావడంతో తన కారు పల్టీ కొట్టిందని తెలిపారు. కారుకు సంబంధించిన గ్లాస్ మొత్తం కూడా ధ్వంసం అయిపోయిందన్నారు. కార్‌లో తాను ఒక్కడినే ఉన్నానని.. కార్ ముందు అద్దాలను పగలగొట్టి బయటపడినట్లు తెలిపారు. కారు నుంచి బయటకు వచ్చిన వెంటనే పూర్తిగా కాలిపోయిందని చెప్పారు. కారులో సీఎన్జీ సిలిండర్ ఏమి పేలలేదని స్పష్టం చేశారు. ఎవరెస్ట్ ఫ్లీట్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ పేరుతో ఉబర్ డ్రైవర్‌గా ఉబర్ నడుపుతున్నట్లు వెల్లడించారు. చార్మినార్ దగ్గర ప్యాసింజర్స్‌ను డ్రాప్ చేశానని... మరో పికప్ శాలిబండ సైడ్ పడిందని అందుకే అక్కడికి బయలుదేరినట్లు తెలిపారు. ఈ క్రమంలో గోమతి ఎలక్ట్రానిక్ షాప్ దగ్గర భారీ శబ్దం వచ్చిందని.. ఎలా వచ్చిందో తెలియదని.. వెంటనే తన కారు కూడా బోల్తా పడిందని డ్రైవర్ మణికంఠ పేర్కొన్నారు. అయితే.. ప్రమాదంపై డ్రైవర్ కొత్త అంశం చెప్పడంతో షాప్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి ప్రమాదం చోటు చేసుకుందా అనే కోణంలో ప్రస్తుతం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అసలు ప్రమాదంపై ఎలాంటి క్లారిటీ లేని పరిస్థితి. దీంతో అన్ని కోణాల్లోనూ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం,వెండి ధరలు



**న్యూఢిల్లీ,నవంబర్25( వెలుతురు):**

అమెరికా కరెన్సీ డాలర్ బలపడుతున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు స్వల్పంగా దిగొచ్చాయి. భారత్‌లో కూడా బంగారం ధర చెప్పుకోదగ్గ స్థాయిలో తగ్గింది. పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతున్నా కూడా రేట్స్‌లో కోత పడింది. దేశంలో మంగళవారం ఉదయం సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,25,120. నిన్నటి ధరతో పోలిస్తే రూ.463 మేర తగ్గింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ.650 మేర తగ్గి రూ.1,14,690కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా తగ్గుదల కనిపించింది. సోమవారం నాటి ధరతో పోలిస్తే ప్రస్తుతం వెండి రేటు రూ. వెయ్యి మేర తగ్గి రూ.1,62,900కు చేరింది. డాలర్ బలపడటంతో బంగారానికి డిమాండ్ కాస్త తగ్గిందని నిపుణులు చెబుతున్నారు. డాలర్ సూచీ ప్రస్తుతం 100 మార్కుకు పైనే కదలాడుతోంది. గత ఆరు నెలల్లో ఇదే అత్యధికం. దీంతో ఇన్వెస్టర్లకు కమోడిటీ మార్కెట్‌పై ఆసక్తి తగ్గింది. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో జరగనున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశాలపైనే అందరి దృష్టి నెలకొంది. ఈసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధించే అవకాశం 70 శాతంగా ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే జరిగితే సురక్షిత పెట్టుబడి సాధనమైన పసిడికి మళ్లీ డిమాండ్ పెరిగి ధరలకు రెక్కలొచ్చే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రైతులు మిశ్రమ పంటలపై దృష్టి పెట్టాలి

**కర్నూలు,నవంబర్25( వెలుతురు):**

ప్రకృతి వ్యవసాయంపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టి, అధిక దిగుబడులు పొందాలని పత్తికొండ ఏ డి ఏ మోహన్ విజయ్ కుమార్ అన్నారు. పత్తికొండ మండల పరిధిలోని హోసూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాన్ని లబ్ది గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఖరీఫ్, రబీ సీజన్ లో కొర్ర, సజ్జ, మినుములు, చిరుధాన్యాలు మిశ్రమ పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులకు తెలియజేశారు. రైతులు సాగుచేసిన పంటలపై సూచనలు సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి రియాజ్ భాష, శ్రీనాథ్, రైతు సేవా సిబ్బంది మాబు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.







Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com